18 వ వసంతంలోకి ...

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
బుధవారం | 27 ఆగస్టు 2025 | హైదరాబాద్
సంపుటి 18 | సంచిక 307
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం: శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం భాద్రపదం మాసం చవితి మ.2.00 వరకు, చిత్త పూర్తి, వర్జ్యం మ.2.31 నుంచి 4.16 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.40 నుంచి 12.31 వరకు

## ప్రపంచం మెచ్చేలా
# మేక్ ఇన్ ఇండియా

**ఏ రాష్ట్రానికి వెళ్లాలో అర్థం కాక ఇన్వెస్టర్లు అయోమయం అవ్వాలి**



6 లో

- ప్రతి రాష్ట్రం అవకాశాలను అందిపుచ్చుకోవడానికి కృషి చేయాలి
- మొబైల్ ఉత్పత్తి 2,700శాతం, రక్షణ రంగ ఉత్పత్తులు 200 శాతానికి పెరిగాయి
- దశాబ్ద కాలంలో భారత్‌లో ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి 500 శాతానికి పెరిగాయి
- గుజరాత్‌లో రెండో రోజు పర్యటనలో ప్రధాని నరేంద్ర మోడీ
- మారుతి సుజుకీకి చెందిన తొలి ఎలక్ట్రిక్ వాహనం ఆవిష్కరణ

యావత్ ప్రపంచం మొత్తం ఇప్పుడు భారత్ వైపు చూస్తోందని, ఈ సమయంలో ఏ రాష్ట్రం వెనుకబడి ఉండకూదని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ప్రతి రాష్ట్రం అవకాశాలను అందిపుచ్చుకోవడానికి కృాషి చేయాలని సూచించారు. మన దేశానికి వచ్చే ఇన్వెస్టర్లు ఏ రాష్ట్రానికి వెళ్లాలో అర్థం కాక అయోమయం కావాలని అన్నారు. ఇందుకోసం అభివృాద్ధి ఆధారిత, సుపరిపాలన విధానాలను రూపొందించేందుకు అన్ని రాష్ట్రాలు పోటీపడాలని కోరారు. గుజరాత్‌లో రెండో రోజు పర్యటిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ, స్వదేశీ మనకు లైఫ్ మంత్రమని అన్నారు.

## చైనా విద్యార్థులకు
# గేట్లు ఎత్తేస్తాం



6 లో

### ట్రంప్ ప్రకటనతో గందరగోళం

చైనా విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ద్వంద్వ వైఖరి ఆశ్చర్యపరుస్తోంది. ఓ వైపు టారిఫ్లపై బీజింగ్కు వార్నింగ్ ఇస్తూ వాణిజ్య యుద్ధానికి కాలుదువ్వుతూనే.. చైనా విద్యార్థులకు అమెరికా తలుపులు తెరుస్తున్నారు. ఏకంగా 6 లక్షల మంది చైనీస్ విద్యార్థులను అగ్రరాజ్యానికి ఆహ్వానిస్తున్నారు. ట్రంప్ తీరు సొంత పార్టీ నేతలను అసహనానికి గురిచేస్తోంది.

## వినాయక చవితి శుభాకాంక్షలు



పాఠకులకు, ప్రకటనకర్తలకు, ఏజెంట్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు సూర్య వినాయక చవితి శుభాకాంక్షలు
వినాయక చవితి పర్వదినం సందర్భంగా నేడు మా కార్యాలయానికి సెలవు. కావున గురువారం (28-08-2025) నాటి సంచిక వెలువడదు. పునర్దర్శనం శుక్రవారం (29-08-2025)
-సూర్య యాజమాన్యం

# గాంధీ కుటుంబానికి నేను భక్తుడిని

- అసెంబ్లీలో ఆర్ఎస్ఎస్ గీతాన్ని ఆలపించిన శివకుమార్
- తీవ్ర విమర్శలు ఎదుర్కొన్న ఉపముఖ్యమంత్రి
- ఎవరికైనా ఇబ్బంది కలిగి ఉంటే క్షమించాలని కోరిన డిప్యూటీ

కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ గాంధీ కుటుంబం, కాంగ్రెస్ పార్టీ పట్ల తనకున్న విధేయతను పునరుద్ఘాటించారు. ఇటీవల అసెంబ్లీలో ఆర్ఎస్ఎస్ ప్రార్థన గీతాన్ని ఆలపించడంపై వస్తున్న విమర్శలకు ఆయన స్పందించారు. తన వ్యవహారం వల్లఎవరికైనా ఇబ్బంది కలిగి ఉంటే క్షమించాలని కోరారు.



6 లో

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు



5 లో

- 600 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్
- అమెరికా అదనపు సుంకాల ప్రభావం
- నేటి నుంచి 25 శాతం అదనపు సుంకాలు

## ఒకే వేదికపైకి మోడీ-పుతిన్-జిన్‌పింగ్



6 లో

- ఆసక్తి రేపుతోన్న ముగ్గురి సమావేశం
- ట్రంప్‌కు స్ట్రాంగ్ సంకేతం ఇవ్వడం ఖాయం

సూర్య వెబ్‌సైట్
సూర్య ఈ - పేపర్

## సాదాబైనామాల పరిష్కారానికి
# దారి చూపిన భూభారతి



2 లో

- తొలగిన కోర్టు స్టే
- దరఖాస్తులకు త్వరలో మోక్షం
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

భూభారతి చట్టం ద్వారా సాదా బైనామాల దరఖాస్తులకు పరిష్కారం చూపిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## 30 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు



7 లో

- 3 రోజులపాటు కొనసాగనున్న సమావేశాలు
- సభ ముందుకు కాళేశ్వరం కమిషన్ రిపోర్టు
- సభ్యులకు 600 పేజీల రిపోర్టు అందజేసి చర్చించే యోచనలో సర్కారు
- అన్ని పార్టీల అభిప్రాయాల సేకరణకు అవకాశం



మంగళవారం బీహార్ రాష్ట్రం సుపౌల్లో లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీలతో కలిసి ఓటర్ అధికార్ యాత్రలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనంతరం సాయంత్రం తిరిగి హైదరాబాద్‌కు చేరుకున్నారు.

## సిరిసిల్లలో నేతన్న పొదుపు..
# నేతన్న భద్రత

- లబ్దిదారులకు రూ. 68.77 కోట్ల చెక్కులు పంపిణీ
- నేతన్నలకు ప్రభుత్వం ప్రతి రోజూ పని కల్పిస్తోందని మంత్రి తుమ్మల వెల్లడి




2 లో

ఇందిరా మహిళా శక్తి పథకంతో ప్రజా ప్రభుత్వంలో నేతన్నలకు మహర్దశ పట్టిందని చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల లో నేతన్న పొదుపు నేతన్న భద్రత పథకాల లబ్ధిదారులకు రూ. 68.77 కోట్ల చెక్కులు పంపిణీ చేశారు.

## అంతా ఇంతే!




భూ లోకంలో సమస్యలు స్వామీ...

## స్థానిక ఎన్నికలకు
# మరో అడుగు



2 లో

- ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నాహాలు
- పోలింగ్ కేంద్రాలు, తుది ఓటర్ల జాబితా విడుదలకు నోటిఫికేషన్

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రయత్నాలు జోరుగా సాగుతున్నాయి. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ కేంద్రాలు, తుది ఓటర్ల జాబితా విడుదలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. గ్రామ పంచాయతీ, మండల ప్రజా పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికల ముసాయిదా ఓటర్ల జాబితా విషయంలో అభ్యంతరాలు స్వీకరణ తేదీలను ప్రకటించింది.

## కాంగ్రెస్ గెలిస్తే
# రాజకీయ సన్యాసం



7 లో

- దొంగ ఓట్లు ఉన్నాయంటే జాబితా బయటపెట్టి అసెంబ్లీ రద్దు చేయండి
- 20 నెలల పాలనలో పంచాయతీలకు పైసా ఇవ్వని పార్టీ కాంగ్రెస్ మాత్రమే
- రోహింగ్యాలను కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రోత్సహించాయి
- కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

## వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం

- మత్స్యకారులు వేటకు వెళ్లొద్దు
- పశ్చిమ వాయువ్య దిశగా కదిలే అవకాశం
- పలు జిల్లాల్లో ఒక మోస్తరు వర్షాలు



## నియోజకవర్గ విద్యా సంస్థల్లో
# అభివృద్ధి పనులు వేగవంతం

- నియోజకవర్గ విద్యాసంస్థల్లో అభివృద్ధి పనులపై మంత్రి సమీక్ష
- రాష్ట్ర వైద్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా

అందోల్ నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ విద్యాసంస్థలలో జరుగుతున్న అభివృాద్ధి పనులు వేగవంతం చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు.



2 లో

## ఇందిరమ్మ ఇండ్లలో అక్రమాలు చేస్తే జైలుకే



7 లో

- రూ.వెయ్యి కోట్లు దాటిన చెల్లింపులు
- బిల్లుల కోసం లబ్ధిదారులే స్వయంగా ఫోటోలు అప్‌లోడ్ చేసే అవకాశం
- హౌసింగ్ కార్పొరేషన్ ఎం డి వి.పి.గౌతం



గొప్ప పని చేయడానికి ఏకైక మార్గం, మీరు చేసే పనిని ప్రేమించడమే.

- స్టీవ్ జాబ్స్



ప్రపంచంలో మీరు చూడాలనుకునే మార్పుగా ఉండండి.

- మహాత్మా గాంధీ



విజయం అంతిమం కాదు, వైఫల్యం ప్రాణాంతకం కాదు: కొనసాగించాలనే ధైర్యం ముఖ్యం.

- విన్స్టన్ చర్చిల్

# సిరిసిల్లలో నేతన్న పొదుపు.. నేతన్న భద్రత

● లబ్ధిదారులకు రూ. 68.77 కోట్ల చెక్కులు పంపిణీ

● నేతన్నలకు ప్రభుత్వం ప్రతి రోజూ పని కల్పిస్తోందని మంత్రి తుమ్మల వెల్లడి




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఇందిరా మహిళా శక్తి పథకంతో ప్రజా ప్రభుత్వంలో నేతన్నలకు మహర్దశ పట్టిందని చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల లో నేతన్న పొదువు నేతన్న భద్రత పథకాల లబ్ధిదారులకు రూ. 68.77 కోట్ల చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ మా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి కూడా ఇప్పటి వరకు చేనేత రంగానికి సుమారు రూ.1000 కోట్ల నిధుల విడుదల చేశామన్నారు. తెలంగాణ చేనేత అభయహస్తం పథకంలో భాగంగా రూ.168 కోట్లతో నేతన్న పొదువు, భరోసా, భద్రత పథకాల అమలు చేస్తుమన్నారు. గత ప్రభుత్వంలో సిరిసిల్ల శాసనసభ్యుడు చేనేత జౌళి శాఖ మంత్రి గా ఉన్నప్పటికీ మాటలు చెప్పారు గాని బాకీలు మాఫీ చేయలేదని ఆరోపించారు. నేత కార్మికుల కుటుంబాలలో పొదువు ప్రోత్సహించడానికి వారి భద్రత కోసం రెండు సంవత్సరముల కాలపరిమితితో పరిణతి చెందే విధముగాఈ పథకమును అమలు పరుస్తున్నామన్నారు. ఈ సందర్భంగా రంగాల వారీ వివరాలను ఆయన వివరిస్తూ.. చేనేతరంగం లో చేనేతకార్మికులు వారి అనుబంధ కార్మికులకు నెలసరి వేతనంలో 8 శాతం వాటా జమచేస్తే ప్రభుత్వం తనవాటాగా 16 శాతం పొదువుఖాతాలోజమచేస్తుందన్నారు .2024-25 సంవత్సరములో రూ.290.09 కోట్ల ను సుమారు 36133 చేనేతకార్మికుల ఖాతాలో జమచేశామన్నారు. 2025-26 వ సంవత్సరానికి గాను 33,913 మంది నమోదు చేసుకోవడం జరుగుతుందన్నారు. వారి ఖాతాలో జమ చేయడానికి ప్రభుత్వ వాటాగా రూ.13.56 కోట్లు విడుదల చేయడం జరిగిందన్నారు. మరమగ్గాలరంగం విషయానికి వస్తే .. :మరమగ్గాలకార్మికులు/అనుబంధ కార్మికుల నెలసరి వేతనంలో 8 శాతం వాటా జమ చేస్తే ప్రభుత్వం తన వాటాగా 8 శాతం పొదువుఖాతాలోజమచేస్తుందన్నారు. ఈ పథకంలో ప్రభుత్వం తన వాటానురూ.34.07 కోట్లు 11,698కార్మికుల / అనుబంధ కార్మికుల ఖాతాలో జమచేయడంజరిగిందన్నారు. 2025-26 సంవత్సరములో మూడు సంవత్సరముల కాలపరిమితి ఈ ఆగష్టులో ముగుస్తున్నందున పొదువు తో పాటు ప్రభుత్వ ప్రోత్సాహం కలిపి రూ.68.14 కోట్లు ప్రస్తుతము కార్మికుల ఖాతాలో జమచేయడం కోసం విడుదల చేయడం జరుగుతున్నదన్నారు. పవర్ లూమ్ కార్మికుల సౌలభ్యం కోసం ఈ పథకం కాల పరిమితిని 36 నెలల నుండి 24 నెలలకు తగ్గించడం జరిగింది. ఇక నేతన్న భరోసా పథకంలో భాగంగా జియో ట్యాగ్ మగ్గాలు గల వాస్తవ చేనేత కార్మికులకు నిర్దేశించిన వార్పులలో కనీసం 50 శాతం కంటే ఎక్కువ ఉత్పత్తి చేసిన చేనేత కార్మికునికి సంవత్సరానికి 18 వేల రూపాయలు మరియు అనుబంధ కార్మికునికి 6 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. ఈ పథకం అమలుకు 12 కోట్లు కేటాయించడం జరిగిందని, తెలంగాణ చేనేత బ్రాండ్ కోసం ప్రత్యేక లేబుల్ ను ఆవిష్కరించడం జరిగిందని మంత్రి తుమ్మల వెల్లడించారు. . తద్వారా వినియోగదారులు నాణ్యమైన చేనేత ఉత్పత్తులు కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. నేతన్న భద్రత విషయంలోనూ నేత కార్మికులకు మరణానంతరం వారి కుటుంబాలకు బాసటగా నిలవాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం నేతన్న భద్రత పథకాన్ని రైతు బీమా తరహాలో అమలు చేయడం జరుగుతున్నదని తెలిపారు. ఏ కారణం చేతనైనా నేత కార్మికుడు మరణిస్తే, వారి నామినికి 5 లక్షల రూపాయలు వెంటనే అందించడం జరుగుతుందన్నారు. ఈ పథకం కింద ఇప్పటి వరకు 401 మంది మరణించిన చేనేత కార్మికుల కుటుంబాలకు రూ. 20.05 కోట్లను బీమా కింద అందించడం జరిగిందని వెల్లడించారు. వయస్సుతో నిమిత్తం లేకుండా ఈ పథకం ద్వారా పనిచేస్తున్న ప్రతి నేత కార్మికున్ని బీమా పరిధిలోనికి తీసుకురావడం జరిగినదన్నారు. ఈ సంవత్సరం వరకు 40,834 మంది నేత కార్మికులు మరియు అనుబంధ కార్మికులు నమోదు చేసుకున్నారు. సిరిసిల్ల జిల్లాలో నేతన్న బీమా కింద 5188 మంది నమోదు చేసుకున్నారన్నారు.

**ఇందిరా మహిళా శక్తి చీరలు :** ఇందిరా మహిళా శక్తి చీరల పథకంతో నేతన్నలకు నిరంతరం పని కల్పించామని, పవర్ లూమ్ కార్మికులకు 6 నుండి 8 నెలల వరకు నిరంతరం పని కల్పించడం జరుగుతుందన్నారు. . ప్రధానంగా సిరిసిల్ల పవర్ లూమ్ కార్మికులకు లబ్ధి చేకూరుతుందని, సిరిసిల్లలోని ఎంఏసీఎస్ సంఘాలలో చీరల ఉత్పత్తి జరుగుతున్నదన్నారు. ఈ పథకం కింద 65 లక్షల మంది స్వయం సహాయక సంఘాల సభ్యులకు సంవత్సరానికి 2 చీరలు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్ లూమ్ టెక్నాలజీ ఏర్పాటు: రాష్ట్రంలోని నేత కార్మికుల పిల్లలకు హ్యాండ్లూమ్ టెక్స్ టైల్స్ రంగంలో నూతన సాంకేతికతను అందించేందుకు గాను 3 సంవత్సరాల డిప్లొమా కోర్సును ఈ ఇన్స్టిట్యూట్ ద్వారా అందించడం జరుగుతుంది. ప్రస్తుతం 120 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు.

**యార్న్ డిపో ఏర్పాటు :** సుమారు రూ.50 కోట్లతోవేములవాడలో టీజీఎస్సీఓ ను నోడల్ ఏజెన్సీగా అక్టోబర్ 5, 2024 నయార్న్ డిపో ఏర్పాటు చేయడమైనదని, ఇప్పటికే 2253 మెట్రిక్ టన్నుల నూలును (99) మరమగ్గాల మ్యాక్స్ సంఘాలకు క్రెడిట్ పద్ధతిలో సరఫరా చేయడం జరిగిందన్నారు. ఈ యార్న్ డిపో ఏర్పాటు అనేది పవర్ లూమ్ ఆసాముల దీర్ఘకాలిక డిమాండ్ గా మారిందన్నారు. ఇది చిన్న యూనిట్ హోల్డర్లు , ఆసామీలు స్వతంత్ర్యంగా టెస్కో నుండి ఆర్డర్లు తీసుకొని వస్త్రాలు ఉత్పత్తి చేయడానికి సహాయ పడుతుందన్నారు.

**రుణమాఫీ:** రూ. 33.00 కోట్లతో చేనేత కార్మికులకు లక్షవరకు రుణమాఫీ. తద్వారా 5691 మంది చేనేత కార్మికులు లబ్ధి పొందనున్నారు.

**టెస్కోకు బకాయిలు విడుదల:** టిజీఎస్సీఓ కుబకాయి ఉన్ననిధులురూ.630 కోట్లనుప్రభుత్వం విడుదల చేసిందన్నారు. . తద్వారా చేనేత సహకారం సంఘాలకు చెల్లింపులు చేయడం జరిగిందని మంత్రి తుమ్మల వివరించారు. అంతే కాకుండా మరమగ్గాల కార్మికులకు 10 శాతం నూలు సబ్సిడి పథకం కింద 2018 నుండి 2022 వరకు ఉన్న అన్ని బకాయిలు రూ.39.72 కోట్లు విడుదల చేశామన్నారు. అప్పరల్ పార్క్ లో టెక్స్ పోర్టు ఇండస్ట్రీస్ ను ఏప్రిల్ 2025 లో ప్రారంభించడం ద్వారా సిరిసిల్ల మరియు చుట్టు ప్రక్క గ్రామాల నుండి 800 మంది మహిళలకు ఉపాధి కల్పించడం జరుగుతుందని మంత్రి తుమ్మల వివరించారు.

.ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నియోజక వర్గ ఇన్ ఛార్జ్ కేకే మహేందర్ రెడ్డి చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ జిల్లా లైబ్రరీ చైర్మన్ నాగుళ్ళ సత్యనారాయణ గౌడ్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వేలుమల స్వరూపరాణి పాల్గొన్నారు.

# నియోజకవర్గ విద్యాసంస్థల్లో అభివృద్ధి పనులు వేగవంతం

● నియోజకవర్గ విద్యాసంస్థల్లో అభివృద్ధి పనులపై మంత్రి సమీక్ష ● మంత్రి దామోదర్ రాజనర్సింహ



సంగారెడ్డి : అందోల్ నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ విద్యాసంస్థలలో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. మంగళవారం నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ విద్యాసంస్థల లో జరుగుతున్న నిర్మాణం పనులు, అభివృద్ధి పనులపై అందోల్ పాలిటెక్నిక్ కళాశాలలో విస్తృతస్థాయిలో మంత్రి సమీక్ష జరిపారు. అందోల్ నియోజకవర్గంలోని విద్యా సంస్థల అభివృద్ధి, మౌలిక వసతులు మెరుగుపరచాలని సూచించారు. నియోజకవర్గంలోని పలు విద్యాసంస్థల పరిస్థితులను సమీక్షించి, అవసరమైన వసతుల కల్పనపై ప్రిన్సిపాల్లు, అధికారులతో మంత్రి చర్చించారు. నియోజకవర్గంలో విద్యారంగ అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత విద్యాసంస్థలలో మౌలిక వసతుల బలోపేతం మంత్రి మాట్లాడుతూ... నియోజకవర్గంలో ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి, పాఠశాలలు, కళాశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా కల్పించాలని సూచించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం మౌలిక సదుపాయాలు పునాదిగా నిలుస్తాయని, అందుకే ప్రతి విద్యాసంస్థలో అవసరమైన సౌకర్యాలను సమకూర్చాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమీక్షలో పుల్కల్, అందోల్లోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు అందోల్ మహిళా పాలిటెక్నిక్ కాలేజీ, శివ్వంపేట పాలిటెక్నిక్, సంగుపేటలో వ్యవసాయ పాలిటెక్నిక్ వంటి సంస్థల ప్రస్తుత పరిస్థితులు చర్చకు వచ్చాయి. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరంగా అడిగి తెలుసుకుని, అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. అక్సాన్ పల్లి, పోతుల బొగడ, బస్వాపూర్లోని మోడల్ స్కూళ్లు, అలాగే సామాజిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న అందోల్ బాలికల రెసిడెన్షియల్ స్కూల్, సింగూర్ బాలుర రెసిడెన్షియల్ స్కూల్లలోని సౌకర్యాల పరిస్థితులపై కూడా విస్తృత చర్చ జరిగింది. విద్యార్థులకు వసతి, ఆహారం, క్రీడా సదుపాయాల నాణ్యతను మరింత మెరుగుపరిచే దిశగా సూచనలు జారీ చేశారు.

బుదేరా మహిళా డిగ్రీ పీజీ కళాశాలను మోడల్ తీర్చిదిద్దాలి.

తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ మరియు పీజీ కాలేజ్ ఫర్ ఉమెన్, బుదేరా విద్యాసంస్థ ప్రాధాన్యం పై మంత్రి ప్రత్యేకంగా చర్చించారు. ఈ కళాశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం, హాస్టల్లో వసతి సదుపాయాల పెంపు, డార్మెటరీ సౌకర్యాలు, డైనింగ్ హాల్ విస్తరణ, నూతన కిచెన్ పరికరాలు, ల్యాబ్ సామగ్రి వంటి అవసరాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీ ఎస్ ఈ టి ఎస్ ఈ డబ్ల్యూ ఐ డి సి శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ బి ఈ ఈ రవి కుమార్, రెవిన్యూ, పోలీస్ , వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలంగాణ స్థానిక ఎన్నికలకు మరో అడుగు

● ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నాహాలు

● పోలింగ్ కేంద్రాలు, తుది ఓటర్ల జాబితా విడుదలకు నోటిఫికేషన్




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రయత్నాలు జోరుగా సాగుతున్నాయి. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ కేంద్రాలు, తుది ఓటర్ల జాబితా విడుదలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. గ్రామ పంచాయతీ, మండల ప్రజా పరిషత్ , జిల్లా పరిషత్ ఎన్నికల ముసాయిదా ఓటర్ల జాబితా విషయంలో అభ్యంతరాలు స్వీకరణ తేదీలను ప్రకటించింది.

సెప్టెంబర్ 2వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రకటన

ముసాయిదా ఓటర్ల జాబితాను గ్రామ పంచాయతీ, మండల పరిషత్, మండల కేంద్ర కార్యాలయాల్లో ఉంచారు. ఈ జాబితా ప్రకారం పేరు, చిరునామా,

, కొత్త ఓటర్ల నమోదు వంటి మార్పు చేర్పులు ఉంటే చేసుకునే అవకాశం కల్పించారు. ఈ నెల 28న తుది ఓటర్ల జాబితాను ప్రకటించనున్నారు. అదే రోజు నుంచి 30 తేదీ వరకూ అభ్యంతరాలు స్వీకరిస్తారు. సెప్టెంబర్ 2వ తేదీన తుది ఓటర్ల జాబితాను విడుదల చేస్తారు. ఈ తుది జాబితా ఆధారంగానే గ్రామ పంచాయతీ సర్పంచ్లు, ఎంపి టిసి , జెడ్ పి టిసి సభ్యుల ఎన్నికలను నిర్వహిస్తారు.

దాదాపుగా మూడు కోట్ల ఇరవై లక్షల మంది ఓటర్లు

రాష్ట్రవ్యాప్తంగా మొత్తం ఓటర్ల సంఖ్య సుమారు 3.17 కోట్లు ఉండగా వీరిలో పురుషులు 1.58 కోట్లు, మహిళలు 1.58 కోట్లు, ట్రాన్స్జెండర్ ఓటర్లు 2,557 మంది ఉన్నారు. కొత్త ఓటర్ల నమోదు, సవరణల కోసం టిఎస్ ఈసీ వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో చెక్ చేసుకోవచ్చు. జిల్లా, మండలం, గ్రామ పంచాయతీ వివరాలను నమోదు చేస్తే వార్డు వారీగా జాబితా కనిపిస్తుంది. తుది ఓటర్ల జాబితా ప్రకారం పోలింగ్ కేంద్రాలను గుర్తించి, ఎన్నికల తేదీలు, నామినేషన్లు, అభ్యంతరాలు, ఓటింగ్ వివరాలు త్వరలో నమోదు చేయబడ్డాయి. గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రత్యక్ష ఎన్నికల ద్వారా జరుగుతాయి.

సెప్టెంబర్ నెలాఖరులోపు ఎన్నికలు పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశం

తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికలు 2019లో జరిగాయి. వారి పదవి కాలం ముగిసినా ఎన్నికలు పెట్టలేదని కొంత మంది కోర్టుకు వెళ్లడంతో హైకోర్టు విచారణ జరిపింది. ఈ ఏడాది సెప్టెంబర్ నెలాఖరులోపు పంచాయతీ, జిల్లా, మండల పరిషత్ ఎన్నికలు పూర్తి చేస్తామని ఎన్నికల కమిషన్ హైకోర్టుకు చెప్పింది. అయితే ఈ హామీ ఇచ్చి రెండు నెలలు అవుతున్నా ఇంకా అధికారిక ప్రక్రియ పూర్తి కాలేదు. మరో నెల రోజుల్లో ఎన్నిక ప్రక్రియ పూర్తి కావాల్సి ఉంది. రెండో తేదీ కల్లా ఓటర్ల జాబితా ఉన్నందున అదే వారంలో ఎన్నికల షెడ్యూల్ కూడా ప్రకటించే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

# మీది కోర్టు ధిక్కరణే తెలంగాణ శిశుసంక్షేమ ప్రాజెక్టు అధికారులపై సుప్రీం ఆగ్రహం

● దత్తత పిల్లలను తల్లిదండ్రులను అప్పగించకపోవడంపై సీరియస్ ● ధర్మాసనం ముందు హాజరుకావాలని ఆదేశం



న్యూఢిల్లీ : జన్మనిచ్చిన తల్లిదండ్రులు లేని పిల్లలను దత్తత తీసుకున్న వారికి అప్పగించాలని ఈ నెల 12న తాము జారీ చేసిన ఆదేశాలను తెలంగాణ శిశుసంక్షేమ ప్రాజెక్టు డైరెక్టర్తో పాటు, ఇతర అధికారులు అమలు చేయకపోవడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అధికారులంతా కోర్టు ధిక్కరణ కింద న్యాయస్థానం ముందు హాజరు కావాలని జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్రశర్మలతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. ఆగస్టు 12వ తేదీన ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ రివ్యూ పిటిషన్ వేసినందునే తాము పిల్లలను అప్పగించలేదన్న తెలంగాణ ప్రభుత్వ అధికారుల వాదనలను తోసివుచ్చింది.

రివ్యూ పిటిషన్ వేసినంత మాత్రాన తమ తీర్పుపై స్టే ఇచ్చినట్లు కాదని కోర్టు తెలిపింది. అప్పుడు అధికారుల తరఫున అదనవు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్యభాటీ జోక్యం చేసుకుంటూ రివ్యూ పిటిషన్లో వచ్చే ఉత్తర్వులకు లోబడి తాము వెంటనే పిల్లలను పెంపుడు తల్లిదండ్రులకు అప్పగిస్తామని, కోర్టు ధిక్కరణ చర్యలు చేపట్టవద్దని విన్నవించారు. దీనిని పరిగణలోకి తీసుకున్న న్యాయమూర్తి జస్టిస్ బీవీ నాగరత్న నలుగురు పిల్లలనూ ఇవాళ పెంవుడు తల్లిదండ్రులకు అప్పగించి ఆ విషయాన్ని కోర్టుకు తెలియజేయాలని నిర్దేశించారు.

సెప్టెంబరు 2న సంబంధిత అధికారులంతా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తమ ముందు హాజరు కావాలని ఆదేశించారు. పిల్లల కోసం పనిచేస్తున్న సంస్థ తరవున మరో సీనియర్ న్యాయవాది గోపాల్శంకర్ నారాయణన్ జోక్యం చేసుకుంటూ కొనుగోలు చేసిన వారికి పిల్లలను ఇచ్చేయడం విపరిణామాలకు దారితీసే ప్రమాదం ఉందన్నారు. జస్టిస్ బీవీ నాగరత్న స్పందిస్తూ తాము ఈ తీర్పును సార్వత్రికంగా అందరినీ ఉద్దేశించేలా జారీ చేయలేదని, ఆర్టికల్ 142ని ఉపయోగించి కేవలం ఈ నలుగురు పిల్లలకు మాత్రమే పరిమితం చేస్తున్నామని స్పష్టం చేశారు.

ఇదీ నేపథ్యం :

కొంతమంది దంపతులు చట్టబద్ధంగా దత్తత తీసుకోకుండా పిల్లలను పెంచుకుంటున్నారని తెలిసి హైదరాబాద్ పోలీసులు ఈ సంవత్సరం మే 22న వారిని తీసుకెళ్లి చిన్నారుల సంరక్షణ కేంద్రంలో అప్పగించారు. దాన్ని సవాల్ చేస్తూ దత్తత తల్లిదండ్రులు మొదట తెలంగాణ హైకోర్టును తర్వాత సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తమ పిల్లలను ఆగస్టు 14 సాయంత్రంలోగా పెంవుడు తల్లిదండ్రులు అప్పగించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. అధికారులు ఆ పని చేయకపోవడంతో పెంవుడు తల్లిదండ్రులు దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్పై సోమవారం ఆ ధర్మాసనం విచారణ చేపట్టి పైవిధంగా ఉత్తర్వులు జారీ చేసింది.

దత్తత తీసుకోవడానికి ఎవరు అర్హులు :పిల్లలు లేని దంపతుల వివాహ ధ్రువీకరణ పత్రం ఉండాలి. సంవత్సరానికి రూ.2 లక్షల ఆదాయం కలిగి ఉండాలి. ఇద్దరు పిల్లలు కలిగి ఉన్నవారు కూడా అర్హులు

ఆధార్ కార్డు, పాన్ కార్డు, ఎలాంటి దీర్ఘకాలిక వ్యాధులు లేవని వైద్యుడి ధ్రువీకరణ. దత్తత కోసం దరఖాస్తు చేసుకున్న సమయంలో రూ.6 వేలు చెల్లించాలి.

బాలుడు, లేదా బాలికను అప్పగించినప్పుడు రూ. 50 వేలు ఇవ్వాల్సి ఉంటుంది. ప్రతీ ఆరు నెలలకోసారి నాలుగు పర్యాయాలు దత్తత తీసుకున్న పిల్లలను పరిశీలించేందుకు సిబ్బంది వెళ్తారు. ఆ సమయంలో రూ.8 వేలు చెల్లించాల్సి ఉంటుంది.

# వినాయక చవితి శుభాకాంక్షలు

● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ● వినాయకుని మండపాలకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పిస్తోందని వెల్లడి



తెలంగాణ బ్యూరో ప్రతినిది : తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితంలోని విఘ్నాలను తొలగించి అందరికీ ఆనందం, ఐశ్వర్యం, ఆరోగ్యం ప్రసాదించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా విఘ్నేశ్వరుడుని ప్రార్థించారు. రాష్ట్ర వ్యాప్తంగా వాడ వాడల వెలిసే గణేష్ మండపాలలో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించుకోవాలని కోరారు. ఈ గణపతి నవరాత్రుల సందర్భంగా హైదరాబాద్ సహా అన్ని జిల్లా కేంద్రాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని, భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే మండపాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ అధికారులను సీఎం ఆదేశించారు. ఈ సంవత్సరం కూడా వినాయకుని మండపాలకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నదని చెప్పారు.

## రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

### ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు



ఖమ్మం, సూర్య బ్యూరో: రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు. ప్రతి ఒక్కరి జీవితంలో ఏర్పడే సకల విఘ్నాలను వినాయకుడు తొలగించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వినాయకుడిని ప్రార్థించారు. పరమ పవిత్రమైన వినాయక చవితి పర్వదినం సందర్భంగా మనందరం ఇళ్లలో మట్టి వినాయకుడిని పూజిద్దామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలువునిచ్చారు. మట్టి వినాయకుడిని పూజించడం పర్యావరణంకు మేలుచేయడంతో పాటు అది మన సంస్కృతి అని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి మండపంలోను మట్టి వినాయకులను పెట్టి పూజించి మన సంస్కృతిని, పర్యావరణాన్ని కాపాడుకుందాం అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. ఊరూరూరా వెలసిన వినాయక మండపాలను ఈ ఏడాది ప్రజా ప్రభుత్వం ఉచిత విద్యుత్ ను అందిస్తోంది. వినాయక మండప నిర్వహకులు అందరూ అధికారులు సూచించిన భద్రతా ప్రమాణాలు అన్ని పాటించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు.

# సాదాబైనామాల పరిష్కారానికి దారి చూపిన భూభారతి

● తొలగిన కోర్టు స్టే ● దరఖాస్తులకు త్వరలో మోక్షం

● రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : భూభారతి చట్టం ద్వారా సాదా బైనామాల దరఖాస్తులకు పరిష్కారం చూపిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సాదాబైనామాలపై ఉన్న స్టేను రాష్ట్ర హైకోర్టు మంగళవారం నాడు తొలగించిందని ఈ తీర్పు లక్షలాది మంది పేద ప్రజల కలలను సాకారం చేస్తుందన్నారు. సాదా బై నామాల విషయంలో గత ప్రభుత్వం పేద ప్రజలను నమ్మించి మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరించారని కానీ 2020 ఆర్ ఓ ఆర్ చట్టంలో ఈ దరఖాస్తుల పరిష్కారానికి మార్గం చూపించలేదని విమర్శించారు. ఫలితంగా 9.26 లక్షల దరఖాస్తులు పరిష్కారం కాకుండా పోయాయని దీనిపై కొంతమంది హైకోర్టును ఆశ్రయించారని తెలిపారు. సాదా బైనామాల దరఖాస్తులను పరిష్కరించి పేదలకు న్యాయం చేయాలన్న ఆలోచనతో తమ ప్రభుత్వం నిరంతరం హైకోర్టులో కేసుకు ముగింపు లభించేలా కృషి చేసిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు ఈ సమస్యకు పరిష్కారం చూపించాలన్న సంకల్పంతో తమ ప్రభుత్వం భూభారతి చట్టంలో స్పష్టమైన నిబంధనలను పొందుపరిచిందని తెలిపారు. సాదా బైనామాల దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన గ్రౌండ్ వర్క్ పూర్తి చేయడం జరిగిందన్నారు.

గత ప్రభుత్వం అక్రమంగా తీసుకువచ్చిన ధరణి పోర్టల్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బంగాళాఖాతంలో కలిపేశామని, దేశంలోని 18 రాష్ట్రాలలో అధ్యయనం చేసి భూభారతి -2025 చట్టాన్ని రూపొందించామన్నారు. రోల్ మోడల్గా నిలిచిన ఈ భూభారతి చట్టం మేరకు రైతన్నల , ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు సదస్సులు నిర్వహించగా 8.60 లక్షల దరఖాస్తులు వచ్చాయని తెలపారు. ప్రతి దరఖాస్తుకు పరిష్కారం చూపించే తమ ప్రభుత్వం కృషిత నిశ్చయంతో పని చేస్తుందని అన్నారు.

# హైటెక్స్ స్పోర్ట్స్ ఎక్స్పో 2025లో... బిగ్బాస్కెట్ స్టాల్ను సందర్శించిన క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర క్రీడల మంత్రి వాకిటి శ్రీహరి మంగళవారం ఉల్లాసంతో సాగిన హైటెక్స్ స్పోర్ట్స్ ఎక్స్పో 2025 లో బిగ్బాస్కెట్ స్టాల్ను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి బిగ్బాస్కెట్ బ్రాండంతో ఆత్మీయంగా మట్లాడి తాజా నాణ్యమైన ఉత్పత్తుల ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహిస్తున్న సంస్థ కృషిని అభినందించారు. అలాగే ఫిట్నెస్ వెల్నెస్ను ప్రోత్సహించే బ్రాండ్ ను ప్రశంసించారు. క్విక్ కామర్స్ రంగంలో అగ్రగామిగా నిలుస్తున్న బిగ్బాస్కెట్ 10 నిమిషాల్లోనే కిరాణా సరుకులు, తాజా పండ్లు, కూరగాయలు దినసరి అవసరాలను వినియోగదారులకు చేరవేస్తూ కొత్త సౌకర్యాన్ని అందిస్తోందని వారు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా బిగ్బాస్కెట్ రీజినల్ బిజినెస్ హెడ్ ఎన్. నరసింహా రెడ్డి మంత్రి వాకిటి శ్రీహరికి అభినందనలు తెలియజేస్తూ, క్రీడల మంత్రి సందర్శన మాకు ఎంతో ప్రోత్సాహాన్నిచ్చిందన్నారు. వినియోగదారులకు వేగంగా, నాణ్యమైన తాజా ఉత్పత్తులు అందించడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం బిగ్బాస్కెట్ ప్రధాన లక్ష్యం అని తెలిపారు. ప్రతి ఇంటికి తాజా సరుకులను త్వరగా అందించడానికి మా ఇన్నోవేషన్లతో కృషి కొనసాగిస్తాం అని మంత్రి వాకిటి శ్రీహరికి తెలిపారు.



"మీరు చేయగలరని నమ్మండి మరియు మీరు సగం దూరంలో ఉన్నారు."
థియోడర్ రూజ్వెల్ట్



"మన వెనుక ఉన్నది మరియు మన ముందు ఉన్నది మనలో ఉన్నదానితో పోలిస్తే చిన్న విషయాలు." రాల్ఫ్ వాల్డో ఎమర్సన్



"ఆనందం అనేది సిద్ధంగా ఉన్న విషయం కాదు. అది మీ స్వంత చర్యల నుండి వస్తుంది."
దలైలామా





మంగళవారం నాడు బీహార్ రాష్ట్రం సుపౌల్లో లోక్సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీలతో కలిసి ఓటర్ అధికార్ యాత్రలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనంతరం సాయంత్రం తిరిగి హైదరాబాద్‌కు చేరుకున్నారు.

# సైకిల్ గిఫ్ట్‌తో ఉబ్బితబ్బిబ్బైన విద్యార్థులు

- భావోద్వేగంతో ఆనందభాష్పాలు రాల్చిన బూస అర్చన
- నేను ఎంపీగా గెలవడానికి పిల్లలే కారణం - బండి సంజయ్
- ఓట్లేసింది పెద్దలే అయినా... ఓటేయించింది మాత్రం పిల్లలే
- మానకొండూరులో టెన్త్ విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్




మానకొండూర్ : సంజయన్నా... మాది నిరుపేద కుటుంబం. తండ్రి తాగుడకు బానిసైండు. అమ్మ కూలీ పనిచేస్తుంది. తినడానికే ఇబ్బంది పడుతున్నాం. అట్లాంటి మాకు ఇంత పెద్ద సైకిల్ గిఫ్ట్ ఇచ్చారు. ఏమిచ్చి మీ రుణం తీర్చుకోవాలి? అంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎదుట మానకొండూరు నియోజకవర్గంలోని తాడికల్ గ్రామానికి చెందిన టెన్త్ క్లాస్ విద్యార్థిని బూస అర్చన ఆనంద భాష్పాలు రాలుస్తూ చెప్పిన మాటలివి... మంగళవారం మానకొండూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మోదీ గిఫ్ట్ పేరుతో నిర్వహించిన సైకిళ్ల పంపిణీ కార్యక్రమం సందర్భంగా మోదీ గిఫ్ట్ పేరుతో బండి సంజయ్ సైకిళ్లను పంపిణీ చేశారు. అర్చన ఒక్కతే కాదు టెన్త్ క్లాస్ చదువుతూ సైకిళ్లు అందుకున్న విద్యార్థుల ఆనందానికి హద్దుల్లేకుండా పోయాయి. సైకిళ్ల పంపిణీ కార్యక్రమం సందర్భంగా మానకొండూరు ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నంత కాలం ప్రభుత్వ పాఠశాలలు, శిశు మందిర్ లో టెన్త్ చదివే విద్యార్థులందరికీ సైకిళ్లను పంపిణీ చేస్తానన్నారు. ఓట్ల కోసం పేరు కోసం సైకిల్ ఇవ్వడం లేదని విద్యార్థుల రెగ్యులర్ గా స్కూల్ కు వెళ్లి బాగా చదువుకుని భవిష్యత్తులో బాగుపడాలనే ఉద్దేశంతోనే సైకిళ్లను ఇస్తున్నారు. త్వరలోనే ప్రభుత్వ పాఠశాలల్లో ఎల్ కేజీ నుండి 6వ తరగతి వరకు 'మోదీ కిట్స్' ను పంపిణీ చేస్తామని చెప్పారు. ఒక స్కూల్ బ్యాగ్ తోపాటు వాటర్ బాటిల్, పెన్ను, పెన్సిళ్లు, నోట్ పుస్తకాలు, రబ్బర్ ను మోదీ కిట్స్' పేరుతో అందిస్తాన్నారు. తప్పనిసరిగా వినియోగించుకుని బాగా చదువుకుని రాణించాలని విద్యార్థులను కోరారు. నాకు ఓట్లేసింది ఓటర్లే కానీ నాకు ఓటేయించింది మాత్రం పిల్లలే–ఓటేయించిన మీ కోసం ఏదైనా చేయాలనే ఉద్దేశంతోనే సైకిళ్లను పంపిణీ చేస్తున్నా. ప్రజా సంగ్రామ యాత్ర సందర్భంగా నిర్మల్ లోని ఓ ఊరిలో ఒక పిల్లవాడు సైకిల్ లేక స్కూల్ వెళ్లకుండా ఇంట్లోనే ఉంటే అతనిని పిచ్చివాడిగా ముద్రవేశారు. ఆ పిల్లవాడిని కదిలిస్తే సైకిల్ పై ఉన్న ఆకాంక్ష తెలిసింది. అట్లాగే పాదయాత్రలో పిల్లలు బడికి వెళ్లకుండా కాళ్లకు చెప్పుల్లేకుండా తిరుగుతూ పడ్డ బాధలను కళ్లారా చూసిన. పేద విద్యార్థుల కష్టాలులు తీర్చేందుకు శక్తివంతన లేకుండా కృషి చేస్తా. అందులో భాగంగానే టెన్త్ క్లాస్ విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేస్తున్నా. డ్రాపవుట్స్ తో స్కూళ్లలో డ్రాపవుట్స్ తగ్గిపోతోంది. త్వరలోనే 9వ తరగతి చదువుకునే విద్యార్థులకు సైతం సైకిళ్లను పంపిణీ చేయాలని యోచిస్తున్నా అని తెలిపారు. సైకిళ్ల పంపిణీ కార్యక్రమం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచనతో అది కార్యరూపం దాల్చింది అని బండి సంజయ్ తెలిపారు. నేను పేద కుటుంబం నుండే వచ్చిన విద్యార్థుల కష్టాలు తెలుసు ప్రజాసంగ్రామ యాత్రలో చాలా మంది పిల్లలకు చెప్పులు లేకుండా ఎండలో నడిచి వెళ్లడం చూసిన. దాదావు 10 వేల మందికి చెప్పులు కొనిచ్చిన. పేదరికం ఎంత దారుణంగా ఉందో నాకు తెలుసు. కళ్లారా చూసిన ఆ బాధలు అనుభవించిన. నేను కూడా పేద కుటుంబం నుండే వచ్చానని తెలిపారు. ఈ సైకిళ్ల పంపిణీని చేపట్టినం. ఈ సైకిళ్ల పంపిణీ కరీంనగర్, హుజూరాబాద్, హుస్నాబాద్, చొప్పదండి, సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గాల్లో పూర్తయిందన్నారు. సైకిళ్ల పంపిణీపై దేశవ్యాప్తంగా సానుకూల చర్చ జరుగుతోంది. సైకిళ్లు అందుకున్న విద్యార్థులు చాలా సంతోషంగా ఉన్నారని చెప్పారు. సమయానికి క్లాసులకు హాజరవుతున్నారు. డ్రాపవుట్స్ తగ్గుతోంది. అని పేర్కొన్నారు. విద్యారంగ అభివృద్ధికి మోదీ ప్రత్యేక కృషివిద్యపట్ల మోదీ ప్రభుత్వానికి ఎంతో చిత్తశుద్ధి ఉంది. యూపీఏ హయాంలో (2014 15 బడ్జెట్లో) విద్యా రంగానికి కేంద్రం 68 వేల 728/కోట్లు మాత్రమే కేటాయిస్తే.. ఈ ఒక్క ఏడాదే(2025 26) 1 లక్షా 28 వేల 650/కోట్ల రూపాయలు కేటాయించింది. మోదీ 11 ఏళ్ల పాలనలో ఒక్క విద్యా రంగానికే దాదావు 8/లక్షల కోట్ల రూపాయలకుపైగా ఖర్చు చేశారు. మోదీ ప్రభుత్వం వచ్చాక విద్యా రంగంలో వచ్చిన మార్పులను ఒక్కసారి గమనించండి. భేటీ బచావో భేటీ పడావో, సమగ్ర శిక్షా అభియాన్ సహా కేంద్రం విద్య కోసం అమలు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి, బీజేపీ కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, సంజీవరెడ్డి, కరీంనగర్ మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరాచారి, గుర్రాల వెంకట్ రెడ్డి, మానకొండూర్ బిజెపి మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు..

# వినాయక చవితి శుభాకాంక్షలు

గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ



తెలంగాణ బ్యూరో ప్రతినిది : వినాయక చవితి పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు , ఇతరులందరికీ తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మంగళవారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలియజేశారు. భక్తులు తమ ప్రతి ప్రయత్నం విజయవంతం కావడానికి అడ్డంకులను తొలగించమని గణేశుడిని ప్రార్థిస్తున్నాన్నారు. ఏదైనా పనిని విజయవంతంగా పూర్తి చేయడానికి ముందు గణేశుడిని ప్రార్థించడం ఆనవాయితీ అని, ఆ అడ్డంకులను తొలగించే గణేశుడు, మన రాష్ట్రం , మన దేశం యొక్క ఐక్యత, శాంతి, పురోగతి, శ్రేయస్సు కోసం అన్ని అడ్డంకులను తొలగించాలని కోరుకుంటున్నానన్నారు. ఈ శుభ వినాయక చవితి వేడుకలు మీ అందరికీ ఆరోగ్యం, శ్రేయస్సు, ఆనందాన్ని కలిగించాలని కోరుకుంటున్నానని ఆ ప్రకటనలో తెలిపారు.

## వేములవాడ పట్టణ, రాజన్న ఆలయ అభివృద్ధే లక్ష్యం

- రాజన్న ఆలయ అభివృద్ధిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ: వేములవాడ రాజన్న ఆలయంలోని ఓపెన్ స్లాబ్‌లో రాజన్న ఆలయ అభివృద్ధి పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్, ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఈఓ రాధాబాయి, స్థపతి వల్లి నాయగం, ఆర్కిటెక్ సూర్యనారాయణ మూర్తి, వివిధ పార్టీల నాయకులు, వేములవాడ పట్టణ వాసులు హాజరయ్యారు. ప్రభుత్వ విప్ మాట్లాడుతూ దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ రాజరాజేశ్వర దేవస్థాన అభివృద్ధిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాజన్న భక్తులకు పట్టణ ప్రముఖులకు ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. ఏ విధంగా దేవాలయాన్ని అభివృద్ధి చేస్తున్నామో నమూనాను చూపెట్టడం జరిగిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో గత సంవత్సరం నవంబర్ 20న రాజన్న ఆలయ అభివృద్ధికి శంకుస్థాపన చేశామని, వేములవాడ పట్టణం దేవాలయం కలిసి అభివృద్ధి జరగాలని ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు.

అందులో భాగంగా ఇప్పటికే రెండు వెడల్పు పనులు ప్రారంభమయ్యాయని, 76 కోట్లతో రాజన్న ఆలయ విస్తరణ అభివృఎద్ధి చేపడుతాం అన్నారు. అప్పటికి టెండర్లు పూర్తయి త్వరగానే ప్రారంభం కాబోతున్నాయని, ఎవరికి ఎలాంటి అపోహలు ఆందోళనలో జరగకుండా ఆలయ నమూనాలను అందరికీ నేడు చూపెట్టడం జరిగిందన్నారు. జరగబోయే అభివృఎద్ధిని కూల కూశంగా ఆర్కిటెక్ట్ అందరికీ వివరించామనీ, ప్రధాన దేవాలయాన్ని వీలైనంత తొందరగా పూర్తి చేస్తామన్నారు.

అన్నదాన సత్రం అభిషేక మండపం కళ్యాణ మండపం సత్యనారాయణ వ్రత మండపం ఇతర మండపాలను నిర్మాణం చేస్తాం అని, దేవాలయన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తా అన్నారు. భక్తుల నుంచి వచ్చిన సూచనలు సలహాలు తీసుకొని ముందుకు పోతాం అని, రాజన్న ఆలయాన్ని శృంగేరి పీఠాధిపతులు సలహాలు సూచనలతో అభివృద్ధి చేస్తున్నామనీ అన్నారు. రాజన్న భక్తుల ఆర్జిత సేవల కోసం భీమేశ్వర ఆలయంలో ఏర్పాట్లు చేస్తున్నాం అని తెలిపారు. ఆలయ అభివృద్ధి నా ఒక్కడి ఎజెండా కాదు ఇది రాజన్న భక్తులై ఏజెండా అని స్పష్టం చేశారు.

# తెలంగాణ ప్రభుత్వానికి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ షాక్..

- కోడంగల్-నారాయణపేట ఎత్తిపోతల పథకం పనులకు బ్రేక్..
- పర్యావరణ అనుమతుల లేమి కారణంగా పనులు నిలిపివేయాలని సూచన
- రైతులు, స్థానికుల ఫిర్యాదుల ప్రభావం కూడా ఉందని వెల్లడి




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణలోని కోడంగల్–నారాయణపేట ఎత్తిపోతల పథకంపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్ జిటి) బ్రేక్ వేసింది. పర్యావరణ అనుమతులు లేకపోవడం కారణంగా ఈ ప్రాజెక్ట్ పనులను ఆపివేయాలని ఎన్ జిటి స్పష్టం చేసింది. ఈ పథకం పనులపై రైతులు నర్సింహులు, మరో ముగ్గురు స్థానికులు ఎన్ జిటి లో ఫిర్యాదు చేయడంతో ఈ ఆదేశాలు జారీ చేసింది. ఎన్ జిటి తెలిపిన వివరాల ప్రకారం... ప్రాజెక్ట్ పనులు వెంటనే నిలిపివేయకపోతే, బాధితులు మళ్లీ తమను సంప్రదించవచ్చు.నని పేర్కొంది . దీంతో ఇది రాష్ట్ర ప్రభుత్వానికి షాకింగ్ విషయంగా నిలిచింది. ప్రస్తుత పరిస్థితిలో ప్రభుత్వానికి ఇప్పుడు రెండు కీలక బాధ్యతలు ఎదురు కానున్నాయి. మొదట ప్రాజెక్ట్ పనులు కొనసాగించాలంటే పర్యావరణ అనుమతులలో ఏ తప్పులు ఉన్నాయో గుర్తించి, వాటిని సరిచేసుకోవాలి. రెండవది, అన్ని పక్షాల రైతులు, స్థానికులు, ప్రభుత్వ విభాగాలకు అనుకూలమైన నిర్ణయాలను తీసుకుని, ప్రాజెక్ట్ కొనసాగింపు కోసం సమన్వయం చేయడం అవసరం. ఎన్ జిటి ఆదేశాల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం త్వరగా మార్గదర్శక చర్యలు చేపట్టి, పర్యావరణ సురక్షతను పట్లించాలి. ఈ ప్రాజెక్ట్ రద్దు లేదా ఆలస్యం జరిగితే, రాష్ట్రానికి ఆర్థిక, సామాజిక పరిమాణంలో పరిస్థితులు ఎదురవ్వవచ్చు. తక్షణ చర్యలు తీసుకోకపోవడం మరిన్ని న్యాయపరమైన సమస్యలకు దారి తీస్తుంది. మొత్తానికి, ఎన్ జిటి ఆదేశాలు రాష్ట్ర ప్రభుత్వానికి పునరాలోచనకు, పర్యావరణ ప్రాముఖ్యతను గుర్తించడానికి, బాధితుల హక్కులను రక్షించడానికి స్పష్టమైన సంకేతంగా నిలిచాయి.

## తెలంగాణలో విద్యుత్ విధానాలు చాలా బాగున్నాయి

- తెలంగాణకు అమెరికా టెక్నాలజీని అందజేస్తాం
- తెలంగాణ విద్యుత్ విధానాలు, టెక్నాలజీ, విద్యుత్ ఉత్పత్తి, సరఫరా అమెరికా దేశానికి ఆదర్శం
- ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ జీ. చిన్నారెడ్డితో అమెరికా విద్యుత్ నిపుణుల బృందం భేటీ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ విధానాలు, టెక్నాలజీ, విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, నిపుణులైన విద్యుత్ ఇంజనీర్లు, సిబ్బంది పని తీరు అమెరికా దేశానికి స్పూర్తిగా ఉన్నాయని అమెరికా దేశ ప్రముఖ విద్యుత్ రంగ నిపుణులు ఎడ్ స్కాట్, మైక్ హెండార్సన్, కాన్ స్టసిరెన్, బడ్ ఏరూక, వంగూర్ అమర్నాథ్ రెడ్డి అన్నారు. మంగళవారం జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డితో అమెరికా విద్యుత్ నిపుణుల బృందం భేటీ అయింది. తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ విధానాలు చాలా బాగున్నాయని అమెరికా బృఎందం కొనియాడింది. తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్న విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, సిబ్బంది నైపుణ్యం గురించి తెలుసుకుని అమెరికా బృందం ఎంతగానో మెచ్చుకుంది. ఇక్కడి విద్యుత్ పద్ధతులను అమెరికాలో అమలు చేసేందుకు తమ దేశ ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని బృందం సభ్యులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రనికి అమెరికా నూతన టెక్నాలేజీని అందజేస్తామని అన్నారు. అమెరికాలోని విద్యుత్ అంశాలపై చిన్నారెడ్డి ఆ బృందానికి అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్న విద్యుత్ విధానాలపై చిన్నారెడ్డితో అమెరికా బృందం సభ్యులు చర్చించారు. అనంతరం చిన్నారెడ్డి నేతృత్వంలో అమెరికా బృందం సభ్యులు ఎస్పీ.డీ.సీ.ఎల్. సిఎండీ ముసారఫ్ అలీతో సమావేశమయ్యారు.

## హైదరాబాద్‌లో డ్రగ్స్ కలకలం..

50 మంది మహీంద్రా యూనివర్సిటీ విద్యార్థులకు డ్రగ్స్ పాజిటివ్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్ మహీంద్రా యూనివర్సిటీలో డ్రగ్స్ కలకలం రేగింది. 50 మంది విద్యార్థులకు డ్రగ్స్ పాజిటివ్ వచ్చినట్టు అధికారులు తెలిపారు. కిలోన్నర గంజాయి, 47 గ్రాముల ఓజీ వీడ్ ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మల్నాడు రెస్టారెంట్ యజమాని ఇచ్చిన సమాచారంతో పోలీసులు మహీంద్రా యూనివర్సిటీలో నార్కోటిక్ పోలీసులు సోదాలు నిర్వహించారు. శ్రీ మారుతి కొరియర్ ద్వారా ఢిల్లీ నుంచి డ్రగ్స్ సరఫరా జరుగుతున్నట్టు అధికారులు గుర్తించారు. గతంలో నైజీరియన్ నిక నుంచి ఎండీఎంఏ కొనుగోలు చేసి పలు పబ్ లలో విద్యార్థులు పార్టీలు చేసుకున్నట్టు తెలిపారు. డ్రగ్స్ పాజిటివ్ వచ్చిన విద్యార్థులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. గంజాయి సేవిస్తున్న నలుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. యూనివర్సిటీలో విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ కు బానిసలు అవుతున్నారని తెలంగాణ యాంటీ నార్కోటిక్ అధికారులు తెలిపారు. ఆషార్ జావేద్, గణేష్, శివకుమార్ లను పోలీసులు అరెస్ట్ చేశారు. దీనిపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

# తెలంగాణ సర్వే ల్యాండ్ రికార్డ్స్ సంఘ ఎన్నికలు




హైదరాబాద్: తెలంగాణ సర్వే ల్యాండ్ రికార్డ్స రాష్ట్ర స్థాయి ఎన్నికలు, రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస రావు మరియు ప్రధాన కార్యదర్శి ఎ సత్యనారాయణ, సమక్షంలో మంగళవారం టి జి ఓ భవన్, నాంపల్లి లో జరిగాయి. ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా పి. శ్రీరామ్ రెడ్డి మరియు సహాయ ఎన్నికల అధికారిగా డా. రామా రావు నిర్వహించగా... పెద్ద సంఖ్యలో పాల్గొని ఏకగ్రీవంగా సంఘ సభ్యులను ఎన్నిక చేయడం జరిగింది. ఈ ఎన్నికల్లో సర్వే ల్యాండ్ రికార్డ్స తెలంగాణ రాష్ట్ర అధ్యక్షా కార్యదర్శులుగా ఇనేష్ మరియు బి. బుచ్చిరెడ్డి సహా అధ్యక్షులుగా డి శ్రీనివాసులు,

**తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులుగా ఎ.ఇనేష్ బి. బుచ్చిరెడ్డి ఎన్నిక**

కోశాధికారిగా మధుసూదన్, ఉపాధ్యక్షులుగా నాగేందర్, వై. శ్రీనివాస్ రెడ్డి, జి. సుజాత, సహకార్యదర్శిలుగా ఆర్. అశోక్, బి. శ్రీనివాసులు, చాంద్ పాషా, కార్యనిర్వాహక కార్యదర్శి: కె శ్రీనివాసులు, కార్యవర్గసభ్యులుగా ఆర్ సుదర్శన్ గార్లు ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర టిజిఓ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస రావు గారు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని అభినందించడం జరిగింది. ప్రభుత్వ అధికారులుగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పనిచేస్తూనే ప్రజలలో భాగమై మన హక్కుల కోసం పోరాడాలని పిలువు నిచ్చారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ. సత్య నారాయణ నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని అభినందిస్తూ అధికారులందరూ ఐకమత్యంతో కేంద్ర సంఘ ఆదేశాల ప్రకారం కార్యాచరణలో అందరూ పాల్గొనాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో టిజిఓ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ శ్యామ్, ఉపాధ్యక్షులు : ఎస్.నరహరి రావు, లేడి రెప్రజెంటేటివ్ శ్రీమతి దీప రెడ్డి, హైదరాబాద్ టిజిఓ జిల్లా శాఖా అధ్యక్షులు ఎం బి కృఎష్ణ యాదవ్, కిషన్, యం. శ్రీనివాసులు, గందురి వెంకట్, శ్రీమతి శిరీష, పాల్గొని ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు.

## మేము ఓటు చోరీ చేస్తే ఒవైసీని ఎందుకు గెలిపిస్తారు

- మీ ఎంపీలు రాజీనామా చేసే ధైర్యం ఉందా..?
- దమ్ముంటే శాసనసభ రద్దు చేసి ఎన్నికలకు వెళ్దామా?
- పీసీసీ అధ్యక్షుడికి బీజేపీ ఎంపీ రఘునందన్ రావు సవాల్



కామారెడ్డి : వంద సీట్లు గెలుస్తామని పీసీసీ చీఫ్ అంటున్నారు.. మీపై మీకు విశ్వాసం ఉంటే శాసనసభ రద్దు చేసి మళ్ళీ ఎన్నికలకు వెళదామా? రాజీనామా చేసే ధైర్యం ఉందా? అని పీసీసీ అధ్యక్షుడికి సవాల్ విసిరారు బీజేపీ ఎంపీ రఘునందన్ రావు. ఓటు చోరీపై పీసీసీ అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలను ఎంపీ తిప్పికొట్టారు. తాజాగా ఆయన మాట్లాడుతూ పీసీసీ బాధ్యత మరిచి మాట్లాడుతున్నారు.. పీసీసీ అధ్యక్షుడిగా ఏది పడితే అది మాట్లాడితే కుదరదన్నారు. ఓటు చోరీ చేస్తే దేశంలో ఉన్న అన్ని పార్లమెంట్ లో చేస్తాం కదా? మేము ఓటు చోరీ చేస్తే మీరెందుకు 8 మంది గెలుస్తారు? అసదుద్దీన్ ను ఎందుకు గెలిపిస్తాం? అని ప్రశ్నించారు. దమ్ముంటే మీ 8 మంది ఎంపీలను రాజీనామా చేయించాలని సవాల్ విసిరారు. బీజేపీ నుంచి గెలిచిన 8 మంది ఎంపీలు సైతం రాజీనామా చేస్తామన్నారు. తమకు ఒకే అయిన కొత్త ఓటర్ లిస్ట్ తో మళ్ళీ ఎన్నికలకు వెళ్దామన్నారు. అప్పుడు ఎవరు దమ్ము ఏంటో తేలిపోతుంది కదా? అని తెలిపారు. కామారెడ్డి డిక్లరేషన్ బీజేపీ నీ అడిగి ఇచ్చారా? అని ఎంపీ రఘునందనవ్రు ప్రశ్నించారు. కుంటి సాకులు చెప్పకుండా బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి. కాళేశ్వరంపై నిజాయితీగా కమిషన్ నివేదికను రాష్ట్ర ప్రజల ముందు ఉంచాలి. రాష్ట్ర ప్రభుత్వం మిస్ మేనేజ్మెంట్ తో యూరియా కొరత ఏర్పడింది. ఇతర రాష్ట్రాల్లో లేని యూరియా కొరత తెలంగాణలో ఎందుకు వచ్చింది? అని ఎంపీ ప్రశ్నించారు.

## ఆంధ్ర మహిళా సభను సందర్శించిన సీతా దయాకర్ రెడ్డి కమిషన్ సభ్యులు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్ లోని దుర్గాబాయి దేశ్ముఖ్ ఆంధ్ర మహిళా సభ ను చైల్డ్ రైట్స్ కమిషన్ చైర్ పర్సన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి కమిషన్ సభ్యులు మంగళవారం నాడు సందర్శించారు. మానసిక వికలాంగుల కోసం ఒక ప్రత్యేక పాఠశాల, వినికిడి వికలాంగుల కోసం మరో ప్రత్యేక పాఠశాల, వికలాంగులకు విద్య పునరావాసాన్ని కూడా ఈ సంస్థ కల్పిస్తోంది. జీవనోపాధి కోసం నైపుణ్యాలను అందించే లక్ష్యంతో ఈ కేంద్రం పని చేయడమే కాకుండా వృత్తి శిక్షణను విద్యావేత్తలకు ప్రత్యేక ఉపాధ్యాయ శిక్షణా కోర్సులను కూడా అందిస్తుంది. కాగా ఈ దుర్గాబాయి దేశ్ముఖ్ ఆంధ్ర మహిళా సభ పాఠశాల నిర్వహిస్తున్న తీరును అలాగే అక్కడ విద్యాభోదనను అక్కడి ఉద్యోగులతో అడిగి సీతా దయాకర్ రెడ్డి తెలుసుకున్నారు . అక్కడ మానసిక వికలాంగ పిల్లల లకు భోదిస్తున్న తీరును ఆమె అభినందించారు .అలాగే అక్కడి పిల్లలో వారి చదువు గురించి మరియు ఇతర యాక్టివిటీలా గురించి పిల్లలను అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా సోషల్ మీడియా – పిల్లలపై ప్రభావం అనే అంశాలపై సీతా దయాకర్ రెడ్డి పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ రైట్స్ కమిషన్ చైర్ పర్సన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి తో పాటు కమిషన్ సభ్యులు వచన్ కుమార్ గారు, వందన గౌడ్ , చందన , అపర్ణ , సరిత , ప్రేమలత అగర్వాల్ , ఆంధ్ర మహిళా సభ ప్రిన్సిపాల్ ,ఉద్యోగులు , ప్రైవేట్ స్కూల్స్ నుండి త్రిమూర్తులు ,శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్లు సకాలంలో అమలు చేయాలి

రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్లు సకాలంలో అమలు చేయాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత మొదటిసారి గిరిజన సంక్షేమశాఖతో సమావేశం కావడం పట్ల తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సంతోషం వ్యక్తం చేశారు. హైదరాబాద్ మాసబ్ ట్యాంక్లో ని గిరిజన సంక్షేమశాఖలో జరిగిన ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఇప్పుడు ఎస్సీ ఎస్టీ మైనారిటీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రావడం సంతోషమని, ఇక మీదట ఈ వర్గాల సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వ ఆశించిన విధంగా జరుగుతాయని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు గురుకులాల విద్య, విద్యార్థి వసతులకు సంబంధించి ఇచ్చిన రివ్యూ రిపోర్ట్ మేరకు ముఖ్యమంత్రి వెంటనే స్పందించి విద్యార్థుల డైట్, కాస్మెటిక్ ఛార్జీలు వెంటనే విడుదలయ్యేలా చర్యలు తీసుకున్నారని, అందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. అయితే గత ప్రభుత్వం హయాం నుంచి ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధులు మాత్రం ఎస్టీల సంక్షేమం కోసం ఆయా సంవత్సరాలలోనే ఖర్చు కాకుండా మిగిలిపోయాయన్నారు.

కావున వాటిని ఆయా కేటాయించిన సంవత్సరాలలోనే ఖర్చు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి దృఎష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ సమావేశంలో మరో అతిథిగా పాల్గొన్న ట్రైకార్ ఛైర్మన్ బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ దేశంలో అన్ని కార్పొరేషన్లు కొంత నిర్వీర్యమైనాయని, ఈ విషయంలో ప్రభుత్వ సహకారం ఆయా కార్పొరేషన్లకు అవసరమన్నారు.

ఈ విషయమై ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రులతో చర్చించి ఇప్పటికే కొన్ని విధానపరమైన నిర్ణయాలను తీసుకోగలిగాము. అన్నారు.

ఇక మీదట ఎస్సీ ఎస్టీ కమీషన్ ఇచ్చే సలహాలు, సూచనలు పాటిస్తామన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ ఎస్టీ కమీషన్ సభ్యులు కుశ్రం నీలాదేవి, రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మినారాయణ, జిల్ల శంకర్, రేణికుంట్ల ప్రవీణ్ పాల్గొని గిరిజన సంక్షేమ అధికారులను ఆయా విషయాలపై డేటా, వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ కమీషన్కు గిరిజన సంక్షేమ కార్యదర్శికమ్ కమీషనర్ డా. వి. ఎస్. అలగు వర్షిణి తొలుత గిరిజన సంక్షేమానికి సంబంధించిన డేటాను, విశేషాలను అందించగా, అదనవు సంచాలకులు విట్టా సర్వేశ్వర్ రెడ్డి ముగింపు వాక్యాలు పలికారు.


**తెలంగాణ ప్రభుత్వం**
గద్వాల్ మున్సిపాలిటీ వారి కార్యాలయం, జోగులాంబ గద్వాల్, జిల్లా
**ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన**
**Tr. నెం. D1/GDL/04/2025-26,** **తేది: 26-08-2025**
**నిట్ నెం. ME/E1/Elec/1/GDL/2025/26.** క్ర.సంఖ్య: 1. పనుల సంఖ్య: 1. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 28-08-2025 ఉ॥ 1.00 గం॥లకు. ప్రైస్‌బిడ్ తెరచు తేది: 29-08-2025 మ॥ 3.00 గం॥లకు. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా https://tender.telangana.gov.in వద్ద చూడవచ్చును. మరింత సమాచారం కొరకు ఫోన్ నెం. 9849907791ను సంప్రదించవచ్చును.
**DIPR.RO.No.7154-PP/CL/Advt/1/2025-26 , Dt: 26-08-2025** సం/- కమీషనర్, గద్వాల్ మునిసిపాలిటీ



**తెలంగాణ ప్రభుత్వం**
పంచాయత్ రాజ్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్
**ఇ-ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండరు ప్రకటన**
**నిట్ నెం. 135 To 186/2025-26,** **తేది: 25-08-2025**
మొత్తం పనుల సంఖ్య (52) పనుల పేరు: CRR-SCP-2024-25 గ్రాంట్ కింద SC కాలనీలో CC రోడ్లు మరియు డ్రెయిన్ల నిర్మాణం (50 పనులు), యెల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గంలో లైబ్రరీ భవనం రామారెడ్డి DMFC(T) గ్రాంట్ (పని) & కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గంలో కామారెడ్డి CBF 2024-25 గ్రాంట్ (1పని) వద్ద వృద్ధాశ్రమానికి ఫెన్సింగ్ అందించడం మొత్తం **అంచనా వ్యయం విలువ: 496.9961 లక్షలు** కింద సంతకం చేసిన టెండర్లు ఆహ్వానించబడ్డాయి. టెండర్లు **28.08.2025 రాత్రి 10.30 గంటల** నుండి టెండర్ షెడ్యూల్‌లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు మరియు చివరి తేదీ (7) ప్రతి NIT ఆన్‌లైన్‌లో ప్రచురించబడిన తేదీ నుండి పని దినాలు. మరిన్ని వివరాలను ఆన్‌లైన్‌లో ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ అనగా www.tender.telangana.gov.in నందా చూడవచ్చు.
సం/- డిస్ట్రిక్ట్ పంచాయత్‌రాజ్ ఇంజనీర్, పిఐయు డివిజన్, కామారెడ్డి
**DIPR.RO.No.7124-PP/CL/Advt/1/2025-26 , Dt: 26-08-2025**

సూర్య
హైదరాబాద్
బుధవారం
27 ఆగస్టు 2025



# సంపాదకీయం

suryaeditpage@gmail.com

## ప్రజా శ్రేయస్సే చట్టాల లక్ష్యం!

భారతదేశంలో చట్టసభలు, రాజ్యాంగ సవరణలు అనేవి దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత ప్రాధాన్యం కలిగిన ప్రక్రియలు. ప్రతి సవరణ వెనుక ఒక నిర్దిష్ట లక్ష్యం, ఒక సామాజిక అవసరం లేదా ఒక రాజకీయ లక్ష్యం ఉంటుంది. తాజాగా ప్రభుత్వం ప్రతిపాదించిన 130వ రాజ్యాంగ సవరణ బిల్లు కూడా అలాంటి ఒక చట్టపరమైన నిర్ణయం. ఈ బిల్లు ప్రకారం, ఒక ముఖ్యమంత్రి లేదా ప్రధాని 30 రోజులు జైలులో గడిపిన తర్వాత స్వయంచాలకంగా పదవీచ్యుతులవుతారు. మొదట్లో ఈ నిర్ణయం, అవినీతి లేదా తీవ్రమైన నేరాలపై పోరాడటానికి, శుద్ధమైన రాజకీయ వ్యవస్థను నెలకొల్పడానికి తీసుకొచ్చినట్లు కనిపిస్తుంది. అయితే లోతుగా పరిశీలిస్తే, దీనిలో అములు లో వచ్చే సమస్యలు, దుర్వినియోగానికి అవకాశం, రాజకీయ ప్రతీకార చర్యలకు మార్గం సుగమం కావడం వంటి తీవ్రమైన ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. రాజకీయాల్లో ఆరోపణలు, కేసులు అన్నివేళలా ఒక సాధారణ విషయం. కానీ ఈ బిల్లు కింద 30 రోజుల జైలు శిక్షను దాటినప్పుడే పదవి కోల్పోవాలనే నిబంధన, అనేక సందర్భాల్లో దుర్వినియోగానికి దారి తీసే అవకాశం ఉంది. ముఖ్యంగా ప్రతిపక్ష నేతలను బలహీనపరచడానికి, వారి మీద వేగంగా కేసులు నడపడానికి, అలాగే వారికి బెయిల్ లభించకుండా వ్యూహాలు వేసే అవకాశం ఈ బిల్లుతో పెరుగుతుంది. గతంలోనే రాజకీయ ప్రతీకార కేసుల చరిత్రభారత రాజకీయాల్లో తరచుగా కనిపించింది. ఈ నేపథ్యంలో ఈ బిల్లు ఒక శక్తివంతమైన ఆయుధంలా మారి ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీయవచ్చని భావించవచ్చు. గత దశాబ్దంలో బీజేపీ ప్రభుత్వం దేశ రాజకీయ, సామాజిక, భద్రతా రంగాలలో గణనీయమైన మార్పులను తెచ్చింది. వీటిలో ముఖ్యమైనవి ట్రిపుల్ తలాక్ రద్దు, వక్ఫ్ బోర్డు సంస్కరణలు, ఆర్టికల్ 370 రద్దు, పౌరసత్వ సవరణ చట్టం (సిఏఏ), ఎన్ఆర్‌సి వంటివి. ఈ చట్టాలు లేదా నిర్ణయాలు కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాల కంటే దూరంగా వెళ్లి, దేశ భవిష్యత్తు, సామాజిక సమైక్యత, జాతీయ భద్రత లక్ష్యాలతో అమలులోకి వచ్చాయి. ట్రిపుల్ తలాక్ రద్దు చట్టం ముస్లిం మహిళల జీవితంలో ఒక విప్లవాత్మక మార్పు తెచ్చింది. దశాబ్దాలుగా ముస్లిం మహిళలు ఒకే మాటలో ఇచ్చే విడాకుల వల్ల అన్యాయానికి గురవుతూ వచ్చారు. బీజేపీ ప్రభుత్వం దీనిపై చట్టం తీసుకువచ్చి, ట్రిపుల్ తలాక్‌ను శిక్షార్హమైన నేరంగా మార్చింది. ఇది కేవలం మతపరమైన అంశం కాదు, సమానత్వం, మహిళా హక్కుల పరిరక్షణకు తీసుకున్న ఒక కీలక అడుగు. ఈ చట్టం వల్ల వేలాది మహిళలకు న్యాయం లభించింది, భవిష్యత్తులో ఇలాంటి అన్యాయానికి తావు లేకుండా చేసింది.

వక్ఫ్ బోర్డు సంస్కరణలు కూడా గమనించదగ్గవి. దేశవ్యాప్తంగా వక్ఫ్ బోర్డులు అనేక అక్రమాలు, అవినీతి, సక్రమమైన భూవినియోగం లోపాల కారణంగా విమర్శలకు గురయ్యాయి. ఈ నేపథ్యంలో బీజేపీ ప్రభుత్వం పారదర్శకత కోసం వక్ఫ్ ఆస్తులపై ఆడిట్లు, డిజిటల్ రికార్డులు, భూముల రక్షణకు కఠిన నిబంధనలు తీసుకువచ్చింది. ఈ మార్పులు సమాజంలో మైనారిటీల ఆస్తుల పరిరక్షణకే కాకుండా, అవి సమాజ ప్రయోజనానికి వినియోగించబడేలా మారాయి. ఆర్టికల్ 370 రద్దు అయితే స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఒక మైలురాయి. 1947 విభజన కాలం నుండి ప్రత్యేక హోదా పొంది న జమ్మూ-కశ్మీర్, దశాబ్దాల పాటు భిన్న చట్టాలు, రాజకీయ వేర్పాటువాద భావజాలం, ఉగ్రవాద సమస్యలతో ఇబ్బంది పడింది. 2019లో బీజేపీ ప్రభుత్వం ఆర్టికల్ 370 రద్దు చేసి, జమ్మూ-కశ్మీర్‌ను పూర్తిగా భారత దేశంలో విలీనం చేసింది. ఇది కేవలం రాజకీయ నిర్ణయం కాదు, దేశ సమైక్యతకు బలపరిచే చారిత్రక అడుగు. దీని వల్ల కేంద్ర చట్టాలు, అభివృద్ధి పథకాలు, పెట్టుబడులు, భద్రతా చర్యలు నేరుగా అమలులోకి రావడానికి మార్గం సుగమమైంది.సి ఏ ఏ అంటే పౌరసత్వ సవరణ చట్టం. ఈ చట్టం 2019లో అమలులోకి వచ్చింది. పొరుగు దేశాలైన పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్‌లో మతపరమైన హింసకు గురైన హిందువులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, క్రైస్తవులు భారతదేశ పౌరసత్వం పొందడానికి అవకాశం కల్పించడం దీని ఉద్దేశం. ఇది మాన వతా దృక్పథంతో తీసుకున్న చట్టం. అయితే దీనిపై కొన్ని వర్గాల నుండి వ్యతిరేకత, నిరసనలు వచ్చాయి. అయినప్పటికీ ప్రభుత్వం దీన్ని జాతీయ బాధ్యతగా తీసుకుంది.ఎన్ ఆర్‌సి అంటే నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్. ఇది మొదట అసోంలో అమలు చేయబడింది. దీని లక్ష్యం దేశంలో నివసిస్తున్న వారిలో చట్టబద్ధమైన పౌరులను గుర్తించడం, అక్రమ వలసదారులను గుర్తించడం. ఎన్‌ఆర్‌సి అమలుకుసంబంధించిన ప్రక్రియ అయినప్పటికీ, దీన్ని జాతీయ భద్రతా పరంగా చాలా ముఖ్యమైన అడుగుగా చూడవచ్చు.ఈ అన్ని చట్టాలను పరిశీలిస్తే, ఇవి సమాజంలోని దీర్ఘకాల సమస్యలకు పరిష్కారాన్ని అం దించే దిశగా తీసుకున్నవిగా కనిపిస్తాయి. దేశం భౌగోళికంగా విస్తారమైన దేశం, మరి ముదాని సరిహద్దులు పాకిస్తాన్,బంగ్లాదేశ్, నేపాల్, మయన్మార్, చైనా, భూటాన్ వం టి అనేక దేశాలతో కలిసివున్నాయి. ఈ సరిహద్దుల భద్రత మాత్రమే కాదు, వాటి ద్వారా జరిగే జనసంచారం కూడా దేశ భవిష్యత్తును ప్రభావితం చేసే అంశం. ముఖ్యంగా భారతదేశానికి పాకిస్తాన్‌తో 3,323 కిలోమీటర్ల పొడవైన సరిహద్దు, బంగ్లాదేశ్‌తో 4,096 కిలోమీటర్ల సరిహద్దు, మయన్మార్‌తో 1,643 కిలోమీటర్ల సరిహద్దు ఉంది. ఈ మూడుసరిహద్దుల పొడవు కలిపి 9,000 కిలోమీటర్లకు పైగా ఉంటుంది. ఈ విస్తారమై న సరిహద్దులను పూర్తిగా మూసివేయడం లేదా కట్టుదిట్టంగా పర్యవేక్షించడం చాలా కష్టం. అందువల్ల అక్రమ వలసలు, స్మగ్లింగ్, ఆయుధ రవాణా, మత్తు పదార్థాల అక్ర మ చలామణి వంటి సమస్యలు నిరంతరం ఎదురవుతూనే ఉన్నాయి.గత దశాబ్దాలుగా ముఖ్యంగా బంగ్లాదేశ్ నుండి, అలాగే పాకి స్తాన్ నుండి, అక్రమ వలసలు భారత దేశానికి పెద్ద సవాలుగా మారాయి. ఈ వలసల వల్ల జనాభా గణాంకాలలో మార్పులు, వనరులపై ఒత్తిడి, సాంస్కృతిక సమైక్యతపై ప్రభావం, మరియు భద్రతా సమస్యలు ఉ త్పన్నమయ్యాయి. ఈ పరిస్థితుల్లో పౌరసత్వ సవరణ చట్టం (సి ఏ ఏ) మరియు ఎన్ఆర్ సి అనేవి భారత భవిష్యత్తుకు అవసరమైన మరియు తప్పనిసరి విధానాలు.సిఏఏ ద్వారా మతపరమైన హింసకు గురైన పొరుగు దేశాల మైనారిటీలు భారత పౌరసత్వం పొందే మార్గం లభిస్తుంది. ఇది కేవలం రాజ కీయ నిర్ణయం కాదు, మానవ హక్కుల పరిరక్షణలో భాగంగా చూడవలసిన చట్టం. పొరుగు దేశాల్లోని మైనారిటీ సమూహాలు దశాబ్దాలుగా అన్యాయానికి గురవుతున్నాయి. వారి ప్రాణ రక్షణ, గౌరవప్రదమైన జీవి తం కోసం భారతదేశంఆశ్రయం ఇవ్వడం నాగరిక సమాజం కర్తవ్యమే.అయితే సిఏఏ ఒక్కటే సరిపోదు. దేశ భద్రత, సామాజిక సమైక్యత కోసం ఎన్ ఆర్ సి ను దేశవ్యాప్తంగా కఠినంగా అమలు చేయడం అత్యవసరం. ఎన్ఆర్‌సి ద్వారా దేశంలో ఉన్న ప్రతి వ్యక్తి పౌరసత్వ పత్రాలను సమర్పిం చి, చట్టబద్ధమైన పౌరులను గుర్తించి పొందాలి. ఇది అక్రమ వలసలను అరికట్టడమే కాకుండా, భవిష్యత్తులో కొత్త వలసలు జరగకుండా నిరోధిస్తుంది. ఎన్ ఆర్ సి అమలు మొదట అసోంలో జరిగింది. అక్కడ ఈ ప్రక్రియ ఎంత క్లిష్టమైందో, ఎంత జాగ్రత్తగా నిర్వహించవలసిన అవసరం ఉందో స్పష్టమైంది. అయినప్పటికీ అసోంలో పొందిన అనుభవాలను ఆధారంగా తీసుకుని దేశవ్యాప్తంగా అమలు చేయడానికి సాంకేతిక, డేటాబేస్ నిర్వహణ, పారదర్శకమైన విచారణ పద్ధతులను ఉపయోగించాలి.ఇప్పటి ఆధార్ వ్యవస్థ దేశంలో ప్రతి వ్యక్తి యొక్క డిజిటల్ గుర్తింపును ఉన్నప్పటికీ, అది పౌరసత్వ సాక్ష్యం కాదు. ఎన్ ఆర్ సి మాత్రం పౌరసత్వాన్ని నిర్ధారించే ప్రక్రియ. అందువల్ల ఈ రెండింటిని కలిపి వినియోగిస్తే మరింత సమర్థవంతమైన ఫలితాలు వస్తాయి. ఉదాహరణకు, ఆధార్ ద్వారా వ్యక్తి బయోమెట్రిక్ మరియు డెమోగ్రాఫిక్ వివరాలు సులభంగా ధృవీకరించవచ్చు, ఎన్ ఆర్ సి ద్వారా అతని పౌరసత్వ పరిశీలన నిర్ధారించవచ్చు.సి ఏ,ఎన్ ఆర్ సి లను కఠినంగా అమలు చేయడం వల్ల దేశంలోని వనరులు కేవలం చట్టబద్ధమైన పౌరులకే అందుతాయి. అక్రమ వలసదారులు వనరులను ఆక్రమించడం, సామాజిక ఉద్రిక్తతలు సృష్టించడం, నేరచర్యల్లో పాల్గొనడం వంటి సమస్యలు తగ్గుతాయి. ఇది ఉద్యోగాలు, భూసంపత్తి, సంక్షేమ పథకాలు నిజమైన పౌరులకు చేరుకోవడంలో సహాయపడుతుంది. అలాగే ఇది ఉగ్రవాద, స్మగ్లింగ్, మతప్రచార ద్వారా సాంస్కృతిక మార్పులు వంటి భద్రతా ముప్పులను తగ్గిస్తుంది.ఎ ఎన్ ఆర్ సి అమలులో పారదర్శకత, సమానత్వం, న్యాయసూత్రాలను కఠినంగా పాటించాలి. సాంకేతికతను దుర్వినియోగం చేయకుండా, నిస్సహాయులను రక్షించే విధానాలు అమలులో ఉండాలి.ఇప్పటికే ఎన్నో చట్టాలు ఉ న్నాయి ,వాటి అమలు విషయంలో కఠినంగా ఉంటె కొత్త చట్టాల అవసరం ఉండదు. ఏ చట్టం వచ్చినా, అది ఎంత కఠినమైనదైనా లేదా ఎంత విప్లవాత్మకమైనదైనా సరే, ఆ చట్టాలు, న్యాయస్థానాలు, రాజకీయ నాయకుల దృష్టి మాత్రం భారత దేశ 146 కోట్ల జనాభా ప్రగతి మీద నుండి దాటి పోకూడదు, తస్మాత్ జాగ్రత్త!

# కాయ్ రాజా కాయ్ ..డబుల్ బొనాంజా!

తేజస్వి
హైదరాబాద్

■ అనేక కారణాలతో రష్యాలో గణనీయంగా తగ్గిపోయిన పురుష జనాభా ■ సైన్యంలో చేరిన యువకులు యుద్ధ భూమిలో ప్రాణాలు కోల్పోవటం ఓ కారణం ■ దేశ ఆర్థిక, సైనిక, సామాజిక శక్తిని పునరుద్ధరించుకోవాలని చూస్తున్న రష్యా ■ అందుకే రష్యా లో 10 లక్షల మంది భారతీయయువతకు ఉద్యోగ అవకాశాలు ■ జనాభా సంక్షోభంలో కూరుకుపోతున్న చైనా, జపాన్ దేశాలు

తాజాగా రష్యా చేసిన ఒక ప్రకటన ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. భారత్ నుండి సుమారు 10 లక్షల మందికి పైగా ఉద్యోగ అవకాశాలను రష్యా అందించబోతోందని అధికారికంగా ప్రకటించింది. పైకి ఇది కేవలం ఉపాధి అవకాశాల ప్రకటనలా అనిపించినప్పటికీ, దీని వెనుక మరింత లోతైన సామాజిక, ఆర్థిక, రాజకీయ ఉద్దేశాలు దాగి ఉన్నాయి. ఉక్రెయిన్ యుద్ధం, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు, పిల్లల సంఖ్యలో తగ్గుదల వంటి కారణాల వల్ల రష్యా పురుష జనాభా గణనీయంగా తగ్గిపోయింది. ఈ పరిస్థితి కేవలం శ్రామిక లోటుకే పరిమితం కాకుండా, జనాభా అసమతుల్యత, భవిష్యత్ తరాల క్షీణత వంటి తీవ్రమైన సవాళ్లను తెచ్చింది. అందుకే రష్యా, భారతీయుల వంటి యువ, శ్రామిక శక్తిని మాత్రమే కాదు, భవిష్యత్తో కుటుంబాలు ఏర్పరచి అక్కడ స్థిరపడే అవకాశ మున్న వారిని ఆకర్షించాలనే లక్ష్యంతో ముందుకు వస్తోంది.

ఇది కేవలం రష్యాకే ప్రత్యేకమైన సమస్య కాదు. చైనా, జపాన్ వంటి దేశాలు కూడా జనాభా సంక్షోభంలో కూరుకుపోయాయి. ఆ దేశాల్లో ఆర్థిక ఒత్తిడి, కెరీర్ ప్రాధాన్యం, జీవనశైలి మార్పులు, సామాజిక విలువల పరి వర్తనల కారణంగా యువత వివాహం, కుటుంబం వంటి సంప్రదాయ వ్యవస్థల నుంచి దూరమవుతున్నారు. ఫలితంగా, వృద్ధులు అధికంగా, యువ జనాభా తక్కువగా ఉన్న సమాజాలుగా మారిపోతున్నాయి. ఈ మా ర్పులు కేవలం జనాభా గణాంకాల్లోనే కాకుండా, ఆర్థిక వృద్ధి, జాతీయ భద్రత, సామాజిక స్థిరత్వం వంటి అంశాలపై కూడా దీర్ఘకాలిక ప్రభావం చూపుతున్నాయి. అందువల్ల రష్యా వంటి దేశాలు ఇప్పుడు ఉపాధి ప్రకటనల రూపంలో కొత్త జనాభా వ్యూహాలను అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నాయి. గత దశాబ్దంలో, ముఖ్యంగా ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత, రష్యాలోని పురుష జనాభా గణనీయంగా తగ్గిపోయింది. సైన్యంలో చేరిన వేలాది మంది యువకులు యుద్ధ భూమిలో ప్రాణాలు కోల్పోవడం, శారీరక గాయాలు లేదా మానసిక సమస్యలతో తిరిగి రావడం, కొందరు శాశ్వత వైకల్యంతో బాధపడడం వంటి పరిణామా లు ఈ లోటుకు ప్రధాన కారణాలుగా నిలిచాయి. ఇది మాత్ర మే కాదు, రష్యాలో సగటు జీవన ప్రమాణం కూడా అనేక యూరోపియన్ దేశాల తో పోలిస్తే తక్కువ. మద్యం వ్యసనం, గుండె సంబంధిత వ్యాధులు, మానసిక ఒత్తిడి వంటి ఆరోగ్య సమస్యలు, పురుషుల్లో మరణాల రేటును పెంచుత న్నాయి. ఈ కారణాలన్నీ కలిపి, రష్యా సమాజంలో ఒక పెద్ద మగ-ఆడ నిష్పత్తి అసమతుల్యతను సృష్టించాయి. కొన్ని ప్రాంతాల్లో 100 మహిళలకు 85-88 మంది పురుషులే ఉండటం, వివాహ వ్యవస్థలో లోటును మరింత తీవ్రం చేసింది.





వృద్ధులు పెరిగిపోవడం, యువకులు తక్కువవడం వల్ల ఫ్యాక్టరీలు, కట్టడం, రవాణా, ఆరోగ్య, ఐటీ వంటి రంగాలలో పనిచేసే కార్మికుల సంఖ్య తగ్గిపోతోంది. పుట్టిన పిల్లల సంఖ్య తగ్గిపోవడం వల్ల భవిష్యత్ తరాలు మరింత చిన్నవవుతున్నాయి. అందుకే రష్యా, భారత్ వంటి యువజనాభా అధిక దేశాల నుండి కార్మికులను ఆహ్వానిస్తోంది. ఈ ఆహ్వానం కేవలం వర్క్ పర్మిట్లకే పరిమితం కాదు ం దీర్ఘకాలికంగా చూస్తే, భారతీయులు రష్యాలో స్థిరపడేలా, అక్కడి మహిళలను వివాహం చేసుకునేలా లేదా తమ కుటుంబాలను అక్కడే ఏర్పరుచుకునేలా ప్రోత్సహించే వ్యూహం ఇది. దీని ద్వారా రష్యా, తన జనాభా లోటును భర్తీ చేయడమే కాకుండా, భవిష్యత్తో యువతరం సంఖ్యను పెంచి దేశ ఆర్థిక, సైనిక, సామాజిక శక్తిని పునరుద్ధరించుకోవాలని చూస్తోంది.

రష్యా జనాభా సంక్షోభం గురించి మాట్లాడితే, చైనా మరియు జపాన్ పరిస్థితులు కూడా చాలా వరకు సమానంగా ఉంటాయి, కానీ కారణాలు మరియు నేపథ్యం కొంత భిన్నంగా ఉంటాయి. ఈ రెండు దేశాలు కూడా ప్రస్తుతం తీవ్రమైన వృద్ధ జనాభా సమస్యను ఎదుర్కొంటున్నాయి. దీని ఫలితంగా, శ్రామిక శక్తి తగ్గిపోవడం, జనాభా పునరుత్పత్తి రేటు పడిపోవడం, సమాజంలో వయస్సు సమతుల్యత క్షీణించడం జరుగుతోంది. చైనా యొక్క ప్రస్తుత సంక్షోభానికి మూలం 1979లో అమలులోకి వచ్చిన ఒక సంతాన విధానం. ఈ విధానం దాదాపు 36 సంవత్సరాల పాటు అమలులో ఉండటం వల్ల, చైనా కుటుంబాలు ఒకే బిడ్డను పెంచడం అలవాటు చేసుకున్నాయి. దీని వల్ల పుట్టిన పిల్లల సంఖ్య బాగా తగ్గిపోయింది. ఈ లోటు 2015లో విధానం సడలించినప్పటికీ, మానసికంగా మరియు ఆర్థికంగా యువత పెద్ద కుటుంబాలను ఏర్పరచడంపై ఆసక్తి చూపడం లేదు. ప్రస్తుతం చైనాలో ప్రతి 100 మంది ప్రజల్లో సుమారు 20 మందికి పైగా 60 ఏళ్లకు పైబడినవారు. 2030 నాటికి ఈ శాతం మరింత పెరిగి, చైనా "వృద్ధుల దేశం"గా మారే అవకాశం ఉంది. దీనికి తోడు, ఉద్యోగ భారం, పిల్లల పెంపకం ఖర్చులు, విద్య ఖర్చులు, గృహాల ధరలు పెరగడం వల్ల యువత వివాహం మరియు పిల్లల పెంపకం విషయంలో వెనుకంజ వేస్తున్నారు.

జపాన్లో వివాహాలు, జననాలు తగ్గడం గత 30-40 ఏళ్లుగా నిరంతరంగా కొనసాగుతున్న సమస్య. 1990ల నుంచి జపాన్లో "లోస్ట్ డికేడ్" అని పిలిచే ఆర్థిక మాంద్యం, జీవనశైలిలో మార్పులు, కెరీర్కు ప్రాధాన్యం ఇచ్చే సం స్కృతి, వ్యక్తిగత స్వేచ్ఛపై దృష్టి వంటి కారణాలు యువతను సంప్రదాయ వివాహ మరియు కుటుంబ వ్యవస్థల నుండి దూరం చేశాయి. జపాన్లో ప్రస్తుతం పుట్టిన పిల్లల రేటు ప్రపంచంలోనే అతి తక్కువలో ఒకటి ం సగటు మహిళ జీవితకాలంలో 1.3 పిల్లలు మాత్రమే పుడుతున్నారు (సమాజ స్థిర త్వానికి కనీసం 2.1 అవసరం). దీని ఫలితంగా, వృద్ధులు 28% కి పైగా ఉండే సమాజంగా జపాన్ మారిపోయింది. గ్రామీణ ప్రాంతాలు ఖాళీ అవుతుండగా, పట్టణాల్లో జనాభా కేంద్రీకరణ మరింత పెరుగుతోంది.

వివాహ రేటు తగ్గుదల,పుట్టిన పిల్లల సంఖ్య పడిపోవడంబీ ఇవి కేవలం కుటుంబ స్థాయిలో జరిగే మార్పులు మాత్రమే కాదు, మొత్తం దేశ ఆర్థిక, సామాజిక, రాజకీయ వ్యవస్థలపై దీర్ఘకాలిక ప్రభావం చూపే అంశాలు. రష్యా, చైనా, జపాన్లలో ఈ పరిణామాల ఫలితంగా అనేక విభాగాల్లో తీవ్రమైన మార్పులు జరుగుతున్నాయి. మొదటగా, ఆర్థిక వ్యవస్థపై ప్రభావం. యువ జనాభా తగ్గిపోవడం అనేది శ్రామిక శక్తి తగ్గుదలకు దారితీస్తుంది. ఫ్యాక్టరీలు, నిర్మాణ రంగం, వ్యవసాయం, సేవా రంగాలుబీ అన్ని విభాగాల్లో పనిచేసే కార్మికులు తగ్గిపోతే, ఉత్పత్తి తగ్గుతుంది, ఆర్థిక వృద్ధి మందగి స్తుంది. జపాన్లో ఇది ఇప్పటికే కనిపిస్తోందిబీ అక్కడ కొన్ని పరిశ్రమలు పూర్తిగా రోబోట్లపై ఆధారపడుతున్నాయి, ఎందుకంటే మానవ శ్రామిక శక్తి అందుబాటులో ఉండటం లేదు

రెండవది, పెన్షన్ మరియు ఆరోగ్య భారం. వృద్ధుల సంఖ్య పెరిగిపోవడం తో ప్రభుత్వంపై పెన్షన్ చెల్లింపులు, ఆరోగ్య సేవల ఖర్చులు విపరీతంగా పెరుగుతున్నాయి. జపాన్లో ప్రస్తుతం పనిచేసే ప్రతి ముగ్గురు యువకులు, ఒక వృద్ధుడి పెన్షన్ భారం మోస్తున్నారు. చైనాలో కూడా ఈ భారం వేగంగా పెరుగుతోంది, ఎందుకంటే వృద్ధులు ఎక్కువ, పన్నులు చెల్లించే యువకులు తక్కువ. మూడవది, జాతీయ భద్రతపై ప్రభావం. సైన్యంలో చేరే వయసున్న యువకుల సంఖ్య తగ్గిపోవడం, దేశ రక్షణ శక్తిని తగ్గిస్తుంది. రష్యా ఉక్రెయిన్ యుద్ధంలో ఇప్పటికే ఈ సమస్యను ఎదుర్కొంటోంది. మిలటరీ రిక్రూట్మెంట్లో లోటు పూడ్చుకోవడానికి వారు పెద్ద వయసు వారిని కూడా పిలవడం, లేదా విదేశీ కార్మికులకు సైనిక సేవల ఆఫర్ ఇవ్వడం వంటి చర్యలు తీసుకుంటున్నారు. నాలుగవది, సామాజిక అసమతుల్యత. పురుష-మహిళా నిష్పత్తి లోటు, ఒంటరిగా జీవించే వారి సంఖ్య పెరగడం, ఒంటరి తనం, మానసిక సమస్యలు వంటి సామాజిక ఇబ్బందులు పెరుగుతాయి. జపాన్లో ఒంటరిగా మరణించే వృద్ధుల సమస్య (కోడోకు-షి) పెద్ద సవా లుగా మారింది. ఐదవది, గ్రామీణ ప్రాంతాల ఖాళీ అవడం. యువత పట్ట ణాలకు వలస వెళ్ళడంతో గ్రామాలు వెలివెళ్లిపోతున్నాయి. రష్యా, జపాన్లో వేల సంఖ్యలో గ్రామాలు పూర్తిగా ఖాళీ అయ్యాయి. ఇది వ్యవసాయ ఉత్ప త్తిపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతోంది. ఈ ప్రభావాలు తక్షణమే పరిష్కారం కానివి. అందుకే ఈ దేశాలు విదేశాల నుండి యువ, శ్రామిక శక్తిని ఆకర్షించే విధానాలను అమలు చేస్తున్నాయి. రష్యా 10 లక్షల ఉద్యోగ ఆహ్వానం కూడా అదే వ్యూహంలో భాగం. రష్యా, చైనా, జపాన్లకు ప్రస్తుతం ఉన్న ప్రధాన సమస్య ఒకటే ం యువ జనాభా తగ్గుదల. ఈ సమస్యను పరిష్కరించడానికి తక్షణ ఫలితాలు ఇచ్చే ఒకే మార్గం విదేశీ కార్మికులను ఆహ్వానించడం. ఈ దేశాలు బయట నుండి యువతను ఆహ్వానించడంలో కేవలం శ్రామిక లోటును పూరించడం మాత్రమే లక్ష్యం కాదుబీ దీని వెనుక ఒక లోతైన జనాభా వ్యూహం దాగి ఉంది. మొదటగా, రష్యా వ్యూహం. రష్యా భారతీయులు, మధ్య ఆసియా దేశాల ప్రజలు, ఆఫ్రికా, ఫిలిప్పీన్స్ వంటి దేశాల నుంచి కార్మికులను తీసుకోవడంలో ఆసక్తి చూపుతోంది. వారి ఉద్దేశ్యం కేవలం తాత్కాలిక కార్మికులను కాకుండా, దీర్ఘకాలికంగా రష్యా సమాజంలో కలిసిపోయే వలస దారులను పొందడం. ఈ విధంగా, రష్యా జనాభా నిర్మాణంలో యువత శాతం పెరుగుతుంది. రష్యా పురుషుల లోటు ఉన్న ప్రాంతాల్లో, భారతీయుల వంటి యువకులు స్థానిక మహిళలతో వివాహం చేసుకోవడం ద్వారా కొత్త కుటుంబాలు ఏర్పడతాయి. దీని ద్వారా జనాభా పెంపు సాధ్యమవుతుంది. రెండవది, చైనా వ్యూహం. చైనా సంప్రదాయంగా వలస దారులను పెద్ద సంఖ్యలో స్వీకరించని దేశం. కానీ, ఆర్థిక అవసరాల ఒత్తిడి పెరిగేకొద్దీ, ముఖ్యంగా తయారీ రంగం మరియు సేవా రంగాలలో, విదేశీ శ్రామిక శక్తిని పరిగణించాల్సిన పరిస్థితి వస్తోంది. చైనా దృష్టి ఎక్కువగా తాత్కాలిక కాంట్రాక్ట్ కార్మికులపై ఉన్నప్పటికీ, భవిష్యత్తో శాశ్వత నివాస హక్కులు ఇచ్చే విధానాలను ఆలోచించే అవకాశం ఉంది. మూడవది, జపాన్ వ్యూహం. జపాన్ సమాజం వలసదారులను అంగీకరించడంలో సాంస్కృతిక పరంగా కొంత వెనుకంజలో ఉంది. అయినప్పటికీ, గత కొన్నేళ్లుగా జపాన్ ప్రభుత్వం నైపుణ్యం కలిగిన కార్మికుల కోసం వీసా నిబంధనలను సడలించి ంది. ఆరోగ్య రంగం, వృద్ధుల సంరక్షణ, నిర్మాణ రంగం వంటి విభాగాల్లో విదేశీ కార్మికుల అవసరం అధికమైంది. జపాన్లో కూడా, విదేశీ యువకులు స్థానిక మహిళలతో వివాహం చే స ు క ు ని స్థిరపడటం ద్వారా జనాభా పెరుగు దల సాధ్యమవుతుంది. ఈ మూడు దేశాల దాగి ఉన్న లెక్కలు ఒకటే విదేశాల నుంచి యువతను తీసుకురావడం, వారిని సమాజంలో కలపడం, కొత్త కుటుంబాలు ఏర్పరచడం, తద్వారా భవిష్యత్ తరాలను పెంచుకో వడం. ఇది ఒక రకంగా, వలసదారుల ద్వారా "జనాభా పునరుత్పత్తి" వ్యూహం. రష్యా, చైనా, జపాన్లలో వివాహ రేటు పడిపోవడానికి ప్రధాన కారణాలలో ఒకటి ఆధునిక జీవనశైలి మార్పులు. పట్టణ జీవనం వేగవంతమై, వ్యక్తిగత స్వేచ్ఛ, కెరీర్, ప్రయాణాలు, వ్యక్తిగత అభిరుచులు ఇవన్నీ సంప్రదాయ కుటుంబ వ్యవస్థ కంటే ముందు ప్రాధాన్యం పొందుతున్నాయి. చాలామంది యువకులు, య-ంవతులు "ఒంటరిగా సంతోషంగా జీవించ డం" అనే భావనను స్వీ క రి ం చా రు. ఇందులో భాగంగా, వివాహం లేకుండా నే సంతానాన్ని పొందే మార్గాలు కూడా విస్తృతమవుతు న్నాయి. స్పెర్మ్ డొనేషన్ లేదా ఆర్టిఫిషియల్ ఇన్సెమినేషన్ పద్ధతులు ఈ దేశాల్లో సాధారణ మవుతున్నాయి.










కొంతమంది పురుషులు స్పెర్మ్ డొనేషన్ను ఉద్యోగం లేదా అదనపు ఆదాయ మార్గంగా ఉపయోగిస్తున్నారు. మహిళలు వివాహం లేకుండానే తల్లి కావడానికి ఈసాంకేతికతలను ఆశ్రయిస్తున్నారు. ఇది వ్యక్తి గత స్థాయిలో సౌకర్యవంతమైన నిర్ణయమై ఉండొచ్చు కానీ, దీర్ఘకాలికంగా చూస్తే, సంప్రదాయ కుటుంబ నిర్మాణం మరింత బలహీనపడే పరిస్థితి వస్తుంది. ఈ విధమైన మార్పులు సమాజంలో కొత్త సమస్యలను తెస్తాయిబీ పిల్లల పెంపకం కోసం తగిన సామాజిక మద్దతు లేకపోవడం, ఒంటరిగా పెంచే తల్లుల ఆర్థిక, మానసిక ఒత్తిడి, తరం మధ్య బంధాలు తగ్గిపోవడం వంటి వాటి ప్రభావం ఎక్కువవుతుంది. ఈ సమస్యను ఎదుర్కోవడానికి ప్రభుత్వాలు కేవలం ఆర్థిక ప్రోత్సాహకాలు ఇవ్వడం సరిపోదు. దీని కోసం సమగ్ర వ్యూహాలు అవసరం. వివాహం చేసుకుని పిల్లలను పెంచే కుటుంబాలకు ఆర్థిక సహాయం, పన్ను రాయి తీలు, ఉచిత విద్య, చౌక ఇళ్లు వంటి సౌకర్యాలు ఇవ్వాలి. పని మరియు కుటుంబ జీవన సమతుల్యత కోసం తల్లిదండ్రుల సెలవులు, ఫ్లెక్సిబుల్ వర్క్ అవర్స్ అందించాలి. వివాహం, కుటుంబం విలువలను ప్రోత్సహించే సాంస్కృతిక ప్రచారాలను నిర్వహించాలి. అలాగే, విదేశీ కార్మికులు స్థానిక సమాజంలో కలిసిపోవడానికి భాషా శిక్షణ, సాంస్కృతిక పరిచయ కార్యక్రమాలు అవసరం.ం

ష్యా, చైనా, జపాన్ వంటి దేశాలు జనాభా సమస్యను పరిష్కరించుకో వాలంటే కేవలం వలసదారులపై ఆధారపడకూడదు. స్వదేశ యువత వివాహం చేసుకోవడానికి, పిల్లల పెంపకం చేయడానికి అనుకూలమైన వాతావరణం సృష్టించడం అత్యంత ముఖ్యం. లేకపోతే, ఎంతమంది వలస దారులను తీసుకున్నా, జనాభా తగ్గుదల సమస్య పూర్తిగా పరిష్కారం కాని సమస్యగానే మిగిలిపోతుంది. రష్యా 10 లక్షల ఉద్యోగాల ఆహ్వానం కేవలం శ్రామిక లోటును పూరించడానికి కాదు, దీని వెనుక లోతైన జనాభా వ్యూహం ఉంది. యుద్ధాలు, ఆరోగ్య సమస్యలు, తక్కువ పుట్టిన పిల్లల సం ఖ్య, జీవనశైలి మార్పులు, వివాహంపై ఆసక్తి తగ్గుదల, స్పెర్మ్ డొనేషన్ వంటి సాంకేతిక పద్ధతులు ం ఇవన్నీ సంప్రదాయ కుటుంబ నిర్మా ణాన్ని బలహీనపరుస్తున్నాయి. ఈ సమస్య కేవలం రష్యాకే పరిమితం కాదు, చైనా, జపాన్ కూడా ఇదే మార్గంలో ఉన్నాయి. యువత వివాహం చేసుకోక పోవడం, పిల్లలు పుట్టకపోవడం వల్ల భవిష్యత్తో ఈ దేశాలు వృద్ధుల సమా జాలుగా మారిపోతాయి. ఇది ఆర్థిక, సైనిక, సామాజిక స్థిరత్వాన్ని తీవ్రంగా దెబ్బతీస్తుంది. భవిష్యత్తో ఈ సమస్యను తగ్గించుకోవాలంటే, ప్రభుత్వాలు సమగ్రంగా ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక మద్దతు ఇవ్వాలి. అలాగే, వలసదారుల సమీకరణను జాగ్రత్తగా నిర్వహించాలి. లేకపోతే, ఈ జనాభా సంక్షోభం మరింత తీవ్రమవుతుంది, దాని ప్రభావం ప్రపంచ ఆర్థిక మరియు భద్రతా సమీకరణాలపై కూడా పడుతుంది.

# ప్రగతి పథంలో పయనం - విచ్ఛిన్నకర కుట్రల పట్ల అప్రమత్తం

యేచన్ చంద్ర శేఖర్
8885050822

2025-26 ఆర్థిక సంవత్సరానికి భారతదేశ జిడిపి 6.4 శాతానికి చేరుతుందన్న అంచనా, ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రత్యేకించి కోవిడ్-19 తరువాత కూడా ఆర్థిక ప్రగతిని కొనసాగిస్తూ తన వ్యూహాత్మక చొరవలతో నిలకడైన ఆర్థిక ప్రగతి, స్థిరమైన అభివృద్ధితో భవిష్యత్ ప్రపంచ దృశ్యాన్ని ఆవిష్కరించడంలో కీలక పాత్రధారిగా నిలుస్తోంది. ప్రపంచ వృద్ధికి గణనీయంగా దోహదపడుతూ 2027 నాటికి ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించడానికి సిద్ధంగా ఉంది. "గ్లోబల్ సౌత్"తో సంబంధాలపై వ్యూహాత్మకంగా దృష్టి సారిస్తూ ఆధునిక సాంకేతిక పురోగతులు మరియు భౌగోళిక రాజకీయ మార్పులకు అనుగుణంగా సమ్మిళిత, స్థిరమైన వృద్ధిని పెంపొందిస్తోంది. ఆర్థికాభివృద్ధి ఫలాలు సమాజంలోని అన్ని వర్గాలకు చేరేలా సమ్మిళిత వృద్ధికి ప్రాధాన్యత ఇస్తోంది. ఇందులో భాగంగా మానవాభివృద్ధి, నైపుణ్యాభివృద్ధి మరియు నిరుద్యోగం వంటి సమస్యల పరిష్కారానికి అనేక చొరవలు చేపడుతోంది. స్వాతంత్ర్య శతాబ్ది ఉత్సవాల నాటికి దేశంలోని అధిక సంఖ్యాకులు మధ్య-ఆదాయ వర్గానికి చేరుకునేలా ప్రజా పెట్టుబడులు, మౌలిక సదుపాయాల అభివృద్ధి మరియు వాణిజ్య సామర్థ్యాన్ని ఉపయోగించుకోవడంపై నిరంతరం దృష్టి సారిస్తోంది.

**ఉత్పాదక రంగానికి చేయూత:** స్వదేశీ సంస్థలకు ఊతమివ్వడంతో పాటు ఉత్పాదక రంగాన్ని ఉరుకులు పెట్టించి, దిగుమతులను గణనీయంగా తగ్గించి ఎగుమతులను ప్రోత్సహించేందుకు సెప్టెంబర్ 2014లో భారత ప్రభుత్వం "మేక్ ఇన్ ఇండియా" చొరవను చేపట్టింది. ఉత్పాదక రంగానికి మద్దతునిచ్చి, ఉపాధికల్పన సృష్టించడం, దేశీయ తయారీ రంగానికి విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం మరియు దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహించడం దీని ప్రధాన ఉద్దేశం. మహిళా వ్యవస్థాపకులకు, ఎస్సీ/ఎస్టీ వర్గాలకు ఆర్థిక సహాయం అందించడం ద్వారా వివిధ రంగాలలోని వ్యాపారాలను శక్తివంతం చేయడం ద్వారా మేక్ ఇన్ ఇండియా లక్ష్యంలో భాగంగా "స్టాండ్ అప్ ఇండియా" పథకం కొనసాగుతుంది. సూక్ష్మ, చిన్న తరహా వ్యాపారాలు మరియు పరిశ్రమలను ప్రోత్సహించేందుకు, పూచీకత్తు లేని రుణాలు అందించేందుకు "ప్రధాన మంత్రి ముద్ర యోజన" (పిఎంఎంవై) ను ప్రారంభించింది. మేక్ ఇన్ ఇండియా చొరవ ద్వారా దేశ జిడిపిలో 16 శాతంగా ఉన్న తయారీ రంగం వాటాను 25 శాతానికి పెంచాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. ఈ పథకం ద్వారా ఫిబ్రవరి 2025 నాటికి మొత్తం రు.32.40 లక్షల కోట్ల విలువైన 52 కోట్లకు పైగా రుణాలు విడుదలయ్యాయి. దేశవ్యాప్తంగా వ్యవస్థాపక విశ్వాసంలో పెంపుదలను సూచిస్తూ 2023 ఆర్థిక సంవత్సరంలో రుణ పంపిణీలు 36 శాతానికి పెరిగాయి. అంతేకాదు, భారతదేశంలో ఆర్థిక ప్రాప్యతను విస్తృతం చేయడంలో మరియు సమ్మిళిత వ్యవస్థాపకతను ప్రోత్సహించడంలో పిఎంఎంవై ప్రభావాన్ని అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) గుర్తించడం ప్రతిష్టాత్మకం.

**పరుగులు పెడుతున్న ప్రైవేటు రంగం:** స్వదేశీకరణకు ప్రాధాన్యం, వ్యూహాత్మక విధాన సంస్కరణలు, ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మేక్ ఇన్ ఇండియా చొరవ, పెరిగిన దేశీయ డిమాండ్ మరియు డిజిటల్ పరివర్తన వంటి అంశాలతో పాటు బలమైన ప్రభుత్వ మద్దతుతో ప్రైవేటు రంగంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మరియు డిజిటల్ సేవలు, తయారీ, పునరుత్పాదక ఇంధనం మరియు ఆరోగ్య సంరక్షణ పరిశ్రమలు గత దశాబ్ద కాలంలో గణనీయమైన పురోగతిని సాధించాయి. ఎలక్ట్రానిక్స్ తయారీ (ముఖ్యంగా మొబైల్ ఫోన్లు), ఫార్మాస్యూటికల్స్, ఆర్థిక సాంకేతికత, ఇ-కామర్స్ మరియు ఎలక్ట్రిక్ వాహనాలు కీలక వృద్ధి రంగాలలో ఉన్నాయి. అదనంగా, 2014 నుండి ప్రైవేట్ రంగం రక్షణ, అంతరిక్షం, మౌలిక సదుపాయాలు మరియు లాజిస్టిక్స్ వంటి రంగాలలో గణనీయమైన అభివృద్ధిని సాధిస్తోంది. తమ ఉత్పత్తులు మరియు సేవల ఎగుమతుల ద్వారా అనేక కీలక రంగాలు గణనీయమైన విదేశీ మారక ద్రవ్య ఆర్జనతో జాతీయాదాయానికి దోహదపడుతున్నాయి. నైపుణ్య మానవ వనరులు, పోటీ ధరలు, ప్రభుత్వ మద్దతు మరియు వ్యూహాత్మక వాణిజ్య భాగస్వామ్యాలు వంటి అంశాల ద్వారా ఇది సాధ్యమవుతోంది.

**ఎగుమతులు:** మేక్ ఇన్ ఇండియా మరియు ప్రోడక్ట్ లింక్డ్ ఇన్సెంటివ్ వంటి పథకాలతో 2024 ఆర్థిక సంవత్సరంలో ఇంజనీరింగ్ వస్తువుల (యంత్రాలు, ఆటోమోటివ్ భాగాలు, మరియు లోహంతో సహా విస్తృత శ్రేణి ఉత్పత్తులు) ఎగుమతి 109.32 బిలియన్ అమెరికా డాలర్లతో స్థిరంగా భారతదేశపు అగ్ర ఎగుమతులలో ఒకటిగా ఉంది. ముడి చమురు నికర దిగుమతిదారుగా ఉన్నప్పటికీ, భారతదేశం గణనీయమైన శుద్ధి సామర్థ్యంతో డీజిల్, గ్యాసోలిన్ మరియు విమాన ఇంధనం వంటి శుద్ధి చేసిన పెట్రోలియం ఉత్పత్తులను నెదర్లాండ్స్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ మరియు సింగపూర్లకు ఎగుమతి చేస్తుంది. బంగారం మరియు వెండి ఆభరణాల తయారీలో రాణిస్తున్న భారతదేశం వజ్రాల కటింగ్ మరియు పాలిషింగ్లో తన నైపుణ్యంతో ప్రపంచ కేంద్రంగా బాసిల్లుతూ ప్రధానంగా అమెరికా, హాంకాంగ్ మరియు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వంటి దేశాలకు వజ్రాలు మరియు బంగారు ఆభరణాలు ఎగుమతి చేస్తోంది. "ప్రపంచ ఫార్మసీ"గా పేరొందిన భారతదేశం జెనరిక్ ఔషధాల అతిపెద్ద సరఫరాదారుగా మాత్రమే కాక ప్రపంచవ్యాప్తంగా సరఫరా అయ్యే 60 శాతం వ్యాక్సిన్లను ఉత్పత్తి చేస్తుంది. అంతేకాదు, కోవిడ్-19 సమయంలో 160 దేశాలకు కోవిడ్ వ్యాక్సిన్లు మరియు ఔషధాలు సరఫరా చేసింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఔషధాల ఎగుమతుల విలువ 30 బిలియన్ అమెరికా డాలర్లను దాటింది. సాంప్రదాయ వస్తువుల ఎగుమతి కాకపోయినా, సాఫ్ట్వేర్ అభివృద్ధి, సమాచార సాంకేతిక (ఐటి) కన్సల్టింగ్ మరియు బిజినెస్ ప్రాసెస్ మేనేజ్మెంట్ వంటి సేవలు దేశానికి గణనీయమైన ఆదాయాన్ని ఆర్జిస్తాయి. భారతదేశ నైపుణ్య మానవ వనరులు, తక్కువ జీతభత్యాలు మరియు ఆంగ్ల భాషా ప్రావీణ్యం ఐటి మరియు ఐటి-ఆధారిత సేవలను కోరుకునే ప్రపంచ కంపెనీలను ఆకర్షిస్తుంది. ఈ ఎగుమతుల ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరంలో 12.48 వృద్ధి రేటుతో 224.40 బిలియన్ అమెరికా డాలర్లు ఆర్జించింది. "ఆత్మనిర్భర్ భారత్" ప్రోత్సాహం నేపథ్యంలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారతదేశ రక్షణ ఎగుమతులు రికార్డు స్థాయిలో రూ.23,622 కోట్లకు (సుమారు 2.76 బిలియన్ అమెరికా అమెరికా డాలర్లు) చేరుకుంది. భారతదేశ అంతరిక్ష ఆర్థిక వ్యవస్థను గణనీయంగా విస్తరించాలనే లక్ష్యంలో భాగంగా ప్రైవేట్ అంతరిక్ష సంస్థలను ప్రోత్సహించేందుకు భారత ప్రభుత్వం 2024-25 కేంద్ర బడ్జెట్లో రూ.1,000 కోట్ల ప్రత్యేక వెంచర్ క్యాపిటల్ ఫండ్ ఏర్పాటు వంటి చొరవలను చేపట్టింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో, అంతరిక్ష కార్యకలాపాల కోసం భారతదేశ వాణిజ్య విభాగం, న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్, రు.3,026.09 కోట్ల ఆదాయాన్ని నివేదించింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారతదేశం యొక్క మొత్తం వస్తువులు మరియు సేవల ఎగుమతులు రికార్డు స్థాయిలో 824.90 బిలియన్ అమెరికా డాలర్లకు చేరుకున్నాయని టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదించింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో వస్త్రాలు మరియు దుస్తుల ఎగుమతుల ద్వారా 37.70 బిలియన్ అమెరికా డాలర్ల ఆదాయం చేకూరింది. జాతీయ ఖజానాకు గణనీయంగా దోహదపడే విభిన్న శ్రేణి పరిశ్రమలు భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా ప్రపంచ వాణిజ్యంలో కూడా కీలక పాత్ర పోషిస్తాయి.

**ప్రగతి పథం:** క్వెస్ కార్ప్ నివేదిక ప్రకారం, 2025 నాటికి భారతదేశంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నిపుణులు 4 లక్షలు దాటారని అంచనా. ఈ సంఖ్య అమెరికా మరియు చైనా కంటే అత్యధికం. ప్రపంచమంతా ఇంటర్నెట్తో తలమునకలవుతున్న వేళ, ప్రజలు డిజిటల్ ప్రపంచంతో అనుసంధానం అయ్యేందుకు, అధికార, అనధికార వ్యక్తిగత సమాచార మార్పిడికి మరియు సంభాషించేందుకు మొబైల్ డేటా అత్యంత కీలకంగా మారింది. ఈ నేపథ్యంలో ప్రపంచంలోనే అత్యంత చౌకగా మొబైల్ డేటా అందించే దేశంగా భారతదేశం నిలుస్తోంది. దేశవ్యాప్తంగా ప్రతి రోజు అత్యల్ప లావాదేవీల నుండి అత్యధిక లావాదేవీలు యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ఫేస్ (యుపిఐ) ద్వారా జరుగుతున్నాయి. మార్చి 31, 2025 నాటికి, రికార్డు స్థాయిలో రూ. 24.77 ట్రిలియన్ల విలువ గల 19.78 బిలియన్ లావాదేవీలు నమోదయ్యాయి. మార్చి 2024తో పోలిస్తే ఇది లావాదేవీల పరంగా 36 శాతం మరియు విలువ పరంగా 25 శాతం అధికం. ఉమ్మడిగా అమెరికా, చైనా మరియు యూరప్ లలో ఇన్ని లావాదేవీలు జరగలేదు. ఈ విధానం చిన్న, చితక వీధి వ్యాపారుల నుండి భారీ వ్యాపార మరియు వాణిజ్య కార్యకలాపాలు నిర్వహించే వారికి ఎంతో ఉపయుక్తం. పలు అంచనాల ప్రకారం జూలై 2025 నాటికి, మహిళల యాజమాన్యంలోని వ్యాపారాల మొత్తం సంఖ్య 15.7 మిలియన్లకు పైగా ఉంది. 2025 ప్రారంభంలో, క్రియాశీల స్టార్టప్లలో దాదాపు 7,000 కంటే ఎక్కువ వెంచర్లు (7.5 శాతం) మహిళల నేతృత్వంలోనివే. భారతదేశం ఫిన్టెక్ రంగంలో పెట్టుబడిదారుల విశ్వాసాన్ని చూరగొనడంతో మన ఫిన్టెక్ సామర్థ్యానికి ప్రపంచవ్యాప్త గుర్తింపు లభిస్తోంది. 90 బిలియన్ అమెరికా డాలర్ల విలువైన 26 యునికార్న్లకు నిలయమైన భారతదేశ సెమీకండక్టర్ మార్కెట్ 13 శాతం వృద్ధితో 2030 నాటికి 103 బిలియన్ అమెరికా డాలర్లకు చేరుకుంటుందని భారతదేశ ఎలక్ట్రానిక్స్ మరియు సెమీకండక్టర్ అసోసియేషన్ అంచనా. మైక్రోన్ టెక్నాలజీస్, ఫాక్స్కాన్, శామ్సంగ్ మరియు టాటా వంటి ప్రముఖ సెమీకండక్టర్ తయారీదారులు భారతదేశంలో ఈ రంగంలో పెట్టుబడులు పెడుతున్నారు. పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలలో ఎఫ్ఎంసిజి ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో ఇ-కామర్స్ వేగంగా వృద్ధి చెందుతోంది. 2030 నాటికి మార్కెట్ విలువ 325 బిలియన్ అమెరికా డాలర్లకు చేరుకుంటుందని అంచనా. 2024లో 20 శాతం పెరుగుదలతో విద్యుత్ వాహనాల అమ్మకాలు స్థిరమైన వృద్ధిని నమోదు చేస్తున్నాయి.

## భారతదేశంలో మారుతి సుజుకి మొదటి బిఇవి ప్రారంభం

### మారుతి సుజుకి ఇ విటారా, భారతదేశంలో మొదటి లిథియం-ఐయాన్ బ్యాటరీ ఉత్పత్తి ప్రారంభం




ప్రధాని నరేంద్ర మోదీ భారతదేశంలో మారుతి సుజుకి యొక్క మొదటి బ్యాటరీ ఎలక్ట్రిక్ వాహనం (బిఇవి) అయిన ఇ విటారా ఉత్పత్తి ప్రారంభాన్ని సంబరించారు. ఈ వాహనం భారతీయ మార్కెట్‌తోపాటు 100కు పైగా ఇతర దేశాలలో కూడా ఎగుమతికి సిద్ధంగా ఉంది. గుజరాత్‌లోని మారుతి సుజుకి ప్లాంట్‌లో తయారైన ఈ బిఇవి, స్వదేశీ పరిశ్రమల ప్రగతిని ప్రతిబింబిస్తుంది. ఐపీ68, ఐపీ69 ప్రమాణాలతో దీర్ఘకాలిక దృఢత్వాన్ని కలిగి ఉండటం గమనార్హం. ఈ కార్యక్రమంలో గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర , జపాన్ రాయబార శ్రీ కెఇచి ఓనో తదితరులు పాల్గొన్నారు. ఇంకో కీలక మైలురాయి, మారుతి సుజుకి సహోద్యోగ సంస్థ అయిన టిడిఎస్ లిథియం-ఐయాన్ బ్యాటరీ గుజరాత్ ప్రైవేట్ లిమిటెడ్ మొదటి సారిగా భారతదేశంలో లిథియం-ఐయాన్ బ్యాటరీ సెల్ మరియు ఎలెక్ట్రోడ్ ఉత్పత్తి ప్రారంభించింది. ఇది హైబ్రిడ్ వాహనాల కోసం కీలకమైన దశగా చెప్పవచ్చు. ఈ స్వదేశీ తయారీ, భారతీయ విద్యుత్ వాహన రంగంలో స్వయంప్రతిపత్తిని పెంచే ప్రయత్నానికి తోడ్పడుతుంది. ఈ బ్యాటరీలు, ప్రాచుర్యం పొందిన గ్రాండ్ విటారా ఎస్‌యూవీ మోడల్‌లో ఉపయోగిస్తారు.

ఈ సందర్భంగా సుజుకి మోటార్ కార్పొరేషన్ ప్రతినిధి డైరెక్టర్ మరియు అధ్యక్షుడు శ్రీ తోషిహిరో సుజుకి మాట్లాడుతూ, "భారతీయ ఆటోమొబైల్ పరిశ్రమకు రెండు చారిత్రాత్మక సంఘటనల జ్ఞాపకార్థం గౌరవనీయ ప్రధానమంత్రి హాజరైనందుకు మేము చాలా గౌరవంగా భావిస్తున్నాము. ఆయన ప్రేరణ మరియు దార్శనిక నాయకత్వం దీనిని సాధ్యం చేశాయి. మేక్ ఇన్ ఇండియా మరియు ఆత్మనిర్భర్ భారత్ అనే ఆయన దార్శనికత సుజుకిని భారతదేశంలో పెట్టుబడి పెట్టడానికి ప్రేరణనిస్తున్నాయి. పరస్పర విశ్వాసం మరియు పురోగతి మరియు కార్బన్ తటస్థ భవిష్యత్తు కోసం ఉమ్మడి దృక్పథంపై నిర్మించబడిన శాశ్వత ఇండో-జపనీస్ భాగస్వామ్యానికి ఈ మైలురాళ్ళు కూడా నిదర్శనం.

## గణేశ్ చతుర్థి ప్రత్యేక ఆఫర్లు - భారీ తగ్గింపులు!

### స్మార్ట్ ఫోన్లు, ఆడియో, ఎలక్ట్రానిక్స్ పై భారీ డిస్కౌంట్లు!




ఈ గణేశ్ చతుర్థి పండుగ సందర్భంగా క్రోమా సూపర్ తగ్గింపులతో వస్తోంది. ఆగస్టు 22 నుండి 29 వరకు మహారాష్ట్ర, గుజరాత్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మధ్యప్రదేశ్, తమిళనాడు, గోవా రాష్ట్రాల్లో క్రోమా షోరూమ్‌లు మరియు ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లో వివిధ ఉత్పత్తులపై 60% వరకు తగ్గింపులు అందుబాటులో ఉంటాయి. పార్టీ స్పీకర్లు, 5జీ స్మార్ట్ ఫోన్లు, సోనీ, జేబీఎల్, మార్షల్ వంటి ప్రముఖ బ్రాండ్ల హెడ్‌ఫోన్లపై ప్రత్యేక ధరలు లభ్యమవుతాయి.కస్టమర్లకు బహుమతులుగా ఇఎంఐ సౌకర్యాలు, పాత ఫోన్ల ఎక్స్‌చేంజ్ బోనస్‌లు, బ్యాంక్ కార్డ్ డిస్కౌంట్లు కూడా ఉంటాయి. టీవీలు, ఫ్రిజ్, వాషింగ్ మెషీన్లు, ఎయిర్ కండీషనర్లు, హోం ఆడియో, కుక్వేర్ వంటి వివిధ వర్గాల ఉత్పత్తులపై ప్రత్యేక రాయితీలు ఉంటాయి. ఈ పండుగ సీజన్‌లో స్మార్ట్ షాపింగ్ చేసుకోవడానికి ఇది గొప్ప అవకాశం.

## ఉజ్జీవన్ స్మార్ట్ స్వీప్ ఫీచర్ ప్రారంభం!

### మాక్సిమా ఖాతాదారులకు ఫిక్స్డ్ డిపాజిట్ లాభాలు!

ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ మాక్సిమా కరెంట్ అకౌంట్ ఖాతాదారుల కోసం ఉజ్జీవన్ స్వీప్ స్మార్ట్ అనే ఆటో-స్వీప్ ఫీచర్‌ను ప్రారంభించింది. ఈ సౌకర్యం ద్వారా ఖాతాలో ఉన్న అదనపు బ్యాలెన్స్ ఆటోమేటిక్‌గా 180 రోజులకు ఫిక్స్డ్ డిపాజిట్‌కి మార్చబడుతుంది. ఇది 6% వార్షిక వడ్డీ రేటుతో ఖాతాదారులకు అదనపు ఆదాయం సృష్టిస్తుంది, అలాగే డిపాజిట్ నుంచి అవసరమైతే ఎలాంటి జరిమానా లేకుండా సులభంగా లిక్విడిటీ పొందవచ్చు.ప్రతి సోమవారం ₹4 లక్షలకు పైగా ఉన్న బ్యాలెన్స్ ఆటోమేటిక్‌గా ఫిక్సడ్ డిపాజిట్‌లో మార్చబడతాయి. ఖాతాదారులు తమ అవసరానికి అనుగుణంగా ఈ పరిమితిని మార్చుకునే అవకాశం కూడా ఉంది. ఈ ఫీచర్ ద్వారా బ్యాంకు ఖాతాదారులు తమ నిల్వ నిధులపై ఎక్కువ లాభాలను పొందగలుగుతారు మరియు రోజువారీ లావాదేవీల కోసం సులభంగా ఫండ్స్ యాక్సెస్ చేసుకోగలుగుతారు.

### సెల్విన్ ట్రేడర్స్ 6 మిలియన్ డాలర్లు శివం కాంట్రాక్టింగ్‌లో పెట్టుబడి

### శివం కాంట్రాక్టింగ్‌లో 60% వాటా సాధించి వృద్ధి లక్ష్యం.

అహ్మదాబాద్ ఆధారిత సెల్విన్ ట్రేడర్స్ లిమిటెడ్ సంయుక్తంగా శివం కాంట్రాక్టింగ్ ఇన్క్ (అమెరికా)లో 60% వాటా కొనుగోలు చేయడానికి సుమారు 6 మిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టడానికి ఒప్పందం చేసుకుంది. ఈ పెట్టుబడి ద్వారా సెల్విన్ ట్రేడర్స్ కు ఏడాదికి కనీసం 7% రాబడి లభించే విధంగా షివం కాంట్రాక్టింగ్ ఇన్క్ ఆదాయాన్ని పెంచుతుంది. కంపెనీ 2025 డిసెంబర్ 31 నాటికి ఈ డీల్ కోసం న్యాయసంబంధిత విలువ అంచనా వేస్తుంది.ఇదే విధంగా, ఆగస్టు 21న సెల్విన్ ట్రేడర్స్ గల్ఫ్ ప్రాంతంలో విస్తరణ కోసం దుబాయ్ ఆధారిత గ్లోబల్ మార్కెట్ ఇన్వెస్ట్ ఐటీ సర్వీసెస్‌లో 51% పైగా వాటా పొందడానికి మరో ఎంఓయూ సంతకం చేసింది. ఈ రెండు పెట్టుబడుల కంపెనీ విస్తరణ వ్యూహాన్ని తెలియజేస్తాయి, ఇందులో అమెరికా నిర్మాణ రంగం మరియు గల్ఫ్ ఐటీ సేవల మార్కెట్లలో దృష్టి పెట్టారు. 2025 మొదటి త్రైమాసికంలో కంపెనీ నెట్ లాభం 3.14 కోట్లుగా 350% పెరిగింది, ఆదాయం 31% పెరిగి 21.85 కోట్లు సాధించింది.

### కిసాన్‌క్రాఫ్ట్ 20 సంవత్సరాలు: భారత వ్యవసాయ యాంత్రీకరణలో మైలురాయి

### 50 లక్షల రైతులకు ఆధునిక పరికరాలు అందించిన ఆవిష్కరణ



2005లో చిన్న రైతులకు వ్యవసాయ యంత్రీకరణను అందించాలనే లక్ష్యంతో స్థాపించబడిన కిసాన్‌క్రాఫ్ట్ లిమిటెడ్, ఈ 20 ఏళ్లలో భారతదేశంలోని చిన్న వ్యవసాయ పరికరాల విభాగంలో అగ్రగామిగా ఎదిగింది. 50 లక్షల పైగా రైతుల జీవితాలను మెరుగుపరిచి, 300కు పైగా మోడళ్లతో సాగు ప్రతి దశకు సమగ్ర పరిష్కారాలు అందిస్తోంది. విత్తనాల పరిశోధనలో చేసిన పెట్టుబడులు, స్వెయినబుల్ సాంకేతికతల ద్వారా రైతులకు మరింత ప్రయోజనాలు కల్పించింది.కిసాన్‌క్రాఫ్ట్ గ్రామీణాభివృద్ధిలో కీలక పాత్ర పోషించి, 5,000కు పైగా డీలర్లు, 14 ప్రాంతీయ కార్యాలయాలతో విస్తృతమైన నెట్‌వర్క్ ఏర్పాటు చేసింది. భవిష్యత్తులో భారతదేశాన్ని చిన్న వ్యవసాయ పరికరాల గ్లోబల్ హబ్‌గా మార్చడం, ఎగుమతులను 50 దేశాలకు విస్తరించడం లక్ష్యంగా పెట్టుకున్న ఈ సంస్థ, స్థానిక అవసరాలకు అనుగుణంగా డిజిటల్ సేవలు, శిక్షణ కార్యక్రమాలు కూడా ప్రోత్సహిస్తోంది.

### ఫైన్ ఎసర్స్ హైదరాబాద్‌లో ప్రత్యేక పెట్టుబడి అవకాశం

### 5 స్టార్ బ్రాండెడ్ రిసార్ట్‌లో అధిక లాభాల అవకాశాలు

హైదరాబాద్‌లోని నవోటెల్ & హెచ్.ఐ.సి.సి. కాంప్లెక్స్‌లో ఫైన్ ఎసర్స్ ప్రత్యేక పెట్టుబడిదారుల సమావేశాన్ని నిర్వహించింది. భారతదేశంలోని గోవా, ఉదయపూర్, జైపూర్, జవాయి, పుష్కర్, కూర్గ్, సకలేశ్‌పూర్ వంటి ప్రముఖ టూర్ ప్రాంతాల్లో 5 స్టార్ బ్రాండెడ్ రిసార్ట్‌లలో అధిక లాభాల అవకాశాలను పరిశీలించే ఈ కార్యక్రమం పెట్టుబడిదారులకు సురక్షిత, లాభదాయక మోడళ్లను అందిస్తోంది.

ఫైన్ ఎసర్స్ వ్యవస్థాపకుడు దినేష్ యాదవ్ మాట్లాడుతూ, బ్రాండెడ్ లగ్జరీ రిసార్ట్‌లో సేల్ లీజ్‌బ్యాక్ మోడల్ ద్వారా పెట్టుబడిదారులకు నిర్ధారిత రాబడులు, ఆస్తుల భద్రతతో పాటు దీర్ఘకాలిక విలువ పెరుగుదల లభిస్తుందని అన్నారు. ఈ సమావేశం హాస్పిటాలిటీ రంగంలో రియల్ ఎస్టేట్ పెట్టుబడుల కొత్త దారులను చూపిస్తూ, ఫైన్ ఎసర్స్ భవిష్యత్ పెట్టుబడులలో అగ్రగామిగా నిలబడింది.

### వెల్‌స్పన్ కొత్త ప్రచారం: నాణ్యతపై దృష్టి పెడుతుంది

### వీడియా బాలన్ తో నాణ్యతతో ఫార్మ్ పుంటుందని చూపిస్తోంద



వెల్‌స్పన్ లివింగ్ కంపెనీ కొత్త ప్రచారం 'క్వాలిటీ ఫార్మ్ పదతా హై' ప్రారంభించింది. ఈ ప్రచారంలో ప్రముఖ నటి వీడియా బాలన్ హాస్యభరితమైన, భయంకరమైన తాత్కాలిక పాత్రలో కనిపిస్తూ నాణ్యత ఉన్న గృహ వస్త్రాల ప్రాధాన్యతను హాస్యంతో పాటు స్పష్టంగా ఉదహరించి చూపిస్తున్నారు. ఈ ప్రచారం ద్వారా, తక్కువ ధర గల, గుర్తింపు లేని వస్త్రాలకి స్థానంలో మంచి నాణ్యత గల వస్త్రాలను ఎంచుకోవడం ఎంత ముఖ్యమో తెలియజేయడం లక్ష్యం.ప్రచారాన్ని నెట్‌వర్క్ రూపొందించింది. ఈ ప్రచారం టీవీ, డిజిటల్, ప్రింట్ మరియు సోషల్ మీడియాలో ప్రసారం అవుతుంది. వెల్‌స్పన్ అధినేత దిపాలి గోయెంకా ప్రకారం, నాణ్యతే ఇంటిని తగినంత చేస్తూ, సంతోషంగా ఉంచుతుంది. వీడియా బాలన్ ఈ సందేశాన్ని నిజితంగా, హాస్యంతో పాటు నిజమైన భావాలతో ప్రేక్షకులకు చేరువ చేస్తున్నారు.

### మహీంద్రా బలపరిచింది కర్ణాటకలో కొత్త డీలర్

### బెంగళూరులో మహీంద్రా ట్రక్కుల కొత్త 3ఎస్ డీలర్ ప్రారంభం



మహీంద్రా ట్రక్ అండ్ బస్ బిజినెస్ కర్ణాటకలో తన ప్రాతినిధ్యం బలోపేతం చేసుకుని, బెంగళూరులో కొత్త 3ఎస్ డీలర్షిప్ ప్రారంభించింది. నాన్నార్ మోటర్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే డీలర్ 34,000 చదరపు అడుగుల సౌకర్యంతో 9 వాహన సేవా బేస్‌లతో పనిచేస్తుంది. ఈ డీలర్షిప్ హెవీ, ఇంటర్మీడియట్, లైట్ కమర్షియల్ వాహనాలు మరియు బస్సుల సేల్స్, సర్వీస్, స్పేర్ పార్ట్స్ అందజేస్తుంది.మహీంద్రా ప్రస్తుతం భారతదేశంలో 185 డీలర్లు, 597 ఆథరైజ్డ్ వర్క్‌షాప్, 2000కు స్పేర్ రిటైలర్లు, 200కు మొబైల్ సర్వీస్ వ్యాన్లు కలిగి ఉంది. వినియోగదారులకు 24%x7 మల్టీలింగువల్ హెల్ప్‌లైన్ అందించడం ద్వారా కూడా అత్యుత్తమ సేవలను అందిస్తున్నది. సంస్థ %ఊ%31 నాటికి 10-12% మార్కెట్ షేర్ సాధించేందుకు లక్ష్యంగా పెట్టుబడి.

## టారిఫ్‌ల ముందు మార్కెట్లు ఢమాల్..

ముంబయి: ట్రంప్ టారిఫ్‌ల డెడ్‌లైన్‌కు ముందు దేశీయ మార్కెట్లు భారీగా పతనమయ్యాయి. మరికొద్ది గంటల్లో భారత్‌పై అదనపు సుంకాలు అమల్లోకి రానుండటం, అంతర్జాతీయ మార్కెట్ల ప్రతికూల సంకేతాలతో సూచీలు మంగళవారం కుప్పకూలాయి. నేటి ట్రేడింగ్‌లో సెన్సెక్స్ ఏకంగా 850 పాయింట్లకు దిగజారగా.. నిఫ్టీ 24,700 స్థాయికి పడిపోయింది.

టారిఫ్ ఆందోళనలతో ఉదయం నుంచే సూచీలు ఒత్తిడికి గురయ్యాయి. 81,377.39 పాయింట్ల వద్ద ట్రేడింగ్‌ను మొదలుపెట్టిన సెన్సెక్స్ ఆద్యంతం నష్టాల్లోనే సాగింది. ఒక దశలో 80,685.98 వద్ద ఇంట్రాడే కనిష్ఠానికి పడిపోయిన సూచీ.. మార్కెట్ ముగిసే సమయానికి 849.37 పాయింట్లు దిగజారి 80,786.54 వద్ద స్థిరపడింది. అటు నిఫ్టీ 255.70 పాయింట్లు కోల్పోయి 24,712.05 వద్ద ముగిసింది.

రేపటి నుంచే అదనపు సుంకాలు.. భారత్‌కు



మార్కెట్ల పతనానికి కారణాలివే..

నోటిఫికేషన్ జారీచేసిన అమెరికా

నిఫ్టీలో శ్రీరామ్ ఫైనాన్స్, సన్ ఫార్మా, టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్, ట్రెంట్ షేర్లు భారీగా నష్టపోయాయి. ఐషర్ మోటార్స్, మారుతీ సుజుకీ, హిందుస్థాన్ యునిలివర్, నెస్లే ఇండియా, ఐటీసీ షేర్లు రాణించాయి. రంగాల వారీగా చూస్తే.. ఎఫ్ఎంసీజీ మినహా అన్ని రంగాల సూచీలు పతనమయ్యాయి. లోహ, బ్యాంకింగ్, ఫార్మా, టెలికాం సూచీలు 1-2శాతం మేర కుంగాయి.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ =విధించిన అదనపు టారిఫ్‌లు ఆగస్టు 27 నుంచి అమల్లోకి రానున్నాయి. ఇందుకు సంబంధించి ఇప్పటికే అగ్రరాజ్యం నోటీసులు జారీ చేసింది. దీంతో టారిఫ్ ప్రభావం ఉండే రంగాల్లో ఆందోళన నెలకొంది. ఫెడ్ గవర్నర్‌ను ట్రంప్ తొలగించడంతో అమెరికా మార్కెట్లు పతనమయ్యాయి. అటు ఆసియా-పసిఫిక్ మార్కెట్లు కూడా నష్టాల్లో ట్రేడ్ అయ్యాయి. ఈ ప్రభావం దేశీయ మార్కెట్లపైనా పడింది.=సోమవారం నాటి ట్రేడింగ్‌లో విదేశీ సంస్థాగత మదుపర్లు రూ.2,466.24 కోట్ల విలువైన ఈక్విటీలను విక్రయించారు. ఇది మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది.అమెరికా టారిఫ్ ఆందోళనల నేపథ్యంలో రూపాయి విలువ పతనమైంది. నేటి ట్రేడింగ్‌లో 13 పైసలు క్షీణించి 87.69 వద్ద స్థిరపడింది.

## ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థ కోసం బాదం తినండి

### ఆల్మండ్‌లు ప్రీబయోటిక్‌లుగా పనిచేస్తూ పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి

తాజాగా విడుదలైన రెండు ప్రధాన పరిశోధనల ప్రకారం, రోజూ ఆల్మండ్‌లు తినడం వల్ల ఆరోగ్యకరమైన పేగు జీవాణు వ్యవస్థ (గట్ మైక్రోబయోమ్) మద్దతు లభిస్తుంది. ఆల్మండ్‌లు ప్రీబయోటిక్‌లా పనిచేస్తూ, లాభదాయకమైన జీవాణుల వృద్ధిని ప్రోత్సహిస్తాయి. వీటిలోని ఫైబర్, పాలిఫినాల్స్, మరియు ఒలిగోశాకరైడ్స్ లాంటి పోషకాలు ప్రీబయోటిక్ ప్రభావాన్ని కలిగించడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయి. ఇవి బ్యూటిరేట్ వంటి షార్ట్-చెయిన్ ఫ్యాటీ యాసిడ్ల ఉత్పత్తిని పెంచుతూ, పేగుల ఉబ్బసం తగ్గించడంలో మరియు మెటబాలిక్ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి.

రెండవ అధ్యయనం ఆల్మండ్‌ల ప్రభావం గట్-హార్ట్ యాక్సిస్ పై దృష్టి సారించింది. ఇది పేగు



ఆరోగ్యాన్ని గుండె ఆరోగ్యంతో కలిపే కొత్త పరిశోధనా మార్గం. ఈ అధ్యయనం ఆల్మండ్‌లు %ఊ%-కొలెస్ట్రాల్ తగ్గింపుతో పాటు రక్తపోటును తగ్గించగలవని వెల్లడించింది. ఆల్మండ్‌ల వలన పెరిగే బ్యూటిరేట్ ఉత్పత్తి శరీరంలో వాపును తగ్గించడంలో సహాయపడుతుంది. దీనివల్ల గుండెకు రక్షణ కలుగుతుంది. ఆల్మండ్‌ల గట్ మైక్రోబయోమ్‌ను సక్రమంగా నియంత్రించి, పాజిటివ్ బ్యాక్టీరియా పెరుగుదలకి తోడ్పడతాయి.

పోషక నిపుణులు మరియు వైద్య నిపుణులు ఆల్మండ్‌ల ప్రాముఖ్యతను పేర్కొంటూ, ఇవి పేగు, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, వాపును తగ్గించడంలో మరియు మెటబాలిక్ పరిణీతను మెరుగుపరచడంలో కీలకంగా ఉండవచ్చని తెలిపారు. ఆల్మండ్‌లు ఇప్పటికే ప్రోటీన్, ఫైబర్, విటమిన్ %ఊ%, మెగ్నీషియం, పొటాషియం లాంటి అనేక పోషకాలు కలిగి ఉంది. ఆరోగ్యకరమైన స్నాక్‌గా వినియోగించవచ్చు. రాబోయే రోజుల్లో ఇంకా విస్తృత పరిశోధనలు జరగాల్సిన అవసరం ఉన్నప్పటికీ, ప్రస్తుత పరిశోధనలు ఆల్మండ్‌లు మన ఆరోగ్యానికి ముఖ్యమైన భాగస్వామ్యతను సూచిస్తున్నాయి.

## టీసీఎస్ సహకారంతో ఐసిఐసిఐ లొంబార్డ్‌కు క్లౌడ్ డిజాస్టర్ రికవరీ

### ఆటోమేటెడ్ డిజాస్టర్ రికవరీతో బీమా సేవలకు నిరవధిక మద్దతు

టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) సహకారంతో, ఐసిఐసిఐ లొంబార్డ్ బీమా సంస్థ తాజాగా అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఎడబ్ల్యూఎస్) క్లౌడ్ పై పూర్తిగా ఆటోమేటెడ్ మల్టీ-రీజన్ డిజాస్టర్ రికవరీ వ్యవస్థను విజయవంతంగా అమలు చేసింది. ఇది భారతదేశంలోని బీమా రంగంలో ప్రథమంగా ఇంతటా మల్టీ-జియోగ్రాఫిక్ రెసిలియన్స్ ప్రవర్తించే ఉదాహరణగా నిలబెట్టింది. క్లౌడ్ నేటివ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్-అజ్-కోడ్ ఆధారిత ఆటోమేషన్ ద్వారా వ్యాపార కొనసాగింపును నిర్వారించే ఈ పరిష్కారం, అత్యల్ప డౌన్‌టైమ్‌తో కీలక సిస్టమ్స్‌ను ఫెయిలోవర్ చేయగలదు.ఐసిఐసిఐ లొంబార్డ్ టెక్నాలజీ అధికారి గిరీష్ నాయక్ ప్రకారం, ఈ ఆటోమేటెడ్ వ్యవస్థ సంస్థకు అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన సేవల పునరుద్ధరణకు వీలుగా మారింది. టీసీఎస్ ఇన్సూరెన్స్ రంగంలో ఉన్న విస్తృత అనుభవంతో ఈ పరిష్కారాన్ని రూపొందించింది. సర్వర్‌లెస్ ఆర్కిటెక్చర్ ఆధారంగా రూపొందించిన ఈ వ్యవస్థ, భారీ స్థాయిలో ఆర్కెస్ట్రేషన్‌ను మద్దతిస్తుందితో పాటు, రికవరీ సమయాన్ని తగ్గించి, ఆపరేషనల్ రెసిలియన్స్‌ను మెరుగుపరచుతుంది.టీసీఎస్ అధ్యక్షుడు ఉజ్వల్ మాథూర్ మాట్లాడుతూ, ఈ డిజిటల్ యుగంలో బిఎఫ్ఎస్ఐ రంగానికి అవసరమైన "నెక్స్ట్ జెనరేషన్ రెసిలియన్స్" సాధించడంలో ఇది కీలక అడుగుగా మారిందని తెలిపారు. 2006 నుండి ఐసిఐసిఐ లొంబార్డ్‌కు స్ట్రాటజిక్ ఐటీ భాగస్వామిగా ఉన్న టీసీఎస్, 2021లో సంస్థ డేటా సెంటర్‌ను పబ్లిక్ క్లౌడ్‌కు విజయవంతంగా మైగ్రేట్ చేసింది. ప్రస్తుత ప్రాజెక్ట్ ఓరియన్ట్, టీసీఎస్ బ్యాంకెంఎస్‌ఓతీమా వ్యవస్థను అమలు చేస్తూ సంస్థ డిజిటల్ మార్పు దిశగా అడుగులు వేస్తోంది.

## దుబాయ్ 2025-26: ప్రపంచ క్రీడా పర్యటనకు శిఖరగిరి

### ఆసియా కప్ నుండి ఉక్కిరిబిక్కిరి వేయించే దూన్ బగ్గీస్ వరకు

ప్రపంచ క్రీడా కేంద్రంగా దుబాయ్ అభివృద్ధి చెందుతోంది, 2025 సెప్టెంబర్ నుండి 2026 మార్చి వరకు దుబాయ్ తన అంతర్జాతీయ స్థాయి క్రీడా ప్రాముఖ్యతను మరింతగా విస్తరింపజేతోంది. ఆసియా కప్ క్రికెట్, రగ్బీ వరల్డ్ కప్ ఫైనల్ క్వాలిఫికేషన్, దుబాయ్ బాస్కెట్‌బాల్ యూరోలీగ్ అరంగ్రేటం, బేస్‌బాల్ యునైటెడ్ ప్రారంభ సీజన్ వంటి భారీ టోర్నీలతో పాటు, డీపీ వరల్డ్ టూర్, ప్రీమియర్ పాడెల్ టోర్నమెంట్, డిస్ట్రిక్ట్ ఛాంపియన్‌షిప్ లాంటి ఈవెంట్లు నగరాన్ని స్పోర్ట్స్ టూరిజం మెప్పు గల గమ్యస్థలంగా మార్చాయి. ఈ సీజన్ ముగింపు ఘట్టంగా 2026 మార్చిలో జరుగనున్న 30వ దుబాయ్ వరల్డ్ కప్ హార్స్ రేస్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ప్రొఫెషనల్ క్రీడలతో పాటు సామాజికంగా పాల్గొనే ఈవెంట్లు కూడా ప్రధానంగా ఉన్నాయి. దుబాయ్ ఫిట్నెస్ చాలెంజ్, టి100 ట్రయాథ్లాన్, లీనర్ బై టూర్ డి ఫ్రాన్స్ సైక్లింగ్, దుబాయ్ మారథాన్, స్పిన్నీస్ సైక్లింగ్ ఛాలెంజ్ వంటి ఈవెంట్లు ప్రజలను ఆరోగ్యకరమైన జీవన శైలిని అనుసరించేందుకు ప్రోత్సహిస్తున్నాయి. వీటితో పాటు, దుబాయ్ రైడ్, దుబాయ్ రన్, హట్టా డ్యామ్‌లో స్టాండ్-అప్ ప్యాడిల్ వంటి వినూత్న కార్యక్రమాలు పాల్గొనేవారికి నూతన అనుభూతిని అందించనున్నాయి.



క్రీడల వెలుపల, సందర్శకుల కోసం విస్తృత ఆకర్షణలు అందుబాటులో ఉన్నాయి. మెస్సీ జీవితాన్ని ప్రతిబింబించే 'ది మెస్సీ ఎక్స్‌పీరియెన్స్', రియల్ మాడ్రిడ్ ప్రపంచ పార్క్, హట్టాలో మౌంటెన్ బైకింగ్, వాడీ బాషింగ్, కయాకింగ్ అనుభవాలు, డిజర్ట్ హార్స్ రైడింగ్, అద్భుతమైన గాల్ఫ్ %ఊ% మెటాల్ స్పోర్ట్స్ వేదికలున్నాయి అవి పర్యాటకులకు మామూలు టూర్ కాకుండా మిగిలిపోయే క్రీడా జ్ఞాపకాలు అందిస్తాయి. ఈవెంట్లు అవిర్భావం, అవగాహనతో పాటు సమగ్ర సదుపాయాల వృద్ధితో దుబాయ్ 2025%-%26 క్రీడా సీజన్ అనేది ప్రపంచంలోనే అత్యంత రసవత్తరమైనది కాబోతుంది.

## హైదరాబాద్‌లో ప్రొఫెషనల్స్‌కు మానవ బుద్ధే నమ్మకం ఆధారం

### ఏఐ అభివృద్ధి చెందినా నిర్ణయాల్లో మానవ బుద్ధే ప్రాముఖ్యం

హైదరాబాద్‌లోని 88% ప్రొఫెషనల్స్ మనిషి యొక్క అంతర్గత బుద్ధిని, పరిచయాన్ని %ఊ%x% కంటే మెరుగ్గా నమ్ముతున్నారు. లింక్డిన్ తాజా అధ్యయనం ప్రకారం, ఉద్యోగ స్థలాల్లో నిర్ణయాలు తీసుకునే వేగం పెరిగినప్పటికీ, 70% మంది తమ స్వంత నిర్ణయాలపైనే ఎక్కువగా ఆధారపడుతారు. 78% మంది %ఊ%x%ని డ్రాఫ్టింగ్, రాయడం వంటి పనులకు ఉపయోగిస్తున్నప్పటికీ, నిర్ణయాల విషయంలో మాత్రం మానవ సంప్రదింపులపై ఆధారపడుతున్నారు. ఈ దృక్కోణాన్ని బలోపేతం చేస్తూ, లింక్డిన్‌లో గత ఏడాది 30% అధికంగా కామెంట్లు నమోదయ్యాయి %-% ఇది సహచరుల మద్దతుపై పెరుగుతున్న నమ్మకాన్ని సూచిస్తుంది. ఏఐ నేర్చుకోవడం అవసరమని అంగీకరిస్తున్నా, చాలా మందికి అది రెండవ ఉద్యోగంలా అనిపిస్తోంది. 75% మంది ఏఐ నేర్చుకోవడం అవసరం అని భావించడంతో పాటు, 70% మంది తామే నేర్చుకోవాలో స్పష్టతలేని స్థితిలో ఉన్నారు. కంపెనీలు కూడా ఏఐ పరిజ్ఞానాన్ని ఉద్యోగుల పనితీరు అంచనాల్లో భాగంగా తీసుకుంటున్నాయి (64% ఎగ్జిక్యూటివ్‌లు అంగీకరించారు). అయినప్పటికీ, 75% మంది తమ రైజింగ్ పనిలో ఏఐ సహకారాన్ని ఆశాజనకంగా చూస్తున్నారు. ఆసక్తికరమైన విషయమేంటంటే, 78% మంది ఏఐ నేర్చుకోవడం సరదాగా మారిందంటూ ఉత్సాహంగా చెబుతున్నారు.

సంస్థాల ద్వారా అభివృద్ధి సాధ్యమని లింక్డిన్ నిపుణులు చెబుతున్నారు. మానవ సంబంధాలు, నెట్‌వర్కింగ్, సహచరుల మార్గదర్శనం ఇవన్నీ ఏఐ యుగంలోను ఉద్యోగ అభివృద్ధికి కీలకమైన మార్గాలు. అభ్యాసం అంగీకరించడం, నిపుణులను ఫాలో అవ్వడం, స్వయంగా నేర్చుకోవడం ఇవన్నీ ఉద్యోగిని ఆధునిక సాంకేతికతలో నిపుణుడిగా మారే దిశగా తోడ్పడతాయి. 'పని దినంలో ఏఐ' లాంటి ఈవెంట్లు కూడా ఏఐతో పనితీరును మెరుగుపరచేందుకు విశేష అవకాశాలుగా నిలుస్తున్నాయి.

## ఎఎంఎఫ్ఐ 30వ వార్షికోత్సవం: ఆర్థిక సాక్షరతకు కొత్త ఆరంభం

ఎఎంఎఫ్ఐ (భారతదేశంలో మ్యూచువల్ ఫండ్ సంఘం) 30వ స్థాపన దినోత్సవాన్ని ముంబైలో ఘనంగా జరుపుకుంది. ఈ కార్యక్రమానికి సెబీ చైర్మన్ తుహిన్ కాంత పాండే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మ్యూచువల్ ఫండ్ పరిశ్రమ అభివృద్ధిలో, పారదర్శకత, నమ్మకంతో పాటు ఆర్థిక సాక్షరత పెంపులో ఎఎంఎఫ్ఐ యొక్క ముఖ్య దశాబ్దాల ప్రయాణం స్మరించబడింది. "భారత్ నివేశ్ యువ పైంట్స్" పేరుతో నిర్వహించిన వ్యాసరచన పోటీకి దేశవ్యాప్తంగా 5 లక్షల విద్యార్థులు స్పందించగా, 80 మంది విజేతలుగా ఎంపికయ్యారు. విద్యార్థుల ఆర్థిక అవగాహనను ప్రోత్సహించడంలో ఇది కీలకంగా మారిందని అధికారులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంలో ఎఎంఎఫ్ఐ పలు ముఖ్యమైన కార్యక్రమాలను ప్రకటించింది. ఐఐఎంలు, విశ్వవిద్యాలయాలతో భాగస్వామ్యం, లక్ష మంది తపాలా సిబ్బందికి శిక్షణ ఇచ్చే ప్రయత్నం, "నివేశ్ కా సాహీ కదం", "భారత్ నివేశ్ రైల్ యాత్ర" వంటి కొత్త ప్రచార కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అంతేకాకుండా, "రిటైర్మెంట్ పై వైట్ పేపర్" విడుదల చేస్తూ, పింఛన్ పరిరక్షణ అవసరాన్ని హైలైట్ చేశారు.

### హెచ్‌సిఎల్‌టెక్, థాట్ మెషిన్ భాగస్వామ్యం ద్వారా బ్యాంకుల డిజిటల్ మార్పు

### బ్యాంకులకు ఏఐ ఆధారిత రూపాంతరం

హెచ్‌సిఎల్‌టెక్ మరియు థాట్ మెషిన్ గ్లోబల్ భాగస్వామ్యం ప్రకటించి బ్యాంకుల ఆధునీకరణను వేగవంతం చేస్తున్నారు. థాట్ మెషిన్ యొక్క ఖజానా ప్లాట్‌ఫామ్ ఆధారంగా బ్యాంకులు పాత వ్యవస్థల నుంచి క్లౌడ్ ఆధారిత, స్వయం నిర్వర్తిత ఆర్థిక సంస్థలుగా మారగలుగుతాయి. ఈ ప్లాట్‌ఫామ్ బ్యాంకుల కీలక ఆపరేషన్లను ఆటోమేట్ చేసి, వినియోగదారులకు వ్యక్తిగత సేవలను అందిస్తుంది.హెచ్‌సిఎల్‌టెక్ తన బ్యాంకింగ్ సాంకేతిక పరిజ్ఞానం, నియంత్రణలు, సంక్లిష్ట ఇంటిగ్రేషన్ అనుభవంతో ఖజానా-సర్టిఫైడ్ డెలివరీ బృందాలు మరియు గ్లోబల్ ఫిన్టెక్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా పూర్తి స్థాయి మార్పిడి సేవలు అందిస్తుంది. ఈ భాగస్వామ్యం బ్యాంకులకు అజైల్, భవిష్యత్తుకు సన్నద్ధమైన, ఏఐ ఆధారిత వ్యవస్థలను నిర్మించేందుకు సహాయపడుతుంది.

## కైనెటిక్ గ్రీన్, ఐఐఎఫ్ఎల్ సమస్తా తో ఎలక్ట్రిక్ వాహనాలు విస్తరణ

### ఎలక్ట్రిక్ వాహనాల కోసం కైనెటిక్ గ్రీన్, ఐఐఎఫ్ఎల్ సమస్తా మురా



కైనెటిక్ గ్రీన్ ఎనర్జీ అండ్ పవర్ సొల్యూషన్స్ కంపెనీ, దేశంలో ప్రముఖ ఎలక్ట్రిక్ రెండు మరియు మూడు చక్రాల వాహనాల తయారీదారు, ఐఐఎఫ్ఎల్ సమస్తా ఫైనాన్స్‌తో ఒక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యం ద్వారా పట్టణ, ఉప పట్టణ, గ్రామీణ మార్కెట్లలో ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలుకు సులభమైన మరియు పోటీదారుల ఫైనాన్సింగ్ సదుపాయాలు అందిస్తూ ఎలక్ట్రిక్ మొబిలిటీ విస్తరణకు దోహదం చేస్తుంది.ఈ కార్యక్రమం 2025 సెప్టెంబరులో ప్రారంభమవుతుంది. ఐఐఎఫ్ఎల్ సమస్తా 13 రాష్ట్రాలలో 370 శాఖల ద్వారా కైనెటిక్ గ్రీన్ వాహనాలకు రిటైల్ ఫైనాన్సింగ్ అందిస్తుంది. కైనెటిక్ గ్రీన్ 600కి పైగా డీలర్లతో, 1,50,000కి పైగా ఎలక్ట్రిక్ వాహనాలను విక్రయించి సుస్థిర మొబిలిటీ అభివృద్ధికి తోడ్పడుతోంది. ఈ భాగస్వామ్యం ద్వారా ప్రజలకు సులభంగా, ఆర్థికంగా ఎలక్ట్రిక్ వాహనాలను అందించి భారతదేశంలో పర్యావరణ పరిరక్షణకు తోడ్పడటమే లక్ష్యం.

## రాడో: శాశ్వత బహుమతుల కళను సెలబ్రేట్ చేస్తోంది

### రాడో తాజా ప్రచారం 'ద ట్రైమ్ ఇస్ నౌ' స్ఫూర్తిదాయకం



ఈ పండుగ సీజన్‌లో, రాడో తన తాజా ప్రచారంతో 'ద ట్రైమ్ ఇస్ నౌ' అనే సందేశాన్ని అందిస్తోంది. ఈ ప్రచారం మన జీవితంలోని ప్రస్తుత క్షణాలను జ్ఞాపకాలు చేసుకుని, ప్రేమను, కృతజ్ఞతను వ్యక్తం చేసేందుకు సరైన సమయం అని తెలియజేస్తోంది. ప్రముఖ నటులు హృతిక్ రోషన్, కత్రినా కైఫ్ ఈ ప్రచారానికి అద్భుతమైన బ్రాండ్ అంబాసిడర్లుగా నిలుస్తున్నారు. రాడో గడియారాలు కేవలం సమయాన్ని చూపించడమే కాక, శాశ్వతమైన విలువను కలిగిన సంపదలా ఉంటాయి.హృతిక్ రోషన్ ధరించిన క్యాప్టెన్ కుక్ హై-టెక్ సెరామిక్ క్రోనోగ్రాఫ్ స్పోర్ట్స్, సొగసైన రూపాన్ని కలిగి ఉంది. కత్రినా కైఫ్ ధరించిన సెంట్రిక్స్ డైమండ్స్ అందం, శోభను ప్రతిబింబిస్తుంది. రాడో సీఈఓ అడ్రియన్ బోస్షార్డ్ ప్రకారం, ఈ ప్రచారం జీవనంలో ప్రత్యేక క్షణాలను గుర్తు చేసుకోవడానికి ఒక ఆహ్వానం. నిజమైన విలువ తాత్కాలికం కాదు, అది జీవించాలి అనే సందేశం ఇది.

## అద్భుత ఫీచర్లు తో వివో టి 4 ప్రో ఇండియాలో లాంచ్

### ఇండియాలో విభిన్న ఫీచర్లు, నిర్ధారణతో సహా వివో టి 4 ప్రో.




వివో ఇండియా ఈ రోజు టి 4 ప్రో 5%+% స్మార్ట్‌ఫోన్‌ను లాంచ్ చేసింది. ఈ ఫోన్ అత్యుత్తమ ఫోటోగ్రఫీ, వీడియో రికార్డింగ్, మరియు టాప్-నాచ్ డ్యూరబిలిటీతో రూపొందించబడింది. 3%ఊ% పెరిస్కోప్ జూమ్, 10ఎక్స్ టెలిఫోటో పోర్ట్రైట్, 4 కె వీడియో రికార్డింగ్ వంటి ఫీచర్లను కలిగి ఉన్న ఈ ఫోన్, ఐపీ68 మరియు ఐపీ69 వాటర్ అండ్ డస్ట్ రేటింగ్‌తో రూపొందించబడింది, దీని వల్ల మంచు, మబ్బులు, లేదా కురిసే వర్షాల వల్ల అద్భుతంగా ప్రతిఘటిస్తుంది.టి 4 ప్రో 6500ఎమ్ఏహెచ్ బ్యాటరీతో 90వాట్ ఫ్లాష్ ఛార్జింగ్‌ను మద్దతు ఇవ్వగా, స్నాప్‌డ్రాగన్ 7 జెన్ 4 ప్రాసెసర్ మరియు 12జిబి ర్యామ్ తో అద్భుతమైన ప్రదర్శనను అందిస్తుంది. 6.77 అంగుళాల కర్వ్‌డ్ క్వాడ్ డిస్ప్లే, 5000 నిట్స్ బ్రైట్నెస్, మరియు 120హెర్ట్జ్ రిఫ్రెష్ రేట్‌తో చూడటానికి అద్భుతమైన అనుభవాన్ని కలిగిస్తుంది.స్మార్ట్ ఫీచర్లలో గూగుల్ జెమిని సహాయం, ఏఐ కాల్ అసిస్టెంట్, ఏఐ ఫోటో ఎడిట్, మరియు ఆఫ్‌లైన్ అనువాదాల కోసం మేజిక్ ఆప్షన్లు అందించబడతాయి. ఈ ఫోన్ వాడుకలో ఉన్నతమైన ప్రదర్శన, డ్యూరబిలిటీ, మరియు డిజైన్‌తో సమగ్రంగా ఒక ప్రీమియం అనుభవాన్ని అందిస్తుంది.

### పండుగ ఉత్సాహాన్ని ఆవిష్కరిస్తుంది

## బజాజ్ పల్సర్ హ్యాట్రిక్ ఆఫర్ పవర్స్ పై పండుగ వేడుకలు

పూణే, ఆగస్టు 26, 2025 %-%ప్రపంచంలోని అత్యంత విలువైన ద్విచక్ర వాహన సంస్థ బజాజ్ ఆటో లిమిటెడ్, మహారాష్ట్ర, గుజరాత్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా, పశ్చిమ బెంగాల్, ఈశాన్య మరియు ఉత్తరప్రదేశ్‌లను కలుపుతూ తన హ్యాట్రిక్ ఆఫర్‌ను ఈరోజు మార్కెట్లలో అమలు చేస్తున్నట్లు ప్రకటించింది.




పరిమిత కాల వేడుక డొరవగా రూపొందించబడిన హ్యాట్రిక్ ఆఫర్, పల్సర్ శ్రేణిపై ప్రత్యేక ధరలు, నగదు ప్రయోజనాలు మరియు విలువ కలయిక యొక్క ట్రిపుల్ ప్రయోజనాన్ని రైడర్‌లకు అందిస్తుంది.హ్యాట్రిక్ ఆఫర్ కస్టమర్లకు ₹10,000 విలువైన ప్రయోజనాలను అందిస్తుంది. దీనికి మూడు దశలు ఉన్నాయి - మొదటిది, క్యాష్‌బ్యాక్ ఆఫర్‌తో రెండవది, బీమా పొదుపులతో మరియు మూడవది, ప్రాసెసింగ్ రుసుము లేదు.

**సెలబ్రేషన్ మీట్స్ ఎక్స్‌ప్రెషన్:**పల్సర్ కొత్త ప్రచారం - "దునియా దేఖ్తీ హై తు దిఖా" -తో పాటు ఈ పండుగ ఆఫర్ వస్తోంది - ఇది భారతదేశ యువతకు వారి స్వానాన్ని సొంతం చేసుకోవడానికి మరియు వారి సాహసోపేత స్ఫూర్తిని ప్రదర్శించడానికి పిలుపునిస్తుంది. ఈ ప్రచారం రైడర్లను ప్రత్యేకంగా నిలబడమని కోరినట్లుగానే, పండుగ హ్యాట్రిక్ ఆఫర్ పల్సర్‌లో దీన్ని పొందడానికి వారికి మరిన్ని కారణాలను అందిస్తుంది.

**కీలక రాష్ట్రాలకు విస్తరించడం:**గుజరాత్‌లోని నవరాత్రి వేడుకల నుండి పశ్చిమ బెంగాల్‌లో దుర్గా పూజ ఉత్సాహం మరియు కర్ణాటక మరియు ఆంధ్రప్రదేశ్‌లలో దసరా ఉత్సాహం వరకు, కేరళలో ఓనం ఉత్సవాల వరకు, బజాజ్ పల్సర్ ప్రతి రైడర్ పనితీరు, గర్వం మరియు అదనపు విలువతో జరుపుకునేలా చేస్తుంది. ఈ ఆఫర్ దేశంలోని అన్ని పల్సర్ మోడళ్లను కవర్ చేస్తుంది మరియు పల్సర్‌ను ఇప్పటివరకు అందించబడిన అతిపెద్ద ఆఫర్‌లలో ఇది ఒకటి.

## సియాట్ సెక్యూరాడ్రైవ్ సర్క్యూలర్: 90% సస్టైనబుల్ టైర్ పరిచయం

### సియాట్ సర్క్యూలర్ టైర్ పర్యావరణ హితంగా, అధిక పనితీరు



ప్రముఖ భారతీయ టైర్ తయారీ సంస్థ సియాట్, భారతదేశంలోనే మొట్టమొదటి 90% సస్టైనబుల్ మెటీరియల్స్‌తో తయారైన ప్యాసింజర్ కార్ టైర్ అయిన సెక్యూరాడ్రైవ్ సర్క్యూలర్ ను ఆవిష్కరించింది. ముంబైలో జరిగిన ఈ ప్రారంభోత్సవంలో సియాట్ ఎండీ %ఊ% సీఈఓ, శ్రీ అర్ణబ్ బెనర్జీ మాట్లాడుతూ, ఈ టైర్ భారతదేశం గ్రీన్ మొబిలిటీ దిశగా చేస్తున్న ప్రయాణానికి మైలురాయిగా నిలుస్తుందని తెలిపారు. హలోజ్ %-ఊ%-% కేంద్రంలో అభివృద్ధి చేసిన ఈ టైర్లు 50% మరియు 90% బయో ఆధారిత పదార్థాలతో రెండు వేరియంట్లలో అందుబాటులోకి వస్తున్నాయి. ఇవి సంప్రదాయ రోడ్-టెస్టింగ్ పూర్తయిన తర్వాత మార్కెట్‌లో ప్రవేశించాయి. ఈ టైర్లు పర్యావరణపరమైన బాధ్యతతో పాటు అత్యుత్తమ పనితీరును కలిగి ఉండేలా రూపొందించబడ్డాయి. ఈ టైర్లు సెప్టెంబర్ 2025 నుండి దేశవ్యాప్తంగా ప్రీమియం డీలర్షిప్లలో లభిస్తాయి. 50% సస్టైనబుల్ వేరియంట్ ధర రూ. 12,999, మరియు 50% వేరియంట్ ధర రూ. 8,999గా నిర్ణయించారు.

## ఎపిరాక్ నాశిక్‌లో కొత్త ఉత్పత్తి కేంద్రానికి శంకుస్థాపన

### ఖనిజ పరిశ్రమకు మద్దతుగా నూతన కేంద్రాన్ని నిర్మిస్తోంది ఎపిరాక్

నాశిక్‌లోని 1,75,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఎపిరాక్ సంస్థ కొత్త ఉత్పత్తి మరియు పరిశోధనా కేంద్ర నిర్మాణానికి శంకుస్థాపన చేసింది. ఈ కేంద్రంలో భూగర్భ, ఉపరితల మైనింగ్ మరియు నిర్మాణ పరికరాల అభివృద్ధి, తయారీ జరుగుతుంది. ఉత్పత్తి, ప్రోటోటైప్ నిర్మాణాలు, పరిశోధన ప్రయోగశాలలు, కార్యాలయాలు, బాహ్య పరీక్ష మైదానం వంటి ఏర్పాట్లు ఉంటాయి. 2026 మూడవ త్రైమాసికంలో ఈ కేంద్రం ప్రారంభం కానుంది. ఈ కేంద్రం నేషనల్ మరియు అంతర్జాతీయ ఖాతాదారుల అవసరాలను తీర్చడంలో కీలకంగా మారుతుందని ఎపిరాక్ గ్లోబల్ అధ్యక్షుడు హెలెనా హెడ్బ్లాం తెలిపారు.ప్రస్తుతం నాశిక్‌లో 280 మంది ఉద్యోగులున్న ఎపిరాక్, ఈ కొత్త ప్లాంట్ ద్వారా మరో 200 మంది స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించనుంది. ఇప్పటికే హైదరాబాద్‌లో రాక్ డ్రిల్లింగ్ టూల్స్ తయారీ కేంద్రాన్ని విస్తరించిన సంస్థ, ఇన్నోవేషన్ సెంటర్‌ను కూడా ప్రారంభించింది.



మనల్ని మనం నమ్ముకున్నంత కాలం విజయం మన వెంటే ఉంటుంది, స్వశక్తిని మించిన ఆస్తి మరేది లేదు.
డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలాం



ఈర్ష్య, అసూయలు కంట్లో నలుసులాంటివి, వాటిని మనలోంచి తొలగించినపుడే నిర్మలమైన ప్రపంచాన్ని చూడగలం.
రూమి,పర్షియన్ కవి



ఎంత గొప్ప స్థానానికి చేరినా సరే విద్యార్థిగానే ఉండు. అది నిన్ను మరింత ఉన్నత స్థానానికి తీసుకెళుతుంది.
రతన్ టాటా

# ప్రపంచం మెచ్చేలా మేక్ ఇన్ ఇండియా

- ఏ రాష్ట్రానికి వెళ్లాలో అర్థం కాక ఇన్వెస్టర్లు అయోమయం అవ్వాలి
- ప్రతి రాష్ట్రం అవకాశాలను అందిపుచ్చుకోవడానికి కృషి చేయాలి
- మొబైల్ ఉత్పత్తి 2,700శాతం, రక్షణ రంగ ఉత్పత్తులు 200 శాతానికి పెరిగాయి
- దశాబ్ద కాలంలో భారత్‌లో ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి 500శాతానికి పెరిగాయి
- గుజరాత్‌లో రెండో రోజు పర్యటనలో ప్రధాని నరేంద్ర మోడీ
- మారుతి సుజుకీకి చెందిన తొలి ఎలక్ట్రిక్ వాహనం ఆవిష్కరణ




గుజరాత్‌: యావత్ ప్రపంచం మొత్తం ఇప్పుడు భారత్ వైపు చూస్తోందని, ఈ సమయంలో ఏ రాష్ట్రం వెనుకబడి ఉండకూడదని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ప్రతి రాష్ట్రం అవకాశాలను అందిపుచ్చుకోవడానికి కృషి చేయాలని సూచించారు. మన దేశానికి వచ్చే ఇన్వెస్టర్లు ఏ రాష్ట్రానికి వెళ్లాలో అర్థం కాక అయోమయం కావాలని అన్నారు. ఇందుకోసం అభివృద్ధి ఆధారిత, సుపరిపాలన విధానాలను రూపొందించేందుకు అన్ని రాష్ట్రాలు పోటీపడాలని కోరారు. గుజరాత్లో రెండో రోజు పర్యటిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ, స్వదేశీ మనకు లైఫ్ మంత్రమని అన్నారు. డబ్బులు ఎవరు పెట్టినా సరే పని మాత్రం భారతీయులతోనే జరగడమే స్వదేశీ మంత్రమని అన్నారు. గత దశాబ్ద కాలంలో భారత్లో ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి 500శాతానికి పెరిగిందని మోదీ అభినందించారు. ముఖ్యంగా మొబైల్ ఉత్పత్తి 2,700శాతం, రక్షణ రంగ ఉత్పత్తులు 200 శాతానికి పెరిగాయని గుర్తు చేశారు. మేకిన్ ఇండియాకు ఇదో గొప్పరోజని, ఇక్కడ తయారైన వాహనాలు వందలాది దేశాలకు ఎగమతి అవుతున్నాయని తెలిపారు.గ్రీన్ ఎనర్జీ రంగంలో ఆత్మనిర్భర్గా మారే దిశగా పెద్ద అడుగులు వేస్తూ, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈరోజు గుజరాత్లోని హన్సల్పూర్లో గ్రీన్ మొబిలిటీ చొరవలను ప్రారంభించారు. గణేశోత్సవ్ పండుగ ఉత్సాహం మధ్య, భారతదేశం యొక్క 'మేక్ ఇన్ ఇండియా' ప్రయాణంలో కొత్త అధ్యాయం జోడించబడుతోందని ప్రధానమంత్రి సభను ఉద్దేశించి ప్రసంగించారు. "మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ ది వరల్డ్" అనే ఉమ్మడి లక్ష్యం వైపు ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని ఆయన వ్యాఖ్యానించారు. భారతదేశంలో తయారయ్యే ఎలక్ట్రిక్ వాహనాలను నేటి నుండి 100 దేశాలకు ఎగుమతి చేస్తామని మోదీ హైలైట్ చేశారు. దేశంలో హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్ తయారీని ప్రారంభిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈరోజు భారతదేశం మరియు జపాన్ మధ్య స్నేహానికి కొత్త కోణాన్ని తెస్తుందని నొక్కి చెబుతూ, ప్రధానమంత్రి భారతదేశ పౌరులందరికీ, జపాన్కు మరియు సుజుకి మోటార్ కార్పొరేషన్కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.భారతదేశ విజయగాథకు బీజాలు 12-13 సంవత్సరాల క్రితం నాటబడ్డాయని గుర్తుచేసుకుంటూ, 2012లో, ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో, మారుతి సుజుకికి హన్సల్పూర్లో భూమిని కేటాయించారని మోదీ అన్నారు. ఆ సమయంలో కూడా ఆత్మనిర్భర్ భారత్ మరియు మేక్ ఇన్ ఇండియా అనే దార్శనికత ఉందని ఆయన నొక్కి చెప్పారు. ఆ తొలి ప్రయత్నాలు ఇప్పుడు దేశం యొక్క ప్రస్తుత తీర్మానాలను నెరవేర్చడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయని ఆయన వ్యాఖ్యానించారు.దివంగత ఒసాము సుజుకిని హృదయపూర్వకంగా స్మరిస్తూ, భారత ప్రభుత్వం ఆయనకు పద్మవిభూషణ్ను ప్రదానం చేసే గౌరవం దక్కిందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. మారుతి సుజుకి ఇండియా కోసం శ్రీ ఒసాము సుజుకి ఊహించిన దార్శనికత యొక్క విస్తృత విస్తరణను చూడటం తనకు సంతోషంగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు."భారతదేశం ప్రజాస్వామ్య బలాన్ని మరియు జనాభా ప్రయోజనాన్ని కలిగి ఉందిబీ భారతదేశంలో నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తి విస్తారంగా ఉంది, ఇది ప్రతి భాగస్వామికి గెలుపు-గెలుపు పరిస్థితిని సృష్టిస్తుంది" అని మోదీ నొక్కి చెప్పారు. సుజుకి జపాన్ భారతదేశంలో ఉత్పత్తి చేస్తోందని, ఇక్కడ ఉత్పత్తి చేయబడిన వాహనాలను జపాన్కు తిరిగి ఎగుమతి చేస్తున్నారని ఆయన ఎత్తి చూపారు. ఇది భారతదేశం-జపాన్ సంబంధాల బలాన్ని మాత్రమే కాకుండా భారతదేశంలో ప్రపంచ కంపెనీల పెరుగుతున్న నమ్మకాన్ని కూడా ప్రతిబింబిస్తుందని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. మారుతి సుజుకి వంటి కంపెనీలు మేక్ ఇన్ ఇండియాకు బ్రాండ్ అంబాసిడర్లుగా సమర్థవంతంగా మారాయని ఆయన పేర్కొన్నారు. వరుసగా నాలుగు సంవత్సరాలుగా మారుతి సుజుకి భారతదేశంలో అతిపెద్ద కార్ల ఎగుమతిదారుగా ఉందని గుర్తుచేస్తూ, నేటి నుండి ఈవీ ఎగుమతులు కూడా అదే స్థాయిలో ప్రారంభమవుతాయని ప్రధాన మంత్రి ప్రకటించారు. ప్రపంచవ్యాప్తంగా డజన్ల కొద్దీ దేశాలలో, నడిచే ఈవీలు గర్వంగా లేబుల్ను కలిగి ఉంటాయని ఆయన ధృవీకరించారు - భారతదేశంలో తయారు చేయబడినవి. పర్యావరణ వ్యవస్థలో అత్యంత కీలకమైన భాగం బ్యాటరీ అని నొక్కి చెబుతూ, కొన్ని సంవత్సరాల క్రితం వరకు, భారతదేశంలో బ్యాటరీలు పూర్తిగా దిగుమతి చేసుకునేవని ప్రధాన మంత్రి అన్నారీవీ తయారీని బలోపేతం చేయడానికి, భారతదేశం దేశీయ బ్యాటరీ ఉత్పత్తిని ప్రారంభించడం చాలా అవసరమని ఆయన అన్నారు. 2017లో, ఈ దార్శనికతతో టిడావిఎసజి బ్యాటరీ ప్లాంట్కు పునాది వేశామని శ్రీ మోదీ గుర్తు చేసుకున్నారు. కొత్త చొరవ కింద, మూడు జపనీస్ కంపెనీలు సంయుక్తంగా భారతదేశంలో మొదటిసారిగా బ్యాటరీ సెల్లను తయారు చేస్తాయని ఆయన ప్రకటించారు. బ్యాటరీ సెల్ ఎలక్ట్రోడ్లను భారతదేశంలోనే స్థానికంగా ఉత్పత్తి చేస్తామని ఆయన అన్నారు. ఈ స్థానికీకరణ భారతదేశం యొక్క స్వావలంబనకు శక్తినిస్తుందని ప్రధాన మంత్రి నొక్కి చెప్పారు. ఇది హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వాహన రంగం వృద్ధిని వేగవంతం చేస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ చారిత్రాత్మక ప్రారంభానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.కొన్ని సంవత్సరాల క్రితం వరకు, ఎలక్ట్రిక్ వాహనాలను కేవలం ప్రత్యామ్నాయ ఎంపికగా మాత్రమే చూసేవారని ప్రస్తావిస్తూ, ఎలక్ట్రిక్ వాహనాలు బహుళ సవాళ్లకు ఖచ్చితమైన పరిష్కారాలను అందిస్తాయని ప్రధానమంత్రి నొక్కి చెప్పారు. గత సంవత్సరం సింగపూర్ పర్యటన సందర్భంగా, పాత వాహనాలు మరియు అంబులెన్స్లను హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చాలని తాను ప్రతిపాదించానని ఆయన గుర్తు చేసుకున్నారు. ఈ సవాలును స్వీకరించి, కేవలం ఆరు నెలల్లోనే పనిచేసే ప్రోటోటైప్ను అభివృద్ధి చేసినందుకు మారుతి సుజుకిని మోదీ ప్రశంసించారు. హైబ్రిడ్ అంబులెన్స్ యొక్క ప్రోటోటైప్ను తాను వ్యక్తిగతంగా సమీక్షించానని మరియు ఈ హైబ్రిడ్ అంబులెన్స్లు సంపూర్ణంగా సరిపోతాయని




ఆయన అన్నారు. ఈ ?11,000 కోట్ల పథకం కింద, ఎలక్ట్రానిక్ వాహనాల కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించబడిందని ప్రధానమంత్రి గుర్తించారు. హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వాహనాలు కాలుష్యాన్ని తగ్గించడంలో సహాయపడతాయని మరియు పాత వాహనాలను మార్చడానికి ఆచరణీయమైన ఎంపికను అందిస్తాయని ఆయన హైలైట్ చేశారు."భారత్కు అద్భుతమైన ప్రజాస్వామ్య శక్తి ఉంది. ఇంకా మనకు భౌగోళిక పరిస్థితి అదనపు ప్రయోజనం. ముఖ్యంగా భారీ సంఖ్యలో నైపుణ్యం కలిగిన వర్క్ఫోర్స్ భారత్ సొంతం. ఫలితంగా పరస్పరం ప్రయోజనాలు కలుగుతాయి. జపాన్కు చెందిన సుజుకీ సంస్థ భారత్లో తయారీ చేస్తుంది. ఇక్కడ తయారీ చేసిన కార్లను జపాన్కు తిరిగి ఎగుమతి చేస్తున్నాం. ఇది కేవలం భారత్- జపాన్ మధ్య సంబంధాలను బలోపేతం చేయడమే కాకుండా ప్రపంచానికి భారత్పై ఉన్న నమ్మకాన్ని ప్రదర్శిస్తోంది. మారుతీ సుజుకీ లాంటి సంస్థలు మేకిన్ ఇండియాకు ప్రచారకర్తలు. ఇక్కడ రూపొందించిన ఎలక్ట్రిక్ వాహనాలు మేడిన్ ఇండియా అని రాసి అనేక దేశాలకు ఎగుమతి అవుతాయి."

**అనినరేంద్ర మోదీ, అన్నారు :** "గణేశ్ ఉత్సవ్ సందర్భంగా మేక్ ఇన్ ఇండియాలో సరికొత్త అధ్యాయం మొదలైంది. ఇవాళ్టి నుంచి దేశీయంగా రూపొందించిన విద్యుత్ వాహనాలు 100 దేశాలకు ఎగుమతి అవుతాయి. విద్యుత్ వాహనాల్లో బ్యాటరీ తయారీ ముఖ్యమైన అంశమని మనందరికీ తెలుసు. కొన్నేళ్ల క్రితం వరకు బ్యాటరీలను దిగుమతి చేసుకున్నాం. విద్యుత్ వాహనాల తయారీని బలోపేతం చేయడానికి భారత్లోని బ్యాటరీలను ఉత్పత్తి చేయాల్సిన అవసరం ఉంది. అందులో భాగంగానే 2017లో టీడీఎస్జీ బ్యాటరీ యూనిట్కు శంకుస్థాపన చేశాం. భారత్కు ప్రజాస్వామ్య శక్తితో పాటు జనాభా అనుకూలత ఉంది. అధిక సంఖ్యలో నైపుణ్యంతో కూడిన మానవవనరులు అందుబాటులో ఉన్నారు. భారత్లో పెట్టుబడి పెడితే భాగసామ్యం అయిన ప్రతిఒక్కరికీ లాభదాయకమే" అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

**మారుతి సుజుకీకి చెందిన తొలి ఎలక్ట్రిక్ వాహనం ఆవిష్కరణ :** అంతకుముందు మారుతి సుజుకీ సంస్థకు చెందిన తొలి ఎలక్ట్రిక్ వాహనం ఈ-విటారాను ప్రధాని నరేంద్ర మోదీ ఆవిష్కరించారు. సుజుకీ, తొషిబా, దెన్సో సంస్థలు సంయుక్తంగా నిర్మించిన లిథియం అయాన్ బ్యాటరీ తయారీ యూనిట్ను ప్రారంభించారు. అనంతరం హన్సల్పుర్లో ఉన్న మారుతి సుజుకీ కార్ల తయారీ యూనిట్లో మోదీ కలియతిరిగారు. ఈ-విటారాకు సంబంధించిన విశేషాలతో పాటు ప్లాంట్లో ఉపయోగిస్తున్న ఆధునిక సాంకేతికతను కంపెనీ ప్రతినిధులు మోదీకి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని వెంట గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర భాయ్ పటేల్తో పాటు మంత్రులు పాల్గొన్నారు. దేశీయంగా రూపొందించిన ఈ-విటారాను జపాన్ సహా 100కుపైగా దేశాలకు ఎగుమతి చేస్తామని మారుతి సుజుకీ కంపెనీ తెలిపింది. ఐరోపాలో జరిగిన ప్రదర్శనలో మారుతి సుజుకీ సంస్థ తొలిసారి ఈ-విటారాను ప్రపంచానికి పరిచయం చేసింది. ఈ-విటారా రెండు బ్యాటరీ వేరియంట్లతో మార్కెట్లోకి అందుబాటులోకి రానుంది.

# దేశీయ పర్యాటకం భారతదేశపు అతిపెద్ద బలం

## కేంద్ర సంస్కృతి, పర్యాటక శాఖ మంత్రి




న్యూఢిల్లీ : భారతదేశం భిన్నత్వంలో ఏకత్వంతో విభిన్న సంస్కృతులు, సంప్రదాయాలు, చరిత్రలు ఒకదానితో ఒకటి సహజీవనం చేస్తాయి. ఇక్కడ భౌగోళికం, జనాభా ప్రతి రాష్ట్రంతో మారుతుంది. అలాగే ప్రకృతి దాని అద్భుతమైన రూపాలన్నింటినీ చూపిస్తుంది. అందువల్ల భారతదేశం ఇటీవలి సంవత్సరాలలో అపూర్వమైన వృద్ధితో పర్యాటక కేంద్రంగా మారింది. న్యూఢిల్లీలో టివి9 నెట్వర్క్ ఐకానిక్ ట్రావెల్ అండ్ టూరిజం సమ్మిట్ 2025 జరిగింది. ఐకానిక్ అవార్డ్స్ 2025 ఇటీవలి సంవత్సరాలలో మన దేశ పర్యాటక రంగం సమృద్ధిగా వృద్ధిని గుర్తించింది. ఈ సమ్మిట్లో అనేక మంది ప్రముఖులు పాల్గొన్నారు.కేంద్ర సంస్కృతి, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ దేశీయ పర్యాటకాన్ని భారతదేశపు అతిపెద్ద బలం అని అభివర్ణించారు. టీవీ9 నెట్వర్క్ ట్రావెల్ అండ్ టూరిజం సమ్మిట్లో దుబాయ్, సింగపూర్, థాయిలాండ్ వంటి గమ్యస్థానాలు అంతర్జాతీయ పర్యాటకులను చాలా మందిని ఆకర్షిస్తాయని, అయితే వాటి దేశీయ స్థావరం భారతదేశంతో పోలిస్తే పెద్దగా లేదని షెకావత్ అన్నారు. అనేక మంది ప్రముఖ వ్యక్తులు ఈ శిఖరాగ్ర సమావేశానికి హాజరయ్యారు.ఈ సంవత్సరం భారతదేశానికి వచ్చే పర్యాటకుల సంఖ్య 2 కోట్లను దాటిందని, అయితే మన భారీ దేశీయ పర్యాటక మార్కెట్ మమ్మల్ని విభిన్నంగా చేస్తుందని షెకావత్ అన్నారు. ఇటీవల జరిగిన కుంభమేళా మొత్తం గణాంకాలను కలిపితే ఈ సంఖ్య 300 కోట్లు దాటి ఉండేదని ఆయన అన్నారు. భారతీయ పర్యాటకులు మన ప్రాంతంలో అభివృద్ధికి చోదకులే అని షెకావత్ అన్నారు.దేశ భవిష్యత్ వృద్ధికి పర్యాటక రంగం అతిపెద్ద శక్తి:భారతదేశ భవిష్యత్ వృద్ధికి పర్యాటక రంగం అతిపెద్ద చోదక శక్తిగా ఉంటుందని, 25 మిలియన్ల ఉద్యోగాలను సృష్టిస్తుందని నీతి ఆయోగ్ మాజీ సిఈఓ, జి-20 షెర్పా అమితాబ్ కాంత్ అన్నారు. ఈ సమ్మిట్ 2025లో అమితాబ్ కాంత్ మాట్లాడుతూ, ప్రయాణం, పర్యాటకం, సృజనాత్మకతలో రాణించకుండా భారతదేశం వేగవంతమైన వృద్ధిని సాధించలేమని ఆయన నొక్కి చెప్పారు. అలాగే, 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్లను దాటాలనే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లక్ష్యాన్ని చేరుకోవడంలో పర్యాటక రంగం పాత్రను ఆయన హైలైట్ చేశారు.ప్రముఖుల ప్యానెల్ చర్చతో సమ్మిట్ :టీవీ9 నెట్వర్క్ ట్రావెల్ అండ్ టూరిజం సమ్మిట్ ప్రముఖుల ప్యానెల్ చర్చతో ప్రారంభమైంది. వీరిలో ఎంఎస్ ఎంఈ బిజినెస్ ఫోరం ఇండియా డెవలప్మెంట్ డైరెక్టర్ రవి నందన్ సిన్హా, విఎఫ్ ఎస్ గ్లోబల్లో యుమ్మీ తల్వార్ ఆపరేషన్స్, ఇండిగో సేల్స్ హెడ్ అన్షుల్ సేథి, అమిటీ యూనివర్సిటీలో ప్రొఫెసర్, డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ హాస్పిటాలిటీ అండ్ టూరిజం డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ మనోహర్ సజ్నాని, చలక గజబాహు, గ్లోబల్ హెడ్ ఆఫ్ ట్రావెల్ అండ్ ఎక్స్పీన్స్ రాజ్దేవ్ భట్టాచార్య ఉన్నారు.మరోవైపు భారతదేశంలోని ఆధ్యాత్మిక, సాంస్కృతిక, సహజ అద్భుతాలపై జరిగిన చర్చలో ముగ్ధా సిన్హా, నిహారిక రాయ్ ఐఏఎస్, కేశవ్ మురారి దాస్, శివరాజ్ సింగ్, శ్రీజీ హుజూర్ డాక్టర్ లక్ష్యరాజ్ సింగ్ మేవార్ ప్యానెలిస్టులుగా పాల్గొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, టూరిజంపై ఒక సెషన్ జరిగింది. దీనిలో ప్యానెలిస్టులు సందీప్ ద్వివేది, కార్తీక్ శర్మ, రాజేష్ మాగోవ్, హరీష్ ఖత్రి, విశేష్ జోల్, జ్యోతి మాయల్, శక్తిమ్ దాస్ ఏఐ, డేటా అనలిటిక్స్, టెక్నాలజీలో అభివృద్ధి ప్రయాణ అనుభవంలోని ప్రతి అంశాన్ని ఎలా పునర్నిర్మిస్తున్నాయో చర్చించారు.

# ఇండియా' కూటమిలో లేని వాళ్లూ మద్దతు ఇస్తామంటున్నారు

- విపక్ష కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి బి.సుదర్శన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- అమిత్‌షా కామెంట్‌పై చర్చను సాగదీయదల్చుకోలేదని వెల్లడి



న్యూఢిల్లీ : ఇండియా కూటమిలో లేని వ్యక్తులూ తనకు మద్దతిచ్చేందుకు ముందుకొస్తున్నారని, వాళ్లందరికీ కృతజ్ఞుడిగా ఉంటానని విపక్షం తరఫు ఉపరాష్ట్రపతి అభ్యర్థి, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి అన్నారు. యోగ్యత, విలువల ప్రాతిపదికన పార్టీలకు అతీతంగా తన అభ్యర్థిత్వానికి మద్దతు ఇవ్వాలని పార్లమెంటు ఉభయ సభల ఎంపీలను ఆయన కోరారు. దేశంలోని విపక్ష కూటమి ప్రగాఢ విశ్వాసంతో తనకు ఈ గొప్ప అవకాశాన్ని ఇచ్చిందన్నారు.అయితే అఖిలేశ్ యాదవ్ సహకారం లేకుండా ఈ ఛాన్స్ వచ్చేదే కాదని బి.సుదర్శన్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఉత్తర్ప్రదేశ్లోని లఖ్నవూలో ఉన్న సమాజ్వాదీ పార్టీ ప్రధాన కార్యాలయంలో అఖిలేశ్, కాంగ్రెస్ నేతలతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇండియా కూటమిలో లేని వ్యక్తులూ తనకు మద్దతిచ్చేందుకు సిద్ధంగా ఉన్నారన్న బి.సుదర్శన్ రెడ్డి, వారి పేర్లను వెల్లడించలేదు. ఇటీవలే తాను దిల్లీలో ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ను, చెన్నైలో తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ను కలిసినట్లు తెలిపారు.

**అమిత్షా కామెంట్పై ఏం చెప్పాలో ఇప్పటికే చెప్పాను!**

తాను మావోయిజానికి మద్దతు తెలిపానంటూ కేంద్ర హోంమంత్రి అమిత్షా చేసిన ఆరోపణపై చర్చను పెంచాలనే ఆలోచన లేదని బి. సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. తనపై దుష్ప్రచారం చేసేందుకు అధికార పక్షం వాళ్లు యత్నిస్తున్నారన్నారు. అమిత్షా కామెంట్పై ఏం చెప్పాలో ఇప్పటికే చెప్పానని, తన స్పందన ఈ రోజు అన్ని పత్రికల్లో ప్రచురితం కూడా అయిందని ఆయన గుర్తుచేశారు. దానిపైనే ఇంకేదో చెప్పి చర్చను సాగదీయాలని తాను భావించడం లేదన్నారు.ఉప రాష్ట్రపతి పదవికి రాజకీయాలతో సంబంధం లేదని, అందుకే తాను రాజకీయ అంశాలపై మాట్లాడదల్చుకోలేదని బి. సుదర్శన్ రెడ్డి తేల్చిచెప్పారు. గతంలో ఉప రాష్ట్రపతి పదవిని చేపట్టిన మహనుభావుల్లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, డాక్టర్ జాకిర్ హుసేన్, డాక్టర్ కేఆర్ నారాయణన్, హమీద్ అన్సారీ ఉన్నారని తెలిపారు. అలాంటి మహా మనుషులు అలంకరించిన గొప్ప పదవి కోసం పోటీపడే అవకాశాన్ని తనకు ఇచ్చినందుకు విపక్ష పార్టీలకు కృతజ్ఞుడిగా ఉంటానన్నారు.

**నేను దక్షిణ భారతీయుడిని- హిందీలో ప్రసంగించడం నేర్చుకోలేదు!**

ఇప్పటికే చాలామంది ఎంపీలతో మాట్లాడానని బి. సుదర్శన్ రెడ్డి చెప్పారు. ఉత్తర్ప్రదేశ్ రాష్ట్ర ఎంపీల మద్దతును కోరేందుకే లఖ్నవూకు వచ్చానన్నారు. తనకు ఉప రాష్ట్రపతి పదవి లభిస్తే రాజ్యాంగ విలువల ప్రకారం బాధ్యతాయుతంగా నడుచుకుంటానని ఆయన పేర్కొన్నారు. డాక్టర్ రామ్మనోహర్ లోహియా, సమాజ్వాదీ పార్టీ వ్యవస్థాపకుడు ములాయం సింగ్ యాదవ్ల నుంచి తాను చాలా నేర్చుకున్నట్లు తెలిపారు.తాను దక్షిణ భారతీయుడిని అయినందున, హిందీలో ఎలా ప్రసంగించాలో ఎన్నడూ సరిగ్గా నేర్చుకోలేదన్నారు. ఉత్తర్ప్రదేశ్, బిహార్, హిమాచల్ ప్రదేశ్లకు వెళ్లినప్పుడల్లా తాను హిందీలో మాట్లాడేందుకు ట్రై చేసే వాడినని ఆయన చెప్పారు. కాగా, బి. సుదర్శన్ రెడ్డి సుప్రీంకోర్టు న్యాయమూర్తి హోదాలో 2011లో

**సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఏమిటి?**

మావోయిస్టులపై పోరాటం కోసం ఛత్తీస్గఢ్ గిరిజన యువతను స్పెషల్ పోలీసు అధికారులుగా నియమించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సాయుధ సంస్థే 'సల్వా జుడుం'. దీనిపై 2011 సంవత్సరం జులై 5న నాటి సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి, జస్టిస్ ఎస్. ఎస్ నిజ్జర్లతో కూడిన ధర్మాసనం సంచలన తీర్పు ఇచ్చింది. సల్వా జుడుం అనే సాయుధ సంస్థ చట్ట వ్యతిరేకమైందని, దాన్ని నిర్వహించడం రాజ్యాంగ వ్యతిరేకమని ధర్మాసనం స్పష్టం చేసింది. దాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించడం ఆపాలని ఆదేశించింది.

# చైనా విద్యార్థులకు గేట్లు ఎత్తేస్తాం

## ట్రంప్ ప్రకటనతో గందరగోళం



వాషింగ్టన్: చైనా విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ద్వంద్వ వైఖరి ఆశ్చర్యపరుస్తోంది. ఓ వైపు టారిఫ్లపై బీజింగ్కు వార్నింగ్ ఇస్తూ వాణిజ్య యుద్ధానికి కాలుదువ్వుతూనే.. చైనా విద్యార్థులకు అమెరికా తలుపులు తెరుస్తున్నారు. ఏకంగా 6 లక్షల మంది చైనీస్ విద్యార్థులను అగ్రరాజ్యానికి ఆహ్వానిస్తున్నారు. ట్రంప్ తీరు సొంత పార్టీ నేతలను అసహనానికి గురిచేస్తోంది.ట్రంప్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వలసదారులు, విదేశీ విద్యార్థుల విషయంలో కఠిన నిబంధనలు అమలు చేస్తోన్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా చైనాలో కమ్యూనిస్ట్ పార్టీకి చెందిన వారు, పరిశోధన రంగంలో ఉన్నవారికి వీసాలు రద్దు చేస్తామని బహిరంగంగానే హెచ్చరికలు చేశారు. భారత్ సహా ఇతర దేశాల విద్యార్థుల వీసాల ప్రక్రియను కూడా కఠినతరం చేశారు. ఈ క్రమంలోనే తాజాగా చైనా విషయంలో ట్రంప్ యూటర్న్ తీసుకోవడం గమనార్హం.తాజాగా వైట్హౌస్లో విలేకరులతో మాట్లాడిన ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "చైనీస్ విద్యార్థులను అమెరికాలోకి మేం అనుమతించబోమంటూ వచ్చిన వార్తలను విన్నాం. కానీ, మేం వారికి మన విశ్వవిద్యాలయాల్లో ప్రవేశాలు కల్పించాలనుకుంటున్నాం. మనకు అది చాలా ముఖ్యం కూడా. 6 లక్షల మంది చైనా విద్యార్థులు అమెరికాకు వచ్చేందుకు అనుమతిస్తాం. ఆ దేశంతో సంబంధాలు మెరుగుపరుచుకోవాలనుకుంటున్నాం" అని ట్రంప్ వెల్లడించారు. ప్రస్తుతం అమెరికా వర్సిటీల్లో దాదాపు 2.70లక్షల మంది చైనీస్ విద్యార్థులు చదువుకుంటున్నారు. ట్రంప్ తాజా ప్రకటన రాజకీయ వివాదానికి దారితీసింది. ఆయన నిర్ణయాన్ని సొంత పార్టీ నేతలు, మేక్ అమెరికా గ్రేట్ అగైన్ (మాగా) మద్దతుదారులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. చైనా విద్యార్థులకు అవకాశం కల్పించడం అంటే.. 'అమెరికా ఫస్ట్' అజెండాకు ద్రోహం చేసినట్లేనని మండిపడుతున్నారు. అమెరికా విద్యార్థులకు రావాల్సిన అవకాశాలను చైనీయులకు ఎలా కల్పిస్తారని ప్రశ్నిస్తున్నారు. అయితే, ట్రంప్ నిర్ణయాన్ని అధ్యక్షుడి యంత్రాంగం సమర్థించింది. "చైనీస్ విద్యార్థులను అనుమతించకపోతే.. అమెరికాలో 15శాతం యూనివర్సిటీలకు పని లేకుండా పోతుంది. ఆర్థిక విధానాలను పరిగణనలోకి తీసుకునే ట్రంప్ హేతుబద్ధంగా వ్యవహరించారు" అని అమెరికా వాణిజ్య మంత్రి హొవర్డ్ లుట్నిక్ తెలిపారు.

# గాంధీ కుటుంబానికి నేను భక్తుడిని

- అసెంబ్లీలో ఆర్ఎస్ఎస్ గీతాన్ని ఆలపించిన శివకుమార్
- తీవ్ర విమర్శలు ఎదుర్కొన్న ఉపముఖ్యమంత్రి
- ఎవరికైనా ఇబ్బంది కలిగి ఉంటే క్షమించాలని కోరిన డిప్యూటీ

బెంగళూరు : కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ గాంధీ కుటుంబం, కాంగ్రెస్ పార్టీ పట్ల తనకున్న విధేయతను పునరుద్ఘాటించారు. ఇటీవల అసెంబ్లీలో ఆర్ఎస్ఎస్ ప్రార్థన గీతాన్ని ఆలపించడంపై వస్తున్న విమర్శలకు ఆయన స్పందించారు. తన వ్యవహారం వల్లఎవరికైనా ఇబ్బంది కలిగి ఉంటే క్షమించాలని కోరారు. తాను కాంగ్రెస్ వ్యక్తిగా జన్మించానని, అలానే చనిపోతానని గాంధీ కుటుంబం, కాంగ్రెస్ పార్టీపై తనకున్న నిబద్ధతను చాటి చెప్పారు. మంగళవారం కర్ణాటక రాష్ట్ర అసెంబ్లీలో ఈ మేరకు ఆయన వ్యాఖ్యానించారు.అనంతరం విలేకరుల సమావేశంలో శివకుమార్ మాట్లాడారు. తాను అసెంబ్లీలో 'పాసింగ్ రిఫరెన్స్' మాత్రమే చేశానని చెప్పారు. తన వ్యాఖ్యల పట్ల ఎవరైనా బాధపడి ఉంటే క్షమాపణలు చెప్పడానికి సిద్ధంగా ఉన్నానని తెలియజేశారు. అయితే తాను క్షమాపణలు చెప్పడానికి ఎలాంటి రాజకీయ ఒత్తిడి లేదని ఆయన నొక్కి చెప్పారు. అసెంబ్లీలో జరిగిన చర్చ సందర్భంగా ప్రతిపక్ష నాయకుడు ఆర్.అశోక్ను విమర్శించడానికి తాను గీతాన్ని పఠించానని, సంస్థను ప్రశంసించడానికి కాదని శివకుమార్ అన్నారు.

**కాంగ్రెస్ పార్టీతో తనకున్న అనబంధాన్ని గుర్తుచేసుకున్న శివకుమార్!**

తాను ఎమ్మెల్యే కావడానికి ముందు రాజకీయ శాస్త్రంలో డిగ్రీ పూర్తి చేశానని చెప్పారు. అలాగే కాంగ్రెస్, గాంధీ కుటుంబం, ఆర్ఎస్ఎస్, బీజేపీ, జనతాదళ్ (లౌకిక), కమ్యూనిస్టులు ఇతర రాజకీయ పార్టీల చరిత్రను విస్తృతంగా అధ్యయనం చేశానని అన్నారు. కొందరు రాజకీయ లాభం కోసం తన మాటలను 'దుర్వినియోగం' చేస్తున్నారని ఆయన వాదించారు. ప్రజల్లో గందరగోళం సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారని చెప్పారు. తన రాజకీయ భక్తికి గాంధీ కుటుంబం కేంద్ర బిందువు అని ఆయన అభివర్ణించారు. 'గాంధీ కుటుంబం నా దేవుడు నేను భక్తుడిని' అని శివకుమార్ వ్యాఖ్యానించారు.

**ఖర్గేతో శివకుమార్కు దీర్ఘకాల అనుబంధం :** ఈ సందర్భంగా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో తనకున్న దీర్ఘకాల అనుబంధం గురించి శివకుమార్ మాట్లాడారు. ఖర్గే ఆధ్వర్యంలో మూడు దశాబ్దాలకు పైగా పనిచేశానని ఆయన చెప్పారు. మహాత్మాగాంధీ 100 సంవత్సరాల జ్ఞాపకార్థం 100 కాంగ్రెస్ భవనాలను నిర్మించాలని తాను ప్రతిపాదించానని తెలిపారు. వాటిని పార్టీ దేవాలయాలుగా పిలిచానని వివరించారు.ప్రభుత్వం సంక్షోభంలో ఉన్నప్పుడు పార్టీని రక్షించడానికి తాను 200 మంది ఎమ్మెల్యేలను ఎలా తీసుకువచ్చానో గుర్తుచేసుకున్నారు. తీహార్ జైలులో తన సమయం, ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాఖలు చేసిన కేసులతో సహ



తాను ఎదుర్కొన్న చట్టపరమైన, వ్యక్తిగత ఇబ్బందుల గురించి వివరించారు. ఆగస్టు 21న చిన్నస్వామి స్టేడియంలో జరిగిన తొక్కిసలాటపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఆర్ఎస్ఎస్ ప్రార్థనా గీతాన్ని ఆలపించారు. దీంతోసభలో ఉన్న అందరూ ఆశ్చర్యానికి గురయ్యారు.

**ఇదే తొలిసారి ఏం కాదు!**

అయితే డీకే శివకుమార్ ఇలా వ్యవహరించడం ఇదే తొలిసారి ఏం కాదు. గతంలో హోంమంత్రి అమిత్షాతో కలిసి సమావేశంలో పాల్గొన్నారు. కుంభమేళాలో పుణ్యస్నానాలు ఆచరించడం, ఇటీవలి కాలంలో ప్రధాని మోదీతో భేటీ అవడం, తాజాగా అసెంబ్లీలో ఆర్ఎస్ఎస్ గీతం ఆలపించడం అధిష్ఠానానికి సంకేతాలు పంపినట్లు తెలుస్తోంది.

# బిహార్ ఎన్నికల ప్రకటనకు ముందే

## భాజపా కొత్త అధ్యక్షుడి ఎన్నిక




దిల్లీ: భాజపా నూతన సారథి ఎన్నికకు ఆ పార్టీ సన్నాహాలు చేస్తోంది. ఇప్పటికే పలు కారణాలతో ఎన్నిక ఆలస్యం కావడంతో.. బీహార్ అసెంబ్లీ ఎన్నికల తేదీ ప్రకటన కు ముందే ఈ నిర్ణయం వెలువడే అవకాశం ఉన్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ విషయంలో ఇప్పటికే పార్టీ అగ్రనాయకుల మధ్య సంప్రదింపులు జరుగుతున్నట్లు తెలుస్తోంది. సెప్టెంబరు 9న ఉపరాష్ట్రపతి ఎన్నిక తర్వాత నూతన సారథి ఎంపికపై భాజపా వేగం పెంచనుందని.. ఈ ఎంపికకు సంబంధించి ఇప్పటికే కొంతమంది వ్యక్తుల పేర్లను పార్టీ అధినేతలు పరిశీలించినట్లు వివరించారు.ఇక, ఈ జాతీయ అధ్యక్ష పదవిని మహిళలకు ఇచ్చే అవకాశం ఉందంటూ ఇటీవల వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. అందులో ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్, ఏపీ భాజపా ఎంపీ పురందేశ్వరీతో సహా పలువురి పేర్లు వినిపించాయి. భాజపా కొత్త అధ్యక్షుడిని ఎన్నుకోవడానికి సామాజిక సమీకరణాలను కాకుండా పార్టీని బలోపేతం చేయగలిగే నాయకుడిని ఎన్నుకోవడానికే ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలుస్తోంది.భాజపా సంస్థాగత ఎన్నికలు ప్రతి మూడేళ్లకోసారి జరుగుతుంటాయి. ప్రస్తుత జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా 2019 నుంచి ఆ పదవిలో కొనసాగుతున్నారు. ఆయన రెండో టర్మ్ 2024 జూన్తో ముగిసినప్పటికీ.




# భవిష్యత్తులో యుద్ధాలకు నాలుగే కారణాలు

## చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్

న్యూఢిల్లీ : ప్రపంచదేశాల మధ్య నెలకొంటున్న ఉద్రిక్తతలపై చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్ ఆందోళన వ్యక్తం చేశారు. భారత్ ఎప్పటికీ శాంతి, సుస్థిరత, భద్రతకు కట్టుబడి ఉంటుందని.. అయితే దానిని ఆసరాగా చేసుకొని మమ్మల్ని దెబ్బకొట్టాలని చూస్తే మాత్రం ఊరుకునే ప్రసక్తే లేదని స్పష్టంచేశారు. గతంలో జరిగే యుద్ధాలకు, ప్రస్తుతం జరుగుతున్న యుద్ధాలకు చాలా వ్యత్యాసం ఉందని పేర్కొన్నారు. గతంలో వ్యతిరేక భావజాలం, భూభాగాల స్వాధీనం చేసుకొనేందుకు చేసే యుద్ధాలు అందరి కళ్లకు కనిపించేవని.. ప్రస్తుతం కొత్తకొత్త వ్యూహాలతో దేశాలు పరస్పరం యుద్ధ వాతావరణాన్ని సృష్టించుకుంటున్నాయన్నారు.
భవిష్యత్తులో జరగబోయే యుద్ధాలకు నాలుగు కారణాలు ఉంటాయని అనిల్ చౌహాన్ పేర్కొన్నారు.

1. వారి వారి రాజకీయ లక్ష్యాలను చేరుకోవడం కోసం ఆయా దేశాలు పరస్పరం బల ప్రయోగానికి దిగడం
2. పోటీ, సంక్షోభం, ఘర్షణ వంటి విషయాల్లో శాంతికి, యుద్ధానికి మధ్య సరైన తేడా తెలుసుకోలేకపోవడం
3. ప్రజల అవసరాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం
4. విజయాన్ని నిర్ణయించే కొలమానాల్లో వస్తున్న మార్పులు

ఇలాంటి వాటివల్లే భవిష్యత్తులో దేశాల మధ్య యుద్ధాలు వచ్చే అవకాశం ఉందన్నారు. 1971లో పాక్తో స్పష్టంచేశారు. గతంలో జరిగే యుద్ధాలకు, ప్రస్తుతం జరుగుతున్న యుద్ధాలకు చాలా వ్యత్యాసం ఉందని పేర్కొన్నారు. గతంలో వ్యతిరేక భావజాలం, భూభాగాల స్వాధీనంకొలమానంగా తీసుకున్నామని అనిల్ చౌహాన్ తెలిపారు.

**పాక్ గూఢచారి మోతీరామ్కు భారీ నెట్వర్క్..!**

ఆపరేషన్ సిందూర్ నుంచి నేర్చుకున్న పాఠాలతో ఆధునిక ఘర్షణలను ఎదుర్కోవడానికి భారత్ సమాయత్తమవుతుందని అనిల్ చౌహాన్ తెలిపారు. ఇందుకోసం త్రివిధ దళాలు కలిసి పనిచేస్తున్నాయన్నారు. మనపై దాడి చేస్తే దాని ప్రభావం ఎలా ఉంటుందో ఆపరేషన్ సిందూర్ సమయంలోస్పష్టంచేశారు. గతంలో జరిగే యుద్ధాలకు, ప్రస్తుతం జరుగుతున్న యుద్ధాలకు చాలా వ్యత్యాసం ఉందని పేర్కొన్నారు. గతంలో వ్యతిరేక భావజాలం, భూభాగాల స్వాధీనం ప్రపంచం మొత్తం చూసిందని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ అప్పుడే అయిపోలేదని, స్పష్టంచేశారు. గతంలో జరిగే యుద్ధాలకు, ప్రస్తుతం జరుగుతున్న యుద్ధాలకు చాలా వ్యత్యాసం ఉందని పేర్కొన్నారు. గతంలో వ్యతిరేక భావజాలం, భూభాగాల స్వాధీనంఎప్పటికీ కొనసాగుతుందన్నారు. రక్షణ వ్యవస్థలను, ఆయుధశక్తిని మరింత బలవంతం చేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భారత్ అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలబడాలంటే 'శశాస్త్ర'.. 'సురక్షిత'..'ఆత్మనిర్భర్'గా మారడం ఎంత అవసరమో ప్రజల సైద్ధాంతికపరమైన ఆలోచనలు.. కార్యాచరణల్లోనూ మార్పు తీసుకురావడం అంతే అవసరమని సీడీఎస్ సూచించారు. అప్పుడే భవిష్యత్తులో ఎదురయ్యే భద్రతాపరమైన సవాళ్లను వేగంగా, నిర్ణయాత్మకంగా ఎదుర్కోగలమని అన్నారు.



విత్తంలో కోట్లు సంపాదించినా కలగని ఆనందం ఒక మంచి మిత్రుడు దొరికినప్పుడు కలుగుతుంది.
-డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు



మందలో ఒకరిగా ఉండకు, వందలో ఒకరిగా ఉండటానికి ప్రయత్నించు.
-స్వామి వివేకానంద



శరీరానికి మరణం ఒక్కసారే. కానీ మనసుకు తప్పు చేసిన ప్రతిసారీ మరణమే!
-గౌతమ బుద్ధుడు

# కాంగ్రెస్ గెలిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా

● దొంగ ఓట్లు ఉన్నాయంటే జాబితా బయటపెట్టి అసెంబ్లీ రద్దు చేయండి ● 20 నెలల పాలనలో పంచాయతీలకు పైసా ఇవ్వని పార్టీ కాంగ్రెస్ మాత్రమే ● రోహింగ్యాలను కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రోత్సహించాయి ● హిందూ సమాజం, సనాతన ధర్మ పరిరక్షణ కోసం పోరాడేది బీజేపీ మాత్రమే ● కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



కరీంనగర్ ప్రతినిధి : కాంగ్రెస్ నేత మహేశ్ గౌడ్ చేసిన ఆరోపణలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఘాటుగా విరుచుకుపడ్డారు. దొంగ ఓట్లు ఉన్నాయంటారా? వెంటనే జాబితా బయటపెట్టి, వాటిని తొలగించాలని ఎలక్షన్ కమిషన్కు లేఖ రాయండి. అసెంబ్లీ రద్దు చేసి ఎన్నికలకు వెళ్దాం. కాంగ్రెస్ గెలిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా అని సవాల్ విసిరారు.మంగళవారం కరీంనగర్ లో ఆయన మాట్లాడుతూ దొంగ ఓట్లతో బీజేపీ గెలిచిందని మహేశ్ గౌడ్ అంటున్నారు. ఆయన ఒక్కసారి కూడా వార్డు మెంబర్గా గెలవలేదు. ఓట్ల చోరీ గురించి ఆయనకేం తెలుసు? కరీంనగర్ ప్రజలు నన్ను 2 లక్షల 25 వేల ఓట్ల మెజారిటీతో గెలిపించారు. ఇది దొంగ ఓట్ల ఫలితం కాదని అందరికీ తెలుసు అని బండి సంజయ్ మండిపడ్డారు. 20 నెలల పాలనలో పంచాయతీలకు ఒక్క పైసా ఇవ్వని పార్టీ కాంగ్రెస్ మాత్రమే. నిధులు ఇస్తున్నది కేంద్రమే. స్థానిక ఎన్నికలు కూడా కేంద్ర నిధుల కోసం మాత్రమే నిర్వహిస్తున్నారు అని ఆరోపించారు.ఎన్నికలు లేకున్నా హిందూ సమాజం, సనాతన ధర్మ పరిరక్షణ కోసం బీజేపీ పోరాడుతుంది. నేను కరీంనగర్లో హిందూ ఓట్లతోనే గెలిచాను. తెలంగాణలో కూడా హిందూ ఓటు బ్యాంకును నిర్మిస్తాం అని స్పష్టం చేశారు.రోహింగ్యాలు 2014కు ముందే వలస వచ్చారు. అప్పుడు అధికారంలో కాంగ్రెస్. రోహింగ్యాలకు రేషన్ కార్డులు, ఓటర్ కార్డులు ఇచ్చింది కూడా కాంగ్రెస్. ముస్లింల ఓటు బ్యాంకు కోసం ఈ ఆటలన్నీ చేశారు అని బండి సంజయ్ తీవ్ర విమర్శలు చేశారు. లా అండ్ ఆర్డర్ రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో ఉంది. వారిని వెనక్కి పంపాలని చెప్పినా కాంగ్రెస్, బీఆర్ఎస్ పట్టించుకోలేదు అని అన్నారు. మహేశ్ గౌడ్ను చూస్తే గజినీ సినిమా గుర్తుకొస్తుంది. ఏమన్నాడో తాను మరచిపోతారు. నన్ను ఒకప్పుడు బీసీ అన్న ఆయనే ఇప్పుడు దేశ్ముఖ్ అంటున్నారు. బీసీని ఉపరాష్ట్రపతిగా నిలబెట్టినా ఓడించడానికి ప్రయత్నించినది కాంగ్రెస్ అని బండి సంజయ్ ఎద్దేవా చేశారు.

## జర్నలిస్టు ఓదయ్యను పరామర్శించిన బండి సంజయ్



మానకొండూర్ : మానకొండూరు సీనియర్ జర్నలిస్ట్ దావ ఓదయ్య తండ్రి దావ మొండయ్య (95) అనారోగ్యంతో మంగళవారం ఉదయం మృతి చెందాడు.కాగా కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ఓదయ్య నివాసానికి వెళ్లి మొండయ్య మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఓదయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి వారి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి, రంగు భాస్కరాచారి,బిజెపి మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి, నాయకులు సొల్లు అజయ్ వర్మ, కత్తి ప్రభాకర్ గౌడ్ తదితరులు ఉన్నారు..

# ఇందిరా మహిళా శక్తి చీరల ఉత్పత్తిలో వేగం పెంచాలి

● చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్
● సెప్టెంబర్ 15లోగా చీరల ఉత్పత్తి ఆర్డర్ పూర్తి చేయాలి ● త్వరలో ఆర్డర్ల బిల్లులు చెల్లిస్తాం



సూర్య రాజన్న సిరిసిల్ల. : సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు అందించిన చీరల ఉత్పత్తి ఆర్డర్ ను వచ్చే నెల సెప్టెంబర్ 15వ తేదీలోగా పూర్తి చేయాలని చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్ సూచించారు. ఎస్ హెచ్ జీ సభ్యులకు అందజేసే ఏకరూప చీరల ఉత్పత్తిపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు చెందిన బాధ్యులతో హ్యాండ్ లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా, చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ హాజరై, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.

ముందుగా సిరిసిల్లలోని వస్త్ర పరిశ్రమ బాధ్యులకు మొత్తం కేటాయించిన ఆర్డర్, వారు ఉత్పత్తి చేసిన అంశాలపై సమీక్ష చేశారు. ఉత్పత్తిలో చాలా వెనుక బడిన వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని మహిళా సంఘాల సభ్యులకు ఏడాదికి రెండు ఏకరూప చీర చీరలు పంపిణీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసిందని వెల్లడించారు.

ఈ చీరల ఉత్పత్తి ఆర్డర్ లో భాగంగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు వస్త్ర ఉత్పత్తి ఆర్డర్ కేటాయించడం జరిగిందని వివరించారు. మొత్తం 4 కోట్ల 30 లక్షల మీటర్ల వస్త్ర ఉత్పత్తి ఆర్డర్ ఇచ్చామని, ఇప్పటిదాకా దాదాపు 50 శాతం పూర్తి అయిందని వెల్లడించారు. మిగతా ఆర్డర్ ను వచ్చే నెల 15వ తేదీ లోగా ఇవ్వాలని స్పష్టం చేశారు. దానికి అనుగుణంగా పరిశ్రమ బాధ్యులు పవర్ లూమ్స్, కార్మికులు ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేసుకొని, ఎట్టి పరిస్థితుల్లో లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. ఉత్పత్తిలో వెనుకబడిన వారు తమ ఆర్డర్ పూర్తి చేయని పరిస్థితుల్లో మిగతావారికి దానిని అందిస్తామని స్పష్టం చేశారు. పరిశ్రమ బాధ్యుల వద్ద ఉన్న వస్త్రాన్ని వెంటనే గోదాముకు తరలించాలని సూచించారు. దీంతో మిగతా ప్రక్రియ వేగంగా పూర్తి అవుతుందని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆకాంక్షకు అనుగుణంగా చీరలు పంపిణీ చేసే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు.

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు నిరంతరం ప్రభుత్వ ఆర్డర్లు అందించేందుకు సర్కార్ సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పరిశ్రమలోని యంత్రాలను ఆధునీకరించాలని ప్రిన్సిపల్ సెక్రటరీ పేర్కొన్నారు. దీంతో మార్కెట్ తో పోటీ పడే అవకాశం ఉంటుందని, మరిన్ని ఆర్డర్లు వస్తాయని తెలిపారు వస్త్ర పరిశ్రమ బాధ్యులు ఆలోచన చేయాలని సూచించారు. వస్త్ర పరిశ్రమ ఆర్డర్లకు సంబంధించిన బిల్లులు త్వరలోనే అందించేందుకు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా వస్త్ర పరిశ్రమకు సంబంధించిన సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యుత్, జీఎస్టీ తదితర సమస్యలను పరిశ్రమ బాధ్యులు ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లారు. ఆట సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికీ తీసుకువెళ్తామని ప్రిన్సిపల్ సెక్రటరీ తెలిపారు.సమీక్ష సమావేశంలో చేనేత జౌళి శాఖ జేడీ, టెస్కో సీజీఎం ఎన్ వీ రావు, ఏడీ రాఘవరావు, అధికారులు, సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ బాధ్యులు పాల్గొన్నారు.

కడియం శ్రీహరిపై
## మరోసారి రెచ్చిపోయిన రాజయ్య

నకిలీ ఎన్కౌంటర్లకు స్పెషలిస్ట్ అంటూ వివాదస్పద వ్యాఖ్యలు



జనగామ : స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. నకిలీ ఎన్కౌంటర్లకు స్పెషలిస్ట్ కడియం శ్రీహరి అంటూ వ్యాఖ్యానించారు. నియోజకవర్గంలో ఏఒక్కటి తన మార్క్ అని చెప్పడానికి లేని టాల్మాన్ అంటూ విమర్శలు గుప్పించారు. ఓర్వలేని తనంతో లెక్కచేయనితనంతో ఫ్రస్టేషన్కు లోనై ఏం మాట్లాడుతున్నాడో తెలియని స్థితిలో ఉన్నాడని ఎద్దేవా చేశారు.

బీజేపీలోకి రమ్మని పిలిచిన వెళ్లే జంపు జలానీలు తండ్రీ కూతుర్లని మండిపడ్డారు. అభివృద్ధి నినాదం అయితే ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య 1560 కోట్లు, హనుమకొండ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి 6000 కోట్లు తీసుకొస్తే, అభివృద్ధి కోసం పార్టీ మారినని చెప్పుకుంటున్న కడియం శ్రీహరి 800 కోట్లు తెచ్చానని చెప్పుకోవడం కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు ఉందన్నారు.ఓడిపోతాడనే భయంతో తక్కువ మెజారిటీతో మూడుసార్లు ఎమ్మెల్యే గెలవడం ప్రజా నాయకుడు అనిపించుకోడన్నారు. నియోజకవర్గంలో ఇక నుండి కడియం శ్రీహరి ఎత్తులు జిత్తులు, కుళ్ళు కుతంత్రాలు సాగవన్నారు. ఉప ఎన్నికలు వస్తాయని నేను అనుకోవడం లేదని, నువ్వే అనుకుని ఆగమాగం అవుతూ.. ఈరోజు లింగాల ఘన్పూర్లో మా పార్టీ కార్యక్రమాలను పోలీసుల ద్వారా రద్దు చేయించడం కడియం శ్రీహరి దుర్బుద్ధికి నిదర్శనం అంటూ తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు. జనగామ జిల్లా స్టేషన్ ఘన్పూర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు.



# ఇందిరమ్మ ఇండ్లలో అక్రమాలు చేస్తే జైలుకే

● రూ.వెయ్యి కోట్లు దాటిన చెల్లింపులు ● బిల్లుల కోసం లబ్దిదారులే స్వయంగా ఫోటోలు అప్ లోడ్ చేసే అవకాశం
● హౌసింగ్ కార్పొరేషన్ ఎం డి వి.పి.గౌతం

ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా లబ్ధిదారులకు ఇంతవరకు వెయ్యి కోట్ల రూపాయలను అందచేసామని, ఇంతవరకు 2.04 లక్షల ఇళ్ల పనులు ప్రారంభం కాగా వాటిలో ఒక లక్ష ఇళ్లు బేస్ మెంట్ స్థాయికు చేరుకున్నాయని హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ.వి.పి గౌతం తెలిపారు. మూడు నెలల కాలంలోనే 2 లక్షలకు పైగా ఇళ్ల పనులు ప్రారంభం కావడం, గృహ నిర్మాణ కార్యక్రమాలకు ప్రభుత్వం ఇస్తున్న అత్యంత ప్రాధాన్యతకు నిదర్శనమని అన్నారు. హైదరాబాద్ లోని హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో మంగళవారం నాడు జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్లు, డిప్యూటీ ఇంజనీర్లతో ఇందిరమ్మ పథకం అమలు పై సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం జోరుగా అమలు జరుగుతున్నదని పిడిలు, డిఇఇ లు నిరంతరం క్షేత్ర స్థాయి పర్యటనలు చేయాలని నిర్దేశించారు. క్షేత్ర స్థాయి పర్యటనల వల్ల నిరంతర పర్యవేక్షణతోపాటు పథకంలో అమలులోని లోటుపాట్లపై అధికారులకు స్పష్టమైన అవగాహన వస్తుందని, సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవచ్చని, తద్వారాపథకం మరింత విజయవంతమైన ఫలితాలను ఇస్తుందన్నారు. ముఖ్యంగా డిఇఇ లు తమకు నిర్దేశించిన విధులను సక్రమంగా, సమర్థంగా నిర్వహించాలని ఆయన ఉద్బోధించారు. లబ్ధిదారులకు సకాలంలో బిల్లులు విడుదల అయ్యేలా చూడటంలో ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించి ఎటువంటి అవినీతి అక్రమాలకు పాల్పడినా కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఇటీవలి కాలంలో బిల్లుల విడుదలకు సంబంధించి కొంత మంది డబ్బులు డిమాండ్ చేసిన ఉదంతాలను ప్రస్తావిస్తూ, ఇలాంటి అక్రమాలకు పాల్పడిన వారిపై , శాఖాపరమైన చర్యలే కాకుండా కేసును అవినీతి నిరోధక శాఖ (ఎసిబి) కు అప్పగించి విచారణ జరిపిస్తామన్నారు. బిల్లుల కోసం ప్రభుత్వ సిబ్బంది ఎవరికీ లంచాలు ఇవ్వవద్దని, విస్తృతంగా ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తూ లబ్ధిదారులను చైతన్యవంతులను చేయాలని పిడిలకు, డిఇఇలకు ఎండి శ్రీ వి.పి.గౌతం స్పష్టమైన ఆదేశాలిచ్చారు.

లబ్ధిదారులే ఫోటోలు అప్ లోడ్ చేయవచ్చు

ఇందిరమ్మ ఇండ్ల పనులకు సంబంధించిన పురోగతి- బిల్లుల విడుదలకు అవసరమైన ఫోటోలను ఆయా గ్రామ కార్యదర్శులే కాకుండా, నేరుగా లబ్ధిదారులే రికార్డుచేసే/అప్ లోడ్ చేసే సౌలభ్యం ఇందిరమ్మ ఇండ్లు యాప్ లో ఉన్నదని, దీనిపై విస్తృతంగా ప్రచారం నిర్వహించి, లబ్ధిదారులకు సమగ్రమైన అవగాహన కల్పించాలని మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వి.పి గౌతం అధికారులను ఆదేశించారు. అనేక గ్రామాల్లో ఆయ గ్రామ కార్యదర్శులు/ సిబ్బంది లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి ఫోటోలు తీయడం, వాటిని యాప్ లో అప్ లోడ్ చేయడంలో జాప్యం జరుగుతున్న అంశాన్ని గమనించామని, ఈ సమస్యను పరిష్కరించడంతోపాటు, గ్రామ కార్యదర్శులు/ఇతర సిబ్బంది కావాలనే ఆలస్యం చేస్తున్నా, ఇతరత్రా వాటికి అడ్డుకట్ట వేయడానికి ఇది మంచి మార్గమని ఎండి వివరించారు. యాప్ ద్వారా బిల్లు విడుదల స్థాయికి వచ్చిన తన ఇంటి ఫోటోలను లబ్ధిదారులే స్వయంగా అప్ లోడ్ చేసి నేరుగా అధికారులకు పంపించవచ్చన్నారు. ఈ విషయంలో ప్రతి చోటా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని, ఇందుకోసం ఇందిరమ్మ కమిటీల తోడ్పాటును కూడా తీసుకోవాలన్నారు. ప్రతి సోమవారం బిల్లుల విడుదల చేయడంతోపాటు, నిర్మాణపు పనులు నిర్ణీత స్థాయి వచ్చిన తరువాత 15 రోజులోపలే బిల్లులు విడుదలయ్యేలా చూస్తున్న అంశాన్ని లబ్ధిదారులకు స్పష్టంగా చెప్పాలని సూచించారు.జిల్లా స్థాయిలో సోమవారం నాడు కలెక్టర్ ఆధ్వర్యంలో ఇసుక, సిమెంట్, స్టీల్ ధరల నియంత్రణ కమిటీల సమావేశాలను నిర్వహించాలని, అటుపై రెవెన్యూ, మండల స్థాయిలో కూడా సమావేశాలు జరపాలని నిర్దేశించారు. ఇంటి నిర్మాణంలో ముఖ్యమైన ఇసుక, సిమెంట్, ఇటుకల వంటివి తక్కువ ధరలకే లబ్ధిదారులకు అందుబాటులో ఉండేలా సమగ్ర ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ అంశాల్లో లబ్ధిదారులకు అవగాహన కల్పించేలా హౌసింగ్ తో పాటు ఇతర శాఖల సిబ్బందితోపాటు, ఇందిరమ్మ కమిటీ లు కూడా పాల్గొనేలా శ్రద్ధ చూపాలని శ్రీ వి.పి గౌతం సూచించారు. 2బి హెచ్ కె ఇళ్ల మంజూరు, కేటాయింపు లతో పాటు, ఆయా కాలనీల్లో మంచినీరు, కరెంటు వంటి మౌలిక వసతుల కల్పన పనులపై కూడా ఈ సమావేశంలో సమీక్షించారు. నిర్ణీత కాలపరిమితిలో 2బిహెచ్ కె ఇళ్ల కేటాయింపు ప్రక్రియను పూర్తి చేసి, లబ్ధిదారులకు అప్పగించాలని స్పష్టంగా ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో పలు జిల్లాల ప్రాజెక్టు డైరెక్టర్ల తోపాటు హౌసింగ్ కార్పొరేషన్ సలహాదారు ఈశ్వరయ్య, చీఫ్ ఇంజనీర్ ఎం.చైతన్య కుమార్, సూపరింటెండింగ్ ఇంజనీర్లు వెంకటదాస్ రెడ్డి, భాస్కర రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

## 30 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

● 3 రోజులపాటు కొనసాగనున్న సమావేశాలు ● సభ ముందుకు కాళేశ్వరం కమిషన్ రిపోర్టు ● సభ్యులకు 600 పేజీల రిపోర్టు అందజేసి చర్చించే యోచనలో సర్కారు ● అన్ని పార్టీల అభిప్రాయాల సేకరణకు అవకాశం
● చర్చల ద్వారా ఫైనల్ నిర్ణయం తీసుకునే చాన్స్



హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 30 నుండి ప్రారంభమయ్యే అవకాశముందని సమాచారం. ఈ సమావేశాలు మొత్తం 3 రోజులపాటు కొనసాగుతాయని అంచనా వేస్తున్నారు. సమావేశాల నిర్వహణ కోసం అసెంబ్లీ సిబ్బందికి ఇప్పటికే సంబంధిత ఆదేశాలు జారీ చేయబడినట్లు తెలుస్తోంది. ఈ సమావేశాల్లో ప్రధానంగా కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై చర్చ జరగనుంది. తెలంగాణ క్యాబినెట్ ఇటీవలే ఈ రిపోర్టును ఆమోదించింది. పూర్తి స్థాయిలో రూపొందించబడిన రిపోర్టు మొత్తం 600 పేజీలకు పైగా ఉంది. అసెంబ్లీ సభ్యులకు ఈ రిపోర్టును అందజేసి, అన్ని పార్టీల అభిప్రాయాలను సవివరంగా తెలుసుకొని, తర్వాత పూర్తి స్థాయిలో చర్చలు నిర్వహించడం లక్ష్యంగా ఉంది. చర్చల అనంతరం, కాళేశ్వరం కమిషన్ రిపోర్టు సంబంధించి తుది నిర్ణయాలు తీసుకోవడం, తద్వారా ప్రభుత్వానికి ముందుకు ఎలా అడుగులు వేయాలో నిర్ణయించుకోవడం జరుగనుంది.

# యూరియాపై రైతులు ఆందోళన చెందొద్దు

● సరఫరాను పెంచేందుకు అన్ని విధాలా చర్యలు ● కృత్రిమ కొరత సృష్టించే వారిపై చర్యలకు వెనుకాడం ● యూరియా నిల్వలు, సరఫరాపై మంత్రి జూపల్లి సమీక్ష



మహబూబ్ నగర్ : ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న యూరియా నిల్వలు, సరఫరాపై ఐడీఓసీలో మంత్రి జూపల్లి కృష్ణారావు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, పర్ణిక రెడ్డి, మేఘారెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, డా. రాజేష్ రెడ్డి, డా. వంశీకృష్ణ, డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు. యూరియా విషయంలో కలెక్టర్లు జిల్లా అధికారులతో సమన్వయం చేసుకుంటూ.. సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని ఆదేశించారు. ప్రైవేట్ డీలర్ల వద్ద ఉన్న యూరియా నిల్వలను రైతులకు వెంటనే అమ్మే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. నకిలీ విత్తనాలు విక్రయించే వ్యాపారులు, అధిక ధరలకు విక్రయించే ఫెర్టిలైజర్స్ షాప్ డీలర్స్ పై కేసులు నమోదు చేయాలని, వారికి శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కృత్రిమ కొరత సృష్టించే వారిపై, వదంతులు వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్లు ప్రెస్ మీట్ లు పెట్టి రైతులకు భరోసా కల్పించాలని, .స్టాక్ వివరాలు వెల్లడించి, రైతుల్లో నెలకొన్న ఆందోళనను తొలగించాలి సూచించారు. ముఖ్యంగా ప్రైవేట్ డీలర్ ల వద్ద ఉన్న స్టాక్ సక్రమంగా సరఫరా అయ్యేలా ఆయా జిల్లా కలెక్టర్ లు చర్యలు తీసుకోవాలని అన్నారు. యూరియా వ్యవసాయ సీజన్ ముగిసే వరకు ప్రతి ఎరువుల షాప్,పి. ఏ.సి.ఎస్ , ఆగ్రో సేవా కేంద్రాల వద్ద ఒక్కొక్క షాప్ కు ఒక అధికారిని నియమించాలని,వారికి బాధ్యతలు అప్పగించాలని, యూరియా ఇండెంట్ ఎంత వచ్చింది స్టాక్ లభ్యత ఎంత ఉంది,ఎంత సరఫరా చేశారు? తదితర విషయాలపై పక్కాగా మానిటర్ చేయాలని అన్నారు. పోలీస్ అధికారులు కూడా వ్యవసాయ అధికారులు, ప్రతి షాప్ వారిగా నియమించిన అధికారులతో సమన్వయం చేసుకోవాలని, యూరియా సరఫరాలో ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. రాబోయే రబీ సీజన్ కు సంబంధించి రైతులకు ఎంత యూరియా అవసరమో అంచనా వేసి, వాస్తవ లెక్కలకు అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేసి జిల్లాల వారీగా రాష్ట్ర ప్రభుత్వానికి ఇండెంట్ పంపాలని, ఆ ప్రతిపాదనలు బట్టి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ఇండెంట్ పంపుతుందని వివరించారు. అనంతరం మంత్రి జూపల్లి మాట్లాడుతూ రాష్ట్రాలకు యూరియా కేటాయింపుల కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉంటాయని, రాష్ట్రాల అవసరాలకు తగ్గట్లుగా యూరియా సరఫరా చేయాల్సిన కేంద్రం తెలంగాణకు సహకరించడం లేదన్నారు. కేంద్రం తెలంగాణకు ఖరీఫ్ సీజనుకు 9.8 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయాలని, కానీ ఇప్పటివరకు కేవలం 6.6 లక్షల మెట్రిక్ టన్నుల యూరియానే సరఫరా చేసిందని, ఇంకా 3 లక్షలకు పైగా మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయాల్సి ఉందని, దీంతో రాష్ట్రంలో యూరియా కొరత నెలకొందన్నారు. కానీ ప్రతిపక్ష పార్టీలు అసత్య ప్రచారాలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద జల్లుతున్నాయని మండిపడ్డారు. సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. యూరియా సరఫరా సరఫరాను పెంచేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని కోరారు. రైతుల అవసరాలను తీర్చడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు.



హైదరాబాద్ : కేంద్ర హోంశాఖ మంత్రి బండి సంజయ్కు కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు.

## బండి సంజయ్కి కార్పొరేటర్ లక్షణాలు పోలేదు

● ఇంకా ఆ స్థాయిలోనే ఉన్నానని భావిస్తున్నాడు
● ఓటు చోరీ గురించి ఏదేదో మాట్లాడుతున్నాడు ● ఎంపీ చామల కిరణ్కుమార్రెడ్డి

బండి సంజయ్లో ఇంకా కార్పొరేటర్ లక్షణాలు పోలేదని విమర్శించారు. ఇంకా ఆ స్థాయిలోనే ఉన్నానని అనుకుంటున్నారని ఎద్దేవా చేశారు.

పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఓట్ చోరీ గురించి మాట్లాడితే.. దానిని పక్కకు నెట్టి బండి సంజయ్ ఏదేదో మాట్లాడుతున్నారని అన్నారు. రాహుల్ గాంధీ ఓట్ చోరీ మీద క్లియర్గా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఒకే ఇంట్లో 100 ఓట్లు ఉన్నాయి. ఒక పబ్బు పేరు మీద 78 ఓట్లు ఉన్నాయి. ఇవన్నీ ఆధారాలతో సహా బయపెట్టారని గుర్తుచేశారు. బెంగళూరులో కూడా అక్రమాలు జరిగాయని అన్నారు. దీనిపై పార్లమెంట్లో చర్చకు పట్టుబడితే ఎందుకు తప్పించుకుంటున్నారని ప్రశ్నించారు. నిజంగా ఓట్ చోరీ జరగకపోతే చర్చ జరపాలి కదా అని అన్నారు. ఎలక్షన్ కమిషనర్ ప్రెస్ మీట్ పెట్టి కేవలం రాజకీయం మాట్లాడారు. ఒక్క జర్నలిస్టు అడిగిన ప్రశ్నకు కూడా సమాధానం చెప్పలేదు అని మండిపడ్డారు.


తెలంగాణ ప్రభుత్వము
రెవిన్యు (భూసేకరణ) శాఖ
(చట్టం-30/2013లోని సెక్షన్ - 19(1)లోని సబ్ రూల్-(1) రూల్ 25 ప్రకారం)
ఫారం-7
కలెక్టర్/సంయుక్త కలెక్టర్/ప్రత్యేక కలెక్టర్(భూసేకరణ)/ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ)
రూఢీ ప్రకటన

గెజిట్ నెం. 57/2025/ తేది: 22-08-2025
జిల్లా కలెక్టర్ యాదాద్రి భువనగిరి ఫైల్ నెం. జి4/1049/2025 తేది: 14-08-2025
స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే) యాదాద్రి భువనగిరి
ఫైల్ నెం. ఎ/41/2025 తేది: 12-08-2025

తెలంగాణ ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారి ఆదేశానుసారం ఈ దిగువ నిర్దిష్ట పరిచిన యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం **బీబీనగర్ గ్రామములో** విస్తీర్ణం ఎ.1.20 1/2 గుంటల భూమి ప్రజా ప్రయోజనార్థం బునాదిగాని కాలువ నిర్మాణములో భాగముగా దిగువ చూపిన భూమి అవసరమైయున్నదని నిర్ణయించినారు.

కావున, యాదాద్రి భువనగిరి జిల్లాలో బీబీనగర్ మండలం బీబీనగర్ గ్రామములో ఎ.1.20 1/2 గుంటల భూమి ప్రజా ప్రయోజనార్థం బునాదిగాని కాలువ నిర్మాణములో భాగముగా దిగువ చూపిన భూమి అవసరమైనందున ఈ క్రింద చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం (డిక్లరేషన్) జారీచేయనైనది.

జిల్లా : యదాద్రి భువనగిరి మండలం: బీబీనగర్ గ్రామం: బీబీనగర్

| సర్వే నెం./ భూమి స్వభావం విస్తీర్ణం (ఎ.గుం) | పట్టాదారు పేరు మరియు తండ్రి/భర్త పేరు | అనుభవదారు పేరు మరియు తండ్రి/భర్త పేరు | విస్తీర్ణం (ఎ.గుం) | చెట్లు/ కట్టడములు |
|---|---|---|---|---|
| 425 ఖుష్కి/పట్టా 0.02 | మేకల పుష్పలత భర్త అంజిరెడ్డి | మేకల పుష్పలత భర్త అంజిరెడ్డి | 0.02 | -- |
| | పుల్గాం బాల్ రెడ్డి తండ్రి పోచి రెడ్డి | పుల్గాం బాల్ రెడ్డి తండ్రి పోచి రెడ్డి | | |
| | పుల్గాం హిమబిందు తండ్రి బాల్ రెడ్డి | పుల్గాం హిమబిందు తండ్రి బాల్ రెడ్డి | | |
| 430 ఖుష్కి/పట్టా 0.13 | మొర సంధ్య రాణి భర్త బాల్ రెడ్డి | మొర సంధ్య రాణి భర్త బాల్ రెడ్డి | 0.13 | --- |
| | మేకల పుష్పలతా రెడ్డి భర్త అంజిరెడ్డి | మేకల పుష్పలతా రెడ్డి భర్త అంజిరెడ్డి | | |
| 431 ఖుష్కి/పట్టా 0.36 | మొర సంధ్య రాణి భర్త బాల్ రెడ్డి | మొర సంధ్య రాణి భర్త బాల్ రెడ్డి | 0.36 | వేపచెట్టు-04 నెమలినార-11 మొధుగ చెట్టు 02, చీమచెంత -01, సుబాబ్ -01, మరియు తాటిచెట్టు -- |
| | పుల్గాం బాల్ రెడ్డి తండ్రి పోచి రెడ్డి | పుల్గాం బాల్ రెడ్డి తండ్రి పోచి రెడ్డి | | |
| | సవిరెడ్డి సునీత భర్త సంజీవ రెడ్డి | సవిరెడ్డి సునీత భర్త సంజీవ రెడ్డి | | |
| | కోట లలిత భర్త భూపాల్ రెడ్డి | కోట లలిత భర్త భూపాల్ రెడ్డి | | |
| 432 ఖుష్కి/పట్టా 0.0950 | పుల్గాం బాల్రెడ్డి తండ్రి పోచిరెడ్డి మరియు మొర సంధ్య రాణి భర్త బాల్ రెడ్డి | పుల్గాం బాల్రెడ్డి తండ్రి పోచిరెడ్డి మరియు మొర సంధ్య రాణి భర్త బాల్ రెడ్డి | 0.0950 | వేప-07 మరియు మొధుగ-01 |
| | | మొత్తము | 1.2050 | |

సెక్షన్ 15 ( కేంద్ర చట్టం 30/2013) క్రింద భూసేకరణ పై వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన పిదప ఇట్టి ప్రకటన(డిక్లరేషన్) జారీ చేయనైనది. ఈ భూసేకరణవలన నిర్వాసితులు కానందున పునారావాసం కల్పించబడు విస్తీర్ణము శూన్యం.

భూసేకరణ తల పెట్టిన భూమిలో, బొగ్గు, ఇనుము, ప్లేట్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, అ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

పైన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క నమూన ప్రత్యేక ఉప కలెక్టరు (భూసేకరణ), యాదాద్రి-భువనగిరి జిల్లా నందు కార్యాలయపు పనివేళలనందు చూసుకోనవచ్చును.

సం/ ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే) ఆర్.అండ్ ఆర్, విభాగము - 2, ఇరిగేషన్ ప్రాజెక్టు, యాదాద్రి భువనగిరి జిల్లా
సం/ అదనపు కలెక్టర్ యాదాద్రి భువనగిరి
సం/ జిల్లా కలెక్టర్ యాదాద్రి భువనగిరి

DIPR.Ro.No.525/LA-PP/ADVT/PUB/2025-26



# విఘ్నేశ్వరుని పూజకు పత్రులు ప్రసాదాలు

శ్రావణమాసం పెళ్లిళ్ల సందడితో ముగిశాక వచ్చేది భాద్రపద మాసం. భాద్రపద మాసమంటే అందరికీ చాలా ఇష్టం. పిల్లలకు పెద్దలకు, అందరికీ ఎంతో ఇష్టమైన గణపతి అందరి ఇళ్లలోకి విచ్చేసి కొలువయ్యే మాసం భాద్రపద మాసం. ఊరూరా, వీధి వీధి వినాయక విగ్రహాల పతిష్టాపన, పూజలు, వినాయకుని జయజయధ్వానాలు మిన్నంటుతాయి. వినాయక చవితి అంటే మొదటిగా గుర్తివచ్చేవి బారి గణనాధుని విగ్రహాలు, అంబరానంటే సంబరాలు. విఘ్నాలు తొలగించే వినాయకుడు ఎప్పుడూ ప్రథమ పూజ అందుకుంటాడు. అలాంటి వినాయకుడిని ప్రతిష్టించి ప్రత్యకంగా పూజ చేయడం అంటే ఎంతో పెద్ద సంబరం. వినాయకచవితిలో భాగంగా వినాయకుడిని విభిన్నంగా అందరూ పత్రితో పూజ చేస్తారు. ఈ పత్రికి చాలా ప్రాముఖ్యత ఉంది. కొందరు దొరికినవి ఏవో తెచ్చి సంప్రదాయం కోసం పూజను ఏదోలా కానిచ్చేస్తుంటారు. అయితే వినాయకచవితి పూజకు ఉపయోగించే పత్రి 21 రకాల మొక్కల నుండి సేకరించబడుతుంది. వీటి తర్వాత అత్యంత ముఖ్యమైనవి బొజ్జగణపయ్య గణపయ్య పెట్టిన ప్రసాదాలే. లంబోదరుడు భోజనప్రియుడు.. ఆయనకు ఇష్టమైన ప్రసాదాలు తయారు చేసి.. అందిస్తే కోరిన కోరికలు నెరవేరుస్తాడు. మరి పత్రులు - ప్రసాదాలు గురించి ఓ సారి పరికిస్తే...

**వాడ వాడ లా కొలువైన వినాయక విగ్రహాలు**
**ప్రత్యక పూజలతో మిన్నంటిన సంబరాలు**
**గణపతి బప్పా మోరియా జయజయధ్వానాలు**

**వినాయకచవితి గురించి తెలిసిన ప్రతి ఒక్కరికీ వినాయకుడు కడుపు నిండుగా కుడుములు తిని నడుస్తూ కిందపడిపోతే చంద్రుడు నవ్వడం అనే కథ తెలిసే ఉంటుంది. ఆ చంద్రునికి పార్వతీదేవి శాపం ఇవ్వడం, ప్రాయశ్చిత్తంగా వినాయక చవితి రోజు మాత్రమే శాపాన్ని పరిమితం చేయడం కూడా తెలిసే ఉంటుంది. పండుగ, పండుగ వెనుక కథ వినాయకుడి రూపం గురించి చాలా ఆసక్తికరమైన విషయాలు ఎంతోమంది చెబుతూ ఉంటారు.**

**తాత్విక వివరణ:** వినాయకుని ఆకారం గురించి ఎన్నో చెబుతారు. ఆయన బొజ్జ, తల, తొండం, దంతం, వాహనం,చేతిలో ఉండే ఆయుధాలు. వీటన్నింటిలో కూడాఏనుగు తొండం, పెద్దబొజ్జ, ఎలుక వాహనంఇవి ప్రధానంగా కనిపించే స్వరూప విశేషాలు. వినాయకుని ఆకారం గురించి చెప్పుకుంటే దేవనాగరి లిపిలో “ఓం”ను పోలి ఉన్నట్టుగా చెబుతారు. “ఓం”ను అందరూ ప్రణవం అని పిలుస్తారు. ఇది చిత్రకారులను సంతోషపెట్టేవిషయం కావచ్చు. ఎందుకంటే చిత్రకారులు తమ చిత్రకళలో ఓంకారంలో వినాయకుడిని చూపిస్తూ బోలెడు బొమ్మలు గీస్తారు. వాటికి లెక్కలేదని చెప్పవచ్చు. చాలామంది చిత్రకారులు వినాయకుని బొమ్మలు గీయడంలో విశేషమైన ప్రతిభను ప్రదర్శిస్తారు. ఇక వినాయకుని విశిష్టతను ఒకసారి పరిశీలిస్తే ఆయనతొండము “ఓం” కారానికి సంకేతమని చెబుతారు. ఓంకారమే అన్నిటికీ మూలం.వినాయకుని తల మొదట అందరిలాగే ఉండేది. కాని శివుడు ఆయన తలను ఖండించాక ఏను గ౨ ం తలను తెచ్చిపెట్టారు. ఈయన ఏనుగు తలజ్ఞానానికీ, యోగానికీ చిహ్న మ ట.తల ఏనుగుదే కానీ శరీరం మాత్రం మానవులదే. ఈ మనిషి శరీ రం మాయను సూచిస్తుంది. ఈ శరీరం ప్రకృతికి నిలయం. మనిషిలో ప్రకృతి, ప్రకృతిలో మనిషి అంతర్భాగం. అదే వినాయకుని శరీరంలో అంతరార్థం. వినా యకుని చేతిలో పరశువు ఉంటుంది. ఇది మనిషిలో ఉన్న అజ్ఞానమును ఖండిం చడానికి సంకేతం. వినాయకునిచేతిలో ఉండే పాశము వలనే అందరికీ అన్ని పనులలో విఘ్నాలు తొలగుతున్నాయి. ఎందుకంటే సకల విఘ్నా లను కట్టి పడేసే సాధనమే ఈ పాశము.ఏకదంతం అని అందరూ ప్రార్థన చేసే వినాయకునికి మొదట ఉన్నది రెండు దంతములు. అయితే ఒక దంతం విరిగిపోవడం అందరికీ తెలిసినదే. ఈ విరిగిన దంతము త్యాగానికి చిహ్నాము. వినాయకుని దగ్గరుండే మాల జ్ఞాన సముపార్జనకు మూలం.ఈయన చెవులు చాలా పెద్దవి. ఈ పెద్ద చెవుల వెనుక కూడా ఎంతో గొప్ప అంతరార్థం ఉంది. అదే మ్రొక్కులు వినే కరుణామయుడుగా వినాయకుడిని నిలబెట్టింది.వినాయకుని పొట్టపై నాగ బంధము ఉంటుంది. ఈ నాగబంధం శక్తికి, కుండలినికి సంకేతము. దైవ ఉపాసనలో ఇది చాలా శక్తివంతమైనది. ప్రతి ఒక దేవుడికి ఏదో ఒక జంతువు వాహనంగా ఉంటుంది. అలాగే వినాయకుడి వాహనం ఎలుక. అంత పెద్ద బొజ్జ గణపయ్యకు ఇంత చిన్న ఎలుక వాహనం చాలా వింతగా అనిపించినా దాని వెనుక ఉన్న అంతరార్థం చాలా గొప్పది. జ్ఞానికి అన్ని జీవుల పట్ల సమభావము ఉండాలి అనే విషయాన్ని ఈ ఎలుక వాహనం నుండి తెలుసుకోవాలి. ఇవీ వినాయకుని రూపంలో అందరూ తెలుసుకోవలసిన గొప్ప విషయాలు.

## వినాయక పత్రి పేర్లు



వినాయకుడిని వినాయకచవితి రోజు పత్రి పెట్టి పూజిస్తే కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం ఆయనకు సమర్పించే 21 రకాల మొక్కల పేర్లు ఇవే..



**మాచీ పత్రం :-** మాచ పత్రి అనేది తెలుగు పేరు. దీని ఆకులు చామంతి పువ్వు ఆకుల్లా ఉంటాయి. కానీ సువాసన వస్తాయి. వీటిని వినాయకచవితి పూజలో తప్పనిసరిగా భాగం చేస్తారు.



**దూర్వా పత్రం:-** దూర్వా పత్రం అనగానే చాలామంది గుర్తుపట్టలేరు కానీ గరిక అనగానే గుర్తుపడతారు. ఇందులో రెండు రకాలు ఉంటాయి. ఒకటి తెల్ల గరిక, మరొకటి నల్ల గరిక. ఇవి గడ్డిజాతికి చెందిన మొక్కలు. వినాయకుడికి గరిక అంటే ఎంతో ఇష్టం.



**ఆపామార్గ పత్రం :-** దీన్ని కూడా ఇలా పిలవగానే గుర్తుపట్టలేరు. కానీ ఉత్తరేణి అని అంటే ఆయుర్వేదం పరిచయం ఉన్నవారు గుర్తుపడతారు. దీని ఆకులు గుండ్రంగా ఉంటాయి. గింజలు ముళ్లను కలిగి ఉంటాయి. ఆయుర్వేదంలో ఉత్తరేణికి చాలా ప్రాధాన్యత ఉంది.



**బృహతీ పత్రం :-** ఈ పత్రాన్ని ములక అని పిలుస్తారు. ఇందులో రెండు రకాలుంటాయి. ఒకటి చిన్న ములక, రెండోది పెద్ద ములక. ఈ ఆకులు వంకాయ ఆకుల తరహాలో తెల్లని చారలతో గుండ్రని పండ్లతో కనిపిస్తాయి.



**దుత్తూర పత్రం:-** ఉమ్మెత్తనే దుత్తూర పత్రం అంటారు. ఇది వంకాయ జాతికి చెందిన మొక్క. ముళ్లు ఉంటాయి. వంకాయ రంగు పూలు పూస్తాయి. అందరికీ ఉమ్మెత్త పువ్వు గురించి సైన్స్ పాఠంలో పరిచయం ఉండనే ఉంటుంది.



**తులసి :-** దీని గురించి తెలియనిది ఎవరికి. సాక్షాత్తు విష్ణుమూర్తి భార్యనే తులసిగా భావిస్తారు, మహాలక్ష్మి తులసిలో కొలువై ఉంటుందని నమ్మకం కూడా. మహి ళలు నిత్యం తులసి మొక్కకు పూజలు చేస్తారు. ఇవే మొక్క ఆకులను వినాయకుడి పత్రిలోనూ వాడుతారు.



**బిల్వ పత్రం :-** శివ నామ స్మరణ చేసే ప్రతి ఒక్కరికీ బిల్వపత్రం గురించి తెలిసి ఉంటుంది. మారేడు ఆకునే బిల్వ పత్రం అంటారు. ఇవి మూడు ఆకులు ఒక ఆకుగానే ఉంటాయి. శివుడికి బిల్వ పత్రాలు చాలా ఇష్టం. వినాయకుడి తండ్రి అయిన పరమేశ్వరుడి ఇష్టమైన ఈ ఆకులను వినాయకుడి పూజలో వాడుతారు.



**బదరీ పత్రం :-** అందరికీ వెంటనే గుర్తురాక పోవచ్చు కానీ రేగు చెట్టు అనగానే అందరికీ గుర్తొస్తుంది. రేగు చెట్టు ఆకులు పత్రిలో భాగం.



**చూత పత్రం :-** మామిడి చెట్టు ఆకును చూత పత్రం అంటారు. ఈ మామిడాకులు ప్రతి శుభకార్యంలో ఇండ్లకు తోరణా లు కట్టడం కోసం ఉపయోగిస్తారు. అయితే వినాయ క చవితి పూజలో భాగం చేస్తారు ఇక్కడ.



**కరవీర పత్రం :-** ప్రతి ఇంటి పెరటిలో పెంచుకునే గన్నేరు చెట్టు గురించి అందరికీ తెలిసినదే. గన్నేరు ఆకులనే కరవీర పత్రాలు అంటారు. ఇవి తెలుపు, ఎరుపు, పసుపు రంగు పూలను పూస్తాయి.



**మరువక పత్రం :-** దీన్ని ధవనం, మరు వం అని పిలుస్తారు. పూలను దండగే కట్టేటప్పుడు మధ్యలో ఈ ఆకులను చేర్చి కడితే మరింత అందం గా, మరెంతో సువాసనను వెదజల్లుతాయి. మరువక పత్రాలు ఎంతో మంచి సువాసనను కలిగి ఉంటాయి.



**శమీ పత్రం :-** ప్రతి గుడిలో జమ్మివృక్షం ఉంటుంది. జమ్మి చె ట్టు ఆకును శమీ పత్రం అంటారు. దసరా సమయంలో ఈ చెట్టుకు ప్రత్యేకపూజలు చేస్తారు. ఈ మొక్క ఆకులను వినాయకుడి పత్రిలోనూ ఉంచుతారు.



**విష్ణుక్రాంత పత్రం :-** ఈ మొక్కకు నీలం, తెలుపు రంగు పూలు పూస్తాయి. కొందరు దీన్ని ఆయుర్వేద ఔషధం తయారుచేయడానికి వాడతారు.



**సింధువార పత్రం :-** దీన్ని వావిలి ఆకు అని కూడా పిలుస్తారు. వాత రోగాలను తగ్గించే అద్భుత ఔషధం ఇది. వినాయకపూజలో వావిలికి స్థానం ఉంది.



**అశ్వత్థ పత్రం :-** రావి ఆకులను అశ్వత్థ పత్రం అని అంటారు. సంసారాన్ని అశ్వత్థ వృక్షంతో పిలుస్తారు భగవద్గీతలో కృష్ణుడు. రావి చెట్టుకు పూజలు చేసినట్లుగానే దాని ఆకులను గణేషుడి పూజ కోసం ఉపయోగిస్తారు.



**దాడిమీ పత్రం :-** ఎన్నో ఆరోగ్యాలు చేకూర్చే దానిమ్మ అందరికీ తెలుసు. దానిమ్మ చెట్టు ఆకును దాడిమీ పత్రం అంటారు.



**జాజి పత్రం :-** మల్లె పువ్వు జాతికి చెందిన మొక్క సన్నజాజి. ఈ జాజి మొక్క ఆకులను వినాయకుడి పూజకు వాడుతారు.



**అర్జున పత్రం :-** మద్ది చెట్టు ఆకులను అర్జున పత్రం అని పిలుస్తారు. ఇ వి మర్రి ఆకుల మాదిరిగా ఉంటాయి. ఈ వృక్షాలు ఎక్కువగా అడవుల్లో పెరుగుతాయి.



**దేవదారు పత్రం :-** దేవదారు చెట్ల గురించి ప్రాచీన కవులు ఎంతో గొప్ప వర్ణనలు చేస్తూ ఎన్నో గొప్ప కావ్యాలు రచించారు. ఎస్ దేవదారు చెట్లు ఎత్తుగా పెరుగుతాయి. ఈ చెట్టు దేవతలకు ఎంతో ఇష్టం. ఆ చెట్టు ఆకులను వినాయకుడి పత్రిలో ఉపయోగిస్తారు.



**గండకీ పత్రం :-** ఈ మొక్క తీగ జాతికి చెందినది. గడ్డిలా ఉంటుంది. దీన్ని లతాదూర్వా మొక్క అని కూడా అంటారు. ఈ ఆకులను వినాయకుడి పూజలో వాడుతారు.



**అర్క పత్రం :-** జిల్లేడు మొక్క ఆకులను అర్క పత్రాలు అంటారు. వినాయకుడు జిల్లేడు చెట్టులో కొలువై ఉంటాడని చెబుతారు. అటువంటి తెల్లజిల్లేడు మొక్క ఆకులను వినాయకుడి పత్రిలో ఉంచుతారు.

**భాద్రపదమాసంలో వానలు పడుతూ, ఎక్కడికక్కడ చిత్తడిగా, బురదగా ఉంటుంది. జ్వరాలు వ్యాపించి అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. వినాయక పత్రి వల్ల ఎన్నో ఔషధ మొక్కలు ఇంట్లోకి వచ్చినట్టు అవుతాయి. వినాయక విగ్రహాన్ని తొమ్మిది రోజులు ఉంచకపోయినా పూజచేసిన పత్రిని మాత్రం తొమ్మిదిరోజులు ఉంచుకోవాలి. దానివల్ల మనం పీల్చే గాలి ఔషద గుణాలు నిండి ఆరోగ్యాన్ని చేకూర్చుతుంది.**



## వినాయక చవితి గణపతికి ప్రసాదాలు

**మరి గణపతికి ఇష్టమైన ప్రసాదాలేంటో.. వాటిని ఎలా తయారు చేయాలో చేసేద్దాం రండి..**



**ఉండ్రాళ్లు:** గణనాధునికి అత్యంత ప్రీతికరమైన నైవేద్యం పాల ఉండ్రాళ్లు తయారీకి కావాల్సిన పదార్థాలు బియ్యపు పిండి : కప్పున్నర, పాలు : 2 1/2 కప్పులు, చక్కెర : 100 గ్రా, యాలకుల పొడి : చిటికెడు, సాబుదానా(సగ్గుబియ్యం) : 3 టేబుల్ స్పూన్స్, నూనె : పావు టీస్పూన్. ఒక గిన్నెలో తగినన్ని(ఒక కప్పు బియ్యం పిండికి రెండు కప్పులు)నీళ్లు, నూనె పోసి మరిగించాలి. అందులో బియ్యపు పిండి వేసి ఉండలు లేకుండా కలిపి కొద్దిగా చేతులకు నూనె రాసుకొని పిండిని చిన్న ఉండలుగా చేసుకొని పక్కన పెట్టుకోవాలి. తర్వాత ఇడ్లీ పాత్రలో కొన్ని నీళ్లు పోసి పక్కన పెట్టిన ఉండలను ఆవిరి మీద వీటిని ఉడికించిన తర్వాత ఈ లోపు గిన్నెలో పాలు పోసి మరిగించాలి. తర్వాత పాలల్లో సాబుదానా ఓ పావుగంట నానబెట్టుకోని చక్కెర, యాలకుల పొడి వేసి సన్నని మంటమీద పది నిమిషాలు ఉడికించాలి. కొద్దిగా బియ్యం పిండి వేసి చిక్కగా అయ్యేలా చూడాలి. ఆ తర్వాత ఉడికించిన ఉండ్రాళ్లను వేసి సన్నని మంట మీద నాలుగు నిమిషాలు ఉంచి దించేయాలి.



**పులిహోర:** గణేశునికి ఇష్టమైన చింతపండు పులిహోరకి కావాల్సినవి : బియ్యం : ఒక కప్పు, చింతపండు: కొద్దిగా, పసుపు : ఒక టేబుల్ స్పూన్, పల్లీలు : 3 టేబుల్ స్పూన్స్, ఆవాలు : ఒక టీ స్పూన్, శెనగపప్పు : ఒక టేబుల్ స్పూన్, జీలకర్ర : ఒక టేబుల్ స్పూన్, ఎండు మిరపకాయలు : 4, నూనె, ఉప్పు : తగినంత, పచ్చిమిర్చి-4, మిరియాలు- ఒక టేబుల్ స్పూన్ కరివేపాకు-తగినంత. మొదటిగా చింతపండును వేడి నీళ్లు పోసి నానబెట్టాలి. తర్వాత బియ్యాన్ని కడిగి కాసేపు నానబెట్టిన తర్వాత అన్నం కొంచెం పొడిపొడిగా వండాలి. తర్వాత ఒక పెద్ద గిన్నెలో చింతపండు రసం, కొన్ని నీళ్లు, నాలుగు పచ్చిమిర్చి, కొన్ని మిరియాలు, పసుపు, కొద్దిగా ఉప్పు, కొద్దిగా నూనె పోసి.. చిక్కగా ఉడికించాలి. ఈలోపు కడాయిలో నూనె పోసి ఆవాలు, శెనగపప్పును వేయించి ఇందులోనే జీలకర్ర, పల్లీలు, ఎండుమిరపకాయలు, కరివేపాకు వేసి ఒక నిమిషం పాటు వేగిన తర్వాత ప్లేట్లోకి తీసుకోవాలి. తర్వాత పులిహోర కలపడానికి వీలుగా ఉండే ప్లేట్ తీసుకుని అందులో ఉడికించిన అన్నం, కొద్దిగా నూనె, కొంచెం పసుపు వేసి కలుపుకోన్న తర్వాత దానిలో ఉడికించిన చింతపండు రసం, ఉప్పు తగినంత వేసుకుని మరొకసారి కలుపుకోవాలి. తర్వాత అంతకుముందు నూనెలో వేయించుకున్న పల్లీలు, జీలకర్ర, శెనగపప్పు, ఆవాలు, ఎండుమిరపకాయలు, కరివేపాకును వేసి గా కలపాలి.



**మోదక్:** మోదక్ కూడా పెట్టవచ్చు. దీనికి కావాల్సిన పదార్థాలు : బియ్యపు పిండి : ఒక కప్పు, నెయ్యి : 3 టీస్పూన్స్, బెల్లం తురుము : ఒక కప్పు, కొబ్బరి తురుము : 2 కప్పులు, యాలకులు : 3,ఉప్పు : చిటికెడు. ముందుగా కడాయిలో నెయ్యి, బెల్లం, కొబ్బరి తురుము వేసి కాలుతూ అవసరమైతే కొద్దిగా నీళ్లు పోసి అందులో యాలకులు వేసి రెండు నిమిషాలు ఉంచి దించేయాలి. తర్వాత ఒక గిన్నెలో నీళు పోసి మరిగించి దానిలో ఉప్పు, నెయ్యి వేసి కాసేపు ఉంచి దించి చల్లారక ముందే బియ్యం పిండి వేసి ఉండలు కట్టకుండా పూరీ పిండిలా కలుపుకోని దీన్ని చిన్న ఉండలుగా చేసి పెట్టుకోవాలి. వీటిని చిన్న దొప్పలా చేసుకోని దీంట్లో బెల్లం మిశ్రమాన్ని ఉంచి మళ్లీ బంతిలా లేదా మనకు నచ్చిన రీతిలో ముడుచుకోవచ్చు. తర్వాత ఇడ్లీ పాత్రలో ఒక గుడ్డ వేసి సిద్ధం చేసిన మోదక్లను సుమారు పది నిమిషాల పాటు ఆవిరి ఉడికించి గణపయ్యకు నైవేద్యంగా పెట్టాలి.



**రవ్వలడ్డు:** రవ్వలడ్డుకి కావాల్సిన పదార్థాలు బొంబాయి రవ్వ : ఒక కప్పు, చక్కెర : ఒక కప్పు, ఎండు కొబ్బరి పొడి : అర కప్పు, పాలు : పావు కప్పు, యాలకులు : 4, నెయ్యి : 3 టేబుల్ స్పూన్స్, జీడిపప్పు : 10, కిస్మిస్ : 10. చక్కెర, యాలకులను మిక్సీలో వేసి మెత్తటి పొడిగా గ్రైండ్ చేసుకోని పక్కన పెట్టాలి.తర్వాత కడాయిలో కొద్దిగా నెయ్యి వేసి కిస్మిస్, జీడిపప్పులను గోల్డెన్ కలర్ వచ్చేవరకు వేయించుకోని ఓ ప్లేటులోకి తీసి పక్కన పెట్టాలి. అదే బాండీలో మిగతా నెయ్యి వేసి స్లిమ్లో రవ్వ రవ్వ రంగు మారే వరకు వేయించుకోవాలి. తర్వాత పక్కన పెట్టిన చక్కెర, యాలకుల పొడి, వేయించుకున్న కిస్మిస్, జీడిపప్పులను వేసి బాగా కలిపి చివరగా పాలు వేసి మరికొద్దిసేపు కలుపుకోని స్టౌ మీది నుంచి దించి వేడిగా ఉన్నప్పుడే చేతికి నెయ్యి రాసుకొని లడ్డూలు చేసుకోవాలి. చల్లగా అయితే లడ్డూలు చేయడం కష్టం.



**స్వీట్ పొంగల్:** స్వీట్ పొంగల్కి కావాల్సిన పదార్థాలు బియ్యం : అర కప్పు, పెసరపప్పు: అర కప్పు, బెల్లం తురుము : అర కప్పు, యాలకుల పొడి : చిటికెడు, పచ్చ కర్పూరం : చిన్నది, నెయ్యి : 3 టేబుల్స్పూన్, జీడిపప్పు : 12, కిస్మిస్ : 12, లవంగాలు : 2, ఎండు కొబ్బరి ముక్కలు : 2 టేబుల్ స్పూన్స్. కుక్కర్లో పెసర పప్పు వేయించుకొని ఇందులోనే బియ్యం పోసి కలిపి బాగా కలిపి, నీళ్లు పోసి రెండు విజిల్స్ వచ్చే వరకు ఉడికించి పక్కన పెట్టుకోవాలి. తర్వాత పెద్ద గిన్నెలో బెల్లం, నీళ్లు పోసి సన్నని మంటమీద చిక్కగా పాకంలా చేసుకొని పక్కన ఉంచాలి. ముందుగా ఉడికించి పెట్టుకొన్న అన్నం, పెసరపప్పును మరీ మెత్తగా కాకుండా పప్పు గుత్తితో మెదిపి బెల్లం పాకం, యాలకుల పొడి వేసి బాగా కలిపి స్టౌ మీద పెట్టి సన్నని మంటమీద రెండు నిమిషాలు ఉంచాన తర్వాత నెయ్యి వేసి కలపాలి. ఇది అయ్యేలోపు.. చిన్న కడాయిలో నెయ్యి వేసి జీడిపప్పు, కిస్మిస్, లవంగాలు, కొబ్బరి ముక్కలను వేసి వేయించుకోవాలి. వీటన్నింటిని ఉడు కుతున్న పొంగల్లో వేసి రెండు నిమిషాలు ఉంచి దించేస్తే సరి. దించేముందు పచ్చ కర్పూరం వేసి కలపాలి.



**అప్పాలు:**అప్పాలకి కావాల్సిన పదార్థాలు బొంబాయి రవ్వ: ఒక కప్పు, చక్కెర : 3/4 కప్పు, యాలకులు : 3, నెయ్యి : 5 టేబుల్స్పూన్స్, నూనె : తగినంత రవ్వ అప్పాలు తయారీకి కావాల్సిన పదార్థాలు. ఒక గిన్నెలో రెండు కప్పుల నీళ్లు పోసి మరుగుతున్నప్పుడు.. కొద్దిగా నెయ్యి వేసి రెండునిమిషాల తర్వాత రవ్వవేసి ఉండలు కట్టకుండా కలిపి సన్నని మంటమీద 5 నిమిషాలు మూత పెట్టి ఉంచి దించేయాలి. కాస్త చల్లారనిచ్చి చక్కెర, యాలకుల పొడి వేసికలపాలి. మళ్లీ స్టౌ మీద పెట్టి సన్నని మంట మీద రెండు నిమిషాలు ఉంచాలి. కలిపినప్పుడు తప్ప.. మిగతా సమయంలో మూత పెట్టే ఉంచి ఐదు నిమిషాలు తర్వాత దిం చేయాలి. ఆ తర్వాత వీటిని చిన్న ఉండలుగా చేసి చేతికి నెయ్యి రాసుకొని వీటిని అప్పాల్లా ఒత్తుకోవాలి. ఇలా పిండి మొత్తం చేయాలి. ఆ తర్వాత బాండీలో నూనె పోసి అప్పాలను బంగారు రంగు వచ్చేవరకు వేయించాలి.



# మీరాబాయి చానుకు బంగారు పతకం

### కామన్ వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్స్‌లో కైవసం




టోక్యో ఒలింపిక్స్ రజత పతక విజేత మీరాబాయి చాను కామన్ వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్స్లో బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. అహ్మదాబాద్ వేదికగా జరుగుతున్న ఈ పోటీల్లో భాగంగా ఆమె సోమవారం మొత్తం 193 కిలోల (84 కిలోలు ం 109 కిలోలు) బరువును ఎత్తింది. టోటల్, స్నాచ్, క్లీన్ అండ్ జెర్క్ రికార్డులను మీరాబాయి చాను బద్దలు కొట్టింది. మహిళల 48 కిలోల విభాగంలో ఆమె ప్రథమ స్థానంలో నిలిచింది. 84 కిలోల తన ప్రారంభ స్నాచ్ ప్రయత్నంలో మీరాబాయి కాస్త అసౌకర్యానికి గురైంది. ఆమె కుడి మోకాలిలో నొప్పి రావడంతో ఇబ్బందిపడింది. కానీ ఆమె తన పట్టువిడవకుండా రెండో ప్రయత్నంలో దీన్ని క్లియర్ చేసింది. అయితే 89 కిలోల మూడో ప్రయత్నంలో ఆమె విఫలమైంది. తదుపరి ప్రయత్నంలో ఆమె క్లీన్ అండ్ జెర్క్లో ఏకంగా 105 కిలోల బరువును ఎత్తింది. తరువాత దాన్ని109 కిలోలకు పెంచింది. అయితే 113 కిలోల చివరి ప్రయత్నాన్ని ఆమె పూర్తి చేయలేకపోయింది. అయితే టోటల్, స్నాచ్, క్లీన్ అండ్ జెర్క్ రికార్డులను బద్దలుగొట్టిన ఆమె గోల్డ్ను కైవసం చేసుకుంది. మలేషియా క్రీడాకారిణి ఐరీన్ హెన్రీ 161 కిలోలు (73 కిలోలు ం 88 కిలోలు) ఎత్తి రజతం గెలుచుకుంది. వేల్స్ క్రీడాకారిణి నికోల్ రాబర్ట్స్150 కిలోలు ఎత్తి (70 కిలోలు ం 80 కిలోలు) కాంస్యం సాధించింది.

**గ్రేట్ అచీవ్మెంట్ :** 31 ఏళ్ల మీరాబాయి పారిస్ ఒలింపిక్స్లో ఆడిన తర్వాత 49 కిలోల విభాగం నుంచి దిగువకు వచ్చింది. అయితే ఇకపై ఈ విభాగం ఒలింపిక్స్లో కనిపించదు. మీరాబాయి చాను గత ఆగస్టులో పారిస్ ఒలింపిక్స్లో 4వ స్థానంలో నిలిచింది. ఆ తర్వాత ఆమె మళ్లీ పోటీపడటం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. 48 కిలోల వెయిట్లిఫ్ట్ విభాగంలో ఆమె ప్రపంచ ఛాంపియన్షిప్ టైటిల్ సహా 2 కామన్వెల్త్ గేమ్స్ పతకాలు గెలుచుకుంది. అయితే ఆమె 2018 నుంచి ఈ విభాగంలో పోటీ పడలేదు.

**హాలీవుడ్ స్టార్ ప్రశంసలు :**ఇంగ్లాండ్ వేదికగా 2022 ఆగస్టులో జరిగిన కామన్వెల్త్ క్రీడల్లో వెయిట్ లిఫ్టర్ మీరాబాయి చాను భారత్కు బంగారు పతకం అందించింది. 49 కిలోల విభాగంలో స్టార్ వెయిట్ లిఫ్టర్ 201 కేజీల బరువు ఎత్తి అగ్రస్థానంలో నిలిచి స్వర్ణం సాధించింది. కాగా చానుపై హాలీవుడ్ స్టార్, 'థోర్' సినిమాతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన క్రిస్ హేమ్స్వర్త్ ప్రశంసలు కురిపించారు. ఇందుకు ఆమె యోగ్యురాలు అంటూ కొనియాడారు. పసిడి పతకం సాధించిన అనంతరం చాను ఇందుకు సంబంధించిన ఫొటోలను తన ట్విటర్ ఖాతాలో పంచుకుంటూ ఆనందం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో బరువులు ఎత్తడాన్ని ఉద్దేశిస్తూ సౌరభ్ సిన్హా అనే యూజర్ ఆమె ట్వీట్ను ట్యాగ్ చేస్తూ, 'థోర్ తన సుత్తిని వదులుకునే సమయం వచ్చింది' అంటూ ట్వీట్ చేశాడు. దాన్ని క్రిస్ హేమ్స్వర్త్ ట్విటర్ ఖాతాకు ట్యాగ్ చేశాడు. కాగా దీనిపై హాలీవుడ్ స్టార్ స్పందిస్తూ, సిక్కింకు చెందిన చానును ప్రశంసించారు. 'ఆమె యోగ్యురాలు. కంగ్రాట్స్ సైఖోమ్. నువ్వో లెజెండ్' అంటూ ట్వీట్ చేశారు. థోర్ సినిమాల్లో ప్రత్యేకమైన సుత్తితో హేమ్స్వర్త్ కనిపించిన విషయం తెలిసిందే. శక్తులు అతడికే ఉంటాయి.

# చికితకు భట్టి అభినందనలు



ప్రపంచ ఆర్చరీ యూత్ ఛాంపియన్షిప్స్లో ఇండియా తరపున చరిత్ర సృష్టించిన తెలంగాణ అమ్మాయి చికితను ప్రత్యేకంగా అభినందించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన చికిత తానిపర్తి ప్రపంచ ఆర్చరీ యూత్ ఛాంపియన్షిప్స్లో అండర్–21 మహిళల విభాగంలో స్వర్ణ పతకాన్ని సాధించడంపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. విశ్వవేదికలపైనే దేశ పతాకాన్ని రెపరెపలాడిస్తున్న తెలంగాణ బిడ్డ చికిత మరిన్ని ఘన విజయాలు అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు. శనివారం కెనడాలోని విన్నిపెగ్లో జరిగిన ఈ టోర్నమెంట్లో ఈ ఘనత సాధించిన తొలి భారతీయ క్రీడాకారిణిగా చికిత నిలిచింది దేశానికి రాష్ట్రానికి గర్వకారణమని భట్టి విక్రమార్క అన్నారు. 20 ఏళ్ల ఈ యువ ఆర్చర్ టోర్నమెంట్ అంతటా అద్భుతమైన ఫామ్ను ప్రదర్శించింది. అంతర్జాతీయ వేదికలపైన భవిష్యత్తులో సైతం చికిత ఇలాంటి అద్భుత విజయాలు సాధించి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.

# రోహిత్ నుతప్పించేందుకు కుట్ర

**● అందుకే ప్లేయర్లకు బ్రాంకో టెస్టులు ● మాజీ క్రికెటర్ మనోజ్ తివారి వివాదాస్పద వ్యాఖ్యలు**

టీమిండియా వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ పైన మాజీ క్రికెటర్ మనోజ్ తివారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు. టీమిండియా వన్డే కెప్టెన్ గా ఉన్న రోహిత్ శర్మను జట్టులోంచి తొలగించే కుట్రలు జరుగుతున్నాయని బాంబు పేల్చాడు. ఆ దిశగా భారత క్రికెట్ నియంత్రణ మండలి అడుగులు వేస్తున్నట్లు స్పష్టం చేశాడు మనోజ్ తివారి. టీమిండియా కు సెలెక్ట్ కావాలంటే యోయో టెస్ట్ మొదట ఉండేదని కానీ ఇప్పుడు బ్రాంకో టెస్ట్ తెరపైకి తీసుకు వస్తున్నారని.. ఆగ్రహం వ్యక్తం చేశాడు. రోహిత్ శర్మను వన్డే జట్టు నుంచి తొలగించేందుకే ఈ టెస్టులు తీసుకు వస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశాడు టీమిండియా మాజీ క్రికెటర్ మనోజ్ తివారి. ఇందులో గౌతమ్ గంభీర్ కుట్రలు ఉన్నట్లు కూడా ఆయన పేర్కొనడం గమనార్హం. టీమిండియా మాజీ క్రికెటర్ మనోజ్ తివారి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. మహేంద్ర సింగ్ ధోని కెప్టెన్గా ఎదుగుతున్న సమయంలోనే మనోజ్ తివారి కూడా టీమిండియాలో.. చోటు దక్కించుకునేందుకు చాలా కసరత్తులు చేశాడు. కానీ హెవీ కాంపిటీషన్ కారణంగా టీమిండియా జట్టులో మనోజ్ తివారికి పెద్దగా అవకాశాలు రాలేదు. దీంతో ఛాన్సులు దక్కించుకోలేక చివరికి అంతర్జాతీయ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించాడు తివారి. అయితే ఇండియన్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్లో మాత్రం కోల్కత్తా నైట్ రైడర్స్ లాంటి కొన్ని జట్ల తరఫున ఆడాడు. ఇక ప్రస్తుతం రాజకీయాల్లో కొనసాగుతున్న మనోజ్ తివారి%ా% మహేంద్ర సింగ్ ధోని అలాగే రోహిత్ శర్మ పై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. మహేంద్ర సింగ్ ధోనీ కారణంగానే.. 2011 సమయంలో తనకు చాన్స్ రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశాడు మనోజ్ తివారి. సెంచరీ చేసినప్పటికీ కూడా టీమిండియాలోకి తనను తీసుకోలేదని ధోనిని ఉద్దేశించి నిప్పులు చెరిగాడు టీమిండియా మాజీ క్రికెటర్ తివారి. ఇక ఇప్పుడు రోహిత్ శర్మ గురించి కూడా హాట్ కామెంట్స్ చేశాడు. రోహిత్ శర్మను జట్టులోంచి తీసివేసేందుకు భారత క్రికెట్ నియంత్రణ మండలి కుట్రలు చేస్తోందని సంచలన వ్యాఖ్యలు చేశాడు. అందుకే యోయో టెస్ట్ స్థానంలో బ్రాంకో టెస్టులు కూడా నిర్వహించేందుకు బీసీసీఐ అడుగులు వేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఈ టెస్టుల్లో రోహిత్ శర్మ పాస్ కాడని.. అందుకే ఈ టెస్ట్ లు నిర్వహించేందుకు ప్లాన్ చేస్తున్నారని మండిపడ్డాడు.



**అసలు ఏంటి ఈ బ్రాంకో టెస్టులు ?**

టీమిండియా తొలి జట్టులో స్థానం దక్కించుకోవాలంటే కచ్చితంగా యోయో టెస్ట్ పాస్ కావాల్సిందే. ఇది ఒకప్పటి మాట. కానీ ఇప్పుడు సీన్ మారిపోయింది. యోయో టెస్ట్ ఒకటే కాదు కొత్తగా బ్రాంకో టెస్ట్ పెట్టేందుకు భారత క్రికెట్ నియంత్రణ మండలి సన్నద్ధమవుతోంది. ఈ టెస్టుల ప్రకారం 20, 40, 60 మీటర్ల దూరాల మధ్య పరిగెత్తాల్సి ఉంటుంది ప్లేయర్లు. మొదట 20 మీటర్ల దూరంలో ఉన్న లక్ష్యాన్ని చేరుకున్న తర్వాత తిరిగి వెనక్కి రావలసి ఉంటుంది. అలా మొత్తం మూడు రౌండ్ల టెస్టులు నిర్వహిస్తారు. ఇలా మొత్తం 1200 మీటర్లు పరిగెత్తాల్సి ఉంటుంది.

# ఒకే బంతికి 2 సిక్సర్లు.. మొత్తంగా 16 సిక్సర్లు



ప్రస్తుతం జరుగుతున్న కేరళ టీ20 క్రికెట్ లీగ్లో టీమిండియా ఆటగాడు సంజూ శాంసన్ సిక్సర్ల వర్షం కురిపిస్తున్నాడు. రెండు మ్యాచ్లో ఏకంగా 16 సిక్సర్లు బాదాడు. తొలి మ్యాచ్లో 7 సిక్సర్లు.. రెండో మ్యాచ్లో మరింత రెచ్చిపోయి 9 సిక్సర్లు కొట్టాడు. ఆగస్ట్ 26 న త్రిస్సూర్ టైటాన్స్తో జరిగిన మ్యాచ్లో సంజూ ఓ అరుదైన ఘనత సాధించాడు. నో బాల్ అయిన ఓ బంతికి రెండు సిక్సర్లు బాది 13 పరుగులు రాబట్టాడు. ఈ మ్యాచ్లో సంజూ 46 బంతులు ఎదుర్కొని 4 ఫోర్లు, 9 సిక్సర్ల సాయంతో 89 పరుగులు చేశాడు. అంతకుముందు తొలి మ్యాచ్లో సంజూ విధ్వంసకర శతకం బాదాడు. అరైస్ కొల్లాం సైలర్స్పై 51 బంతుల్లో 14 ఫోర్లు, 7 సిక్సర్ల సాయంతో 121 పరుగులు చేశాడు. సంజూ బీభత్సం ధాటికి సైలర్స్పై అతడు ప్రాతినిథ్యం వహిస్తున్న కొచ్చి బ్లూ టైగర్స్ 4 వికెట్ల తేడాతో గెలుపొందింది. చివరి బంతికి ఆరు పరుగులు అవసరం కాగా.. ఆషిక్ సిక్సర్ కొట్టి టైగర్స్ను విజయతీరాలు దాటించాడు. త్రిస్సూర్ టైటాన్స్తో ఇవాళ జరిగిన మ్యాచ్లోనూ ఇంచుమించు ఇలాంటి డ్రామానే చోటు చేసుకుంది. అయితే గెలిచింది మాత్రం సంజూ జట్టు కాదు. సంజూ విధ్వంసం తర్వాత బ్లూ టైగర్స్ త్రిస్సూర్ ముందు 189 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. ఛేదనలో టైటాన్స్ వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయినప్పటికీ.. ఓపెనర్ అహ్మద్ ఇమ్రాన్ (72) ఒంటరిపోరాటం చేసి గెలుపుపై ఆశలు కోల్పోకుండా చేశాడు. ఇమ్రాన్ ఔటయ్యాక టైటాన్స్ను గెలిపించే బాధ్యత కెప్టెన్ సిజిమోన్ జోసఫ్ (42 నాటౌట్), అర్జున్ (31 నాటౌట్) తీసుకున్నారు. చివరి 5 ఓవర్లలో గెలుపుకు 66 పరుగులు అవసరమైన దశలో సిజిమోన్, అర్జున్ చెలరేగి ఆడారు. వరుసగా ఓవర్కు 12, 16, 13, 10, 15 పరుగులు పిండుకున్నారు. చివరి 3 బంతులకు 12 పరుగులు అవసరమైన తరుణంలో సిజిమోన్ సిక్సర్, డబుల్, బౌండరీ బాది తన జట్టును గెలిపించాడు. ఈ మ్యాచ్లో సంజూ ఔటైన తర్వాత బ్లూ టైగర్స్ ఇన్నింగ్స్ లయ తప్పింది. సంజూను ఔట్ చేసిన తర్వాత అజినాస్ అనే బౌలర్ వరుసగా మరో రెండు వికెట్లు తీసి హ్యాట్రిక్ నమోదు చేశాడు. సంజూ క్రీజ్లో ఉన్నంత సేపు టైగర్స్ స్కోర్ 200 పరుగుల మార్కును తాకేలా కనిపించింది. అయితే సంజూ ఔట్ కావడంతో పాటు ఆతర్వాత వరుసగా వికెట్లు కోల్పోవడంతో టైగర్స్ 188 పరుగులకే పరిమితమైంది. ఇదిలా ఉంటే, ఆసియా కప్ కోసం ఎంపిక చేసిన భారత జట్టులో సంజూ శాంసన్కు చోటు దక్కిన విషయం తెలిసిందే. అయితే తుది జట్టులో అతని స్థానంపై మాత్రం అనుమానాలు నెలకొన్నాయి. రెగ్యులర్ ఓపెనర్గా శుభ్మన్ గిల్ రీఎంట్రీ ఇవ్వడమే ఇందుకు కారణం. గిల్.. అభిషేక్ శర్మతో కలిసి ఇన్నింగ్స్ను ప్రారంభిస్తాడని టీమిండియా మేనేజ్మెంట్ సంకేతాలిచ్చింది. ఒకవేళ సంజూను తుది జట్టులో తీసుకున్నా మిడిలార్డర్లో బ్యాటింగ్కు పంపే అవకాశం ఉంది. అయితే మిడిలార్డర్లో అతడికి అంత మంచి ట్రాక్ రికార్డు లేదు. కేరళ లీగ్లో ఓపెనర్గా సంజూ భీకర ఫామ్ను చూసిన తర్వాత టీమిండియా మేనేజ్మెంట్ ఏ నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

# ఆసియా కప్ మ్యాచ్‌లకు 'ఫ్రీ ఎంట్రీ'

### టీమ్‌ఇండియా ఫ్యాన్స్‌కు బంపర్ ఆఫర్




టీమ్ఇండియా ఫ్యాన్స్కు గుడ్న్యూస్. 2025 హాకీ ఆసియా కప్ టోర్నమెంట్కు ఉచితంగా పాసులు పొందే అవకాశం దక్కనుంది. ఈ ప్రతిష్ఠాత్మకమైన టోర్నీకి ఈసారి భారత్ ఆతిథ్యం ఇస్తోంది. ఆగస్టు 29న ప్రారంభం కానున్న టోర్నీ సెప్టెంబర్ 7న ఫైనల్ మ్యాచ్తో ముగుస్తుంది. ఈ మ్యాచ్లన్నీ బిహార్ వేదికగా జరగనున్నాయి. ఈ నేపథ్యంలో టోర్నీకి అభిమానులకు ఉచిత ప్రవేశం కల్పించాలని హాకీ ఇండియా నిర్ణయించింది.

**ఫ్రీ ఎంట్రీ పాసులు :** బిహార్లోని రాజ్గిర్ హాకీ స్టేడియంలో ఆసియా కప్ మ్యాచ్లు జరుగుతాయి. దేశంలో హాకీకి మరింత ప్రాధాన్యం కల్పించాలన్న ఉద్దేశంతో హాకీ ఇండియా ఫ్రీ ఎంట్రీ కల్పించనుంది. ఈ మేరకు అభిమానులు వెబ్సైట్ ద్వారా ఆసియా మ్యాచ్లకు ఉచిత పాసులు పొందవచ్చని హాకీ ఇండియా పత్రికా ప్రకటనలో తెలిపింది. ఈ ప్రాసెస్ ముగిసిన తర్వాత, ఎంట్రీ లభించిన అభిమానులకు వర్చువల్ టికెట్ ఇవ్వనున్నట్లు పేర్కొంది. అభిమానులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ ప్రక్రియను అందించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపింది.

**ఫ్రీ ఎందుకంటే?**

పురుషుల ఆసియా కప్ టోర్నీని రాజ్గిర్లో నిర్వహించడం భారత హాకీకి ఒక చరిత్రాత్మకం అని హాకీ ఇండియా అధ్యక్షుడు దిలీప్ తుర్కి అన్నారు. అలాగే ప్రతి అభిమాని ఈ జర్నీలో భాగం కావాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. కుటుంబాలు, విద్యార్థులు, యువ ఆటగాళ్లు ప్రపంచ స్థాయి హాకీని ప్రోత్సహించడానికే ఫ్రీ ఎంట్రీ కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. దీని ముఖ్య అదే అని చెప్పారు. అలాగే దేశంలో హాకీ క్రీడను ప్రోత్సహించడానికి తామెంతో కృషి చేస్తామని అన్నారు. ఇది ఒక ఆట మాత్రమే కాదని, ఇది ఒక క్రీడా సంబరం అని పేర్కొన్నారు.

**విజేతకు నేరుగా 2026 ప్రపంచ కప్కు అర్హత :** 2026 హాకీ వరల్డ్కప్ టోర్నమెంట్ కూడా క్వాలిఫయర్ రౌండ్లోనే జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఆసియా కప్లో విజేతగా నిలిచిన జట్టుకు 2026 వరల్డ్కప్నకు నేరుగా అర్హత లభిస్తుంది. ఈ టోర్నీలో మొత్తం 8 జట్లు పాల్గొననున్నాయి. ఈ ఎనిమిది జట్లను రెండు గ్రూపులుగా విభజించి పోటీలు నిర్వహిస్తారు.

**పాల్గొనే జట్లు ఇవే :** భారత్‌జి,జపాన్‌జి,చైనాజి,కజకిస్థాన్‌జి,మలేసియాజి,కొరియాజి,బంగ్లాదేశ్,చైనీస్ తైపీ

**వైదొలిగిన పాకిస్థాన్!**

అయితే ఈ టోర్నీలో పాకిస్థాన్, ఒమన్ జట్లు కూడా పాల్గొనాల్సి ఉంది. అయితే ఇటీవల భారత్– పాక్ దేశాల మధ్య ఉద్రిక్తతల వల్ల పాకిస్థాన్ టోర్నీ నుంచి వైదొలిగింది. పాకిస్థాన్ జట్టు భారత్కు వచ్చి ఇక్కడ ఆడేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చినప్పటికీ, పాక్ భద్రతా కారణాలు సాకుగా చూపించి టోర్నీ నుంచి స్వయంగా వైదొలిగింది. భారత్ వాళ్లను ఎప్పుడూ తిరస్కరించకపోయినా, పాకిస్థాన్ ఇలాంటి నిర్ణయం తీసుకుందని రీసెంట్గా హాకీ ఇండియా అధ్యక్షుడు దిలీప్ కుమార్ టిర్కీ తెలిపారు.

భారత హాకీ జట్టు ఆసియా కప్ కోసం 18 మంది సభ్యుల జట్టును భారత్ ప్రకటించింది. స్టార్ ప్లేయర్ హర్మన్ప్రీత్ సింగ్ జట్టుకు కెప్టెన్సీన్గా వ్యవహరించనున్నాడు. గోల్ కీపర్లు క్రిషన్ బి పాఠక్, సూరజ్ కర్కేరా డిఫెండర్లు: సుమిత్, జర్మన్ప్రీత్ సింగ్, సంజయ్, హర్మన్ప్రీత్ సింగ్, అమిత్ రోహిదాస్, జుగ్రాజ్ సింగ్ మిడ్ ఫీల్డర్లు: రాజిందర్ సింగ్, రాజ్ కుమార్ పాల్, హార్దిక్ సింగ్, మన్ ప్రీత్ సింగ్, వివేక్ సాగర్ ప్రసాద్ ఫార్వర్డ్లు: మన్దీప్ సింగ్, శిలానంద్ లక్రా, అభిషేక్, సుఖ్జీత్ సింగ్, దిల్ప్రీత్ సింగ్.

# 16 ఏళ్ల రియోన్గుమోహా సంచలన గోల్‌తో లివర్పూల్ విజయం

సోమవారం జరిగిన ప్రీమియర్ లీగ్ మ్యాచ్లో పదహారేళ్ల ప్రత్యామ్నాయ ఆటగాడు రియో న్గుమోహా సంచలనాత్మక చివరి–గాస్ప్ విజేతగా నిలిచాడు. లివర్పూల్ హాఫ్ టైంకు ముందు ఆంథోనీ గోర్డాన్ను బయటకు పంపిన తర్వాత న్యూకాజిల్ రెండవ అర్ధభాగంలో 10 మందితో ఆడింది. బ్రేక్ సమయానికి 1–0తో ఆధిక్యంలో ఉన్న లివర్పూల్, కొత్త అర్ధభాగంలో 2–0తో ముందుకు వెళ్ళినప్పుడు, ఎడ్డీ హోవే క్షీణించిన జట్టుకు ఆట ముగిసినట్లు అనిపించింది. కానీ 57వ నిమిషంలో బ్రూనో గుయిమారేస్ హెడర్ దానికి లైఫ్లైన్ ఇచ్చింది మరియు 88వ నిమిషంలో సెయింట్ జేమ్స్ పార్క్లో 52,200 మంది ప్రేక్షకులు ఉత్సాహంగా ఉన్నారు, ప్రత్యామ్నాయ ఆటగాడు విలియం ఒసులా లాంగ్ పంట్ చివరలో అల్లిసన్ను దాటి బంతిని గుచ్చుకుని స్కోర్లను సమం చేశాడు. న్యూకాజిల్కు చెందిన సాండ్రో టోనాలి మరియు ఫాబియన్ షార్లకు జరిగిన రెండవ అర్ధభాగంలో గాయాలు కనీసం 11 నివిలాంగ్ త్రో. మేము కూలిపోలేదు మరియు బలంగా నిలబడ్డాము. మేము బంతిపై తగినంత బాగా ఆడలేదు. అంత ఓపెన్ ప్లే లేదని నేను అనుకుంటున్నాను. మైదానంలో జరిగిన యాక్షన్ తెరవెనుక నాటకాన్ని కప్పివేసింది, ఇది లీగ్లో అత్యంత ఊహించిన మ్యాచ్లలో ఒకటిగా మారింది. ఆటకు ముందు జరిగిన చర్చలో ఎక్కువ భాగం న్యూకాజిల్ యొక్క అసంతృప్తికరమైన స్ట్రైకర్ అలెగ్జాండర్ ఇసాక్ విధి చుట్టూనే జరిగింది. స్వీడన్ ఫార్వర్డ్ గత రెండు సీజన్లలో న్యూకాజిల్ తరపున అద్భుతంగా ఆడాడు, కానీ అతను బదిలీని కోరుకుంటున్నాడు మరియు సౌదీ యాజమాన్యంలోని క్లబ్ ఈ నెలలో లివర్పూల్ యొక్క 110 మిలియన్ పౌండ్ల బిడ్ను తిరస్కరించినప్పటి నుండి ఆడలేదు. న్యూకాజిల్ అభిమానులు ఈ వివాదాన్ని ఎలా ఎదుర్కొంటారనే దాని గురించి చాలా చర్చలు జరిగాయి, మరియు కిక్ఆఫ్కు ముందు వారు జెండా వందనం చేసే కోచ్ హోవే మరియు "ఒంటరిగా ఏమీ సాధించబడలేదు. మేము ఒక నగరం. ఒక మొత్తం జనాభా" అనే స్పష్టమైన సందేశంతో కూడిన బ్యానర్ను ఆవిష్కరించారు. గోర్డాన్ ప్రధాన స్ట్రైకింగ్ పాత్రలోకి అడుగుపెట్టాలని చూశాడు మరియు ఉత్కంఠభరితమైన మొదటి అర్ధభాగంలో ఆవేశపూరిత ఉనికిని కనబరిచాడు. ఆట యొక్క ర్యాన్ గ్రావెన్బెర్చ్ 16 నెలల్లో లీగ్లో తన మొదటి లివర్పూల్ ఆటను స్కోర్ చేశాడు. ఆ తర్వాత గోర్డాన్ వర్జిల్ వాన్ డిజ్క్ను వెనుక నుండి పడగొట్టడం ద్వారా న్యూకాజిల్కు పరిస్థితిని మరింత దిగజార్చాడు, ఇది లీగ్లో అతని రెండవ రెడ్ కార్డ్. న్యూకాజిల్ ఆఫ్ సీజన్లో సైన్ చేయాలనుకున్న హ్యూగో ఎకిటికే, హాఫ్ టైం తర్వాత రెండు ఆటలలో తన రెండవ లివర్పూల్ గోల్ను సాధించాడు మరియు న్యూకాజిల్ నష్ట పరిమితి మోడ్లోకి పడిపోయింది. గుయిమారెస్ పునరాగమనం ప్రారంభించాడు కానీ న్గుమోహా మరపురాని ఆట తర్వాత ప్రశంసలు అందుకుంటాడు. "ఇది ఒక కలల అరంగేట్రం, నేను రియో కోసం చాలా సంతోషంగా ఉన్నాను" అని వాన్ డిజ్క్ అన్నారు. "అతను కష్టపడి పనిచేయాలి, వినయంగా ఉండాలి కానీ ఖచ్చితంగా దీన్ని ఆస్వాదించాలి, ఎందుకంటే మీరు పుట్టినరోజుకు నాలుగు రోజుల ముందు ఈ గోల్ వచ్చింది మరియు ప్రీమియర్ లీగ్ చరిత్రలో జేమ్స్ వాఘన్, జేమ్స్ మిల్నర్ మరియు వేన్ రూనీ తర్వాత నాల్గవ అతి పిన్న వయస్కుడైన స్కోరర్గా అతన్ని నిలిపాడు. "ప్రీమియర్ లీగ్ను ఇంత ప్రత్యేకంగా చేసేది ఇదే" అని స్లాట్ అన్నాడు. "ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి అభిమాని ఈ ఫుట్బాల్ ఆటను చూసి ఆనందించేవాడు, ఎందుకంటే వారి అభిమానులు అద్భుతంగా ఉన్నారు. ఇది ఈరోజు ఫుట్బాల్ మ్యాచ్ అని నాకు ఖచ్చితంగా తెలియదు. ఇది సెట్–పీస్ తర్వాత సెట్–పీస్, లాంగ్ త్రో తర్వాత లాంగ్ త్రో. మేము కూలిపోలేదు మరియు బలంగా నిలబడ్డాము. మేము బంతిపై తగినంత బాగా ఆడలేదు. అంత ఓపెన్ ప్లే లేదని నేను అనుకుంటున్నాను. మైదానంలో జరిగిన యాక్షన్ తెరవెనుక నాటకాన్ని కప్పివేసింది, ఇది లీగ్లో అత్యంత ఊహించిన మ్యాచ్లలో ఒకటిగా మారింది. ఆటకు ముందు జరిగిన చర్చలో ఎక్కువ భాగం న్యూకాజిల్ యొక్క అసంతృప్తికరమైన స్ట్రైకర్ అలెగ్జాండర్ ఇసాక్ విధి చుట్టూనే జరిగింది. స్వీడన్ ఫార్వర్డ్ గత రెండు సీజన్లలో



న్యూకాజిల్ తరపున అద్భుతంగా ఆడాడు, 'ప్రీమియర్ లీగ్ను ఇంత ప్రత్యేకంగా చేసేది ఇదే" అని స్లాట్ అన్నాడు. "ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి అభిమాని ఈ ఫుట్బాల్ ఆటను చూసి ఆనందించేవాడు, ఎందుకంటే వారి అభిమానులు అద్భుతంగా ఉన్నారు. ఇది ఈరోజు ఫుట్బాల్ మ్యాచ్ అని నాకు ఖచ్చితంగా తెలియదు. ఇది సెట్–పీస్ తర్వాత సెట్–పీస్, లాంగ్ త్రో తర్వాత లాంగ్ త్రో. మేము కూలిపోలేదు మరియు బలంగా నిలబడ్డాము. మేము బంతిపై తగినంత బాగా ఆడలేదు. కానీ అతను ముందుకు వెళ్ళినప్పుడు, ఎడ్డీ హోవే క్షీణించిన జట్టుకు ఆట ముగిసినట్లు అనిపించింది. కానీ 57వ నిమిషంలో బ్రూనో గుయిమారేస్ హెడర్ దానికి లైఫ్లైన్ ఇచ్చింది మరియు 88వ నిమిషంలో సెయింట్ జేమ్స్ పార్క్లో 52,200 మంది ప్రేక్షకులు ఉత్సాహంగా ఉన్నారు, ప్రత్యామ్నాయ ఆటగాడు విలియం ఒసులా లాంగ్ పంట్ చివరలో అల్లిసన్ను దాటి బంతిని గుచ్చుకుని స్కోర్లను సమం చేశాడు. న్యూకాజిల్కు చెందిన సాండ్రో టోనాలి మరియు ఫాబియన్ షార్లకు జరిగిన రెండవ అర్ధభాగంలో గాయాలు కనీసం 11 నివిలాంగ్ త్రో. మేము కూలిపోలేదు మరియు బలంగా నిలబడ్డాము. మేము బంతిపై తగినంత బాగా ఆడలేదు. అంత ఓపెన్ ప్లే లేదని నేను అనుకుంటున్నాను. మైదానంలో జరిగిన యాక్షన్ తెరవెనుక నాటకాన్ని కప్పివేసింది, ఇది లీగ్లో అత్యంత ఊహించిన మ్యాచ్లలో ఒకటిగా మారింది. బదిలీని కోరుకుంటున్నాడు మరియు సౌదీ యాజమాన్యంలోని క్లబ్ ఈ నెలలో లివర్పూల్ యొక్క 110 మిలియన్ పౌండ్ల బిడ్ను తిరస్కరించినప్పటి నుండి ఆడలేదు. న్యూకాజిల్ అభిమానులు ఈ వివాదాన్ని ఎలా ఎదుర్కొంటారనే దాని గురించి చాలా చర్చలు జరిగాయి, మరియు కిక్ఆఫ్కు ముందు వారు జెండా వందనం చేసే కోచ్ హోవే మరియు "ఒంటరిగా ఏమీ సాధించబడలేదు. ఈ రాత్రులను తేలికగా తీసుకోలేరు. మన జట్టులో ఉన్న ఆటగాళ్లతో, అతను రేపు కఠినమైన శిక్షణా సెషన్లో తిరిగి వస్తాడని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను. ఫలితం లివర్పూల్ను ఆర్సెనల్ మరియు టోటెన్హామ్తో పాటు మొదటి రెండు ఆటలను గెలిచిన మూడు జట్లలో ఒకటిగా మిగిలిపోయింది.

# సీఏఎఫ్ఏ నేషన్స్ కప్‌కు భారత జట్టు ఎంపిక



బెంగళూరు: సెంట్రల్ ఏషియా ఫుట్బాల్ అసోసియేషన్ (సీఏఎఫ్ఏ) నేషన్స్ కప్లో పాల్గొనే భారత ఫుట్బాల్ జట్టును సోమవారం ఎంపిక చేశారు. 23 మందితో కూడిన ఈ జట్టులో దిగ్గజ మాజీ కెప్టెన్ సునీల్ ఛెత్రిని ఎంపిక చేయలేదు. నిజానికి ముందుగా ప్రకటించిన ప్రాబబుల్స్లోనూ ఛెత్రి లేడు. ఆగస్టు 1 నుంచి జరిగిన శిక్షణ శిబిరంలో పాల్గొన్న 29 మందిలో 23 మందిని ఎంపిక చేశారు. కోత్త కోచ్ ఖాలిద్ జమీల్ జట్టుతో పాటు తజికిస్తాన్కు పయనమవుతారు. ఈ నెల 29 నుంచి జరిగే నేషన్స్ కప్లో భారత్ గ్రూప్ 'బి'లో ఉంది. ఇందులో ఆతిథ్య జట్టు తజికిస్తాన్తో పాటు ఇరాన్, అఫ్గానిస్తాన్ జట్లున్నాయి. ముందుగా 29న తజికిస్తాన్తో టీమిండియా తలపడుతుంది. అనంతరం సెప్టెంబర్ 1న ఇరాన్, 4న అఫ్గానిస్తాన్లో పోటీపడుతుంది.

**సన్నాహక టోర్నీగా :** ఏఎఫ్సీ ఆసియా కప్ క్వాలిఫయర్స్లో భారత్కు కీలకమైన మ్యాచ్లు ముందున్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుత నేషన్స్ కప్ను పూర్తిస్థాయి సన్నాహక టోర్నీగా సద్వినియోగం చేసుకోవాలని భారత్ ఆశిస్తోంది.

ఏఎఫ్సీ క్వాలిఫయర్స్లో తనకన్నా తక్కువ ర్యాంకు జట్టు బంగ్లాతో డ్రా చేసుకున్న భారత్... 0–1తో హాంకాంగ్ చేతిలో ఓడిపోయింది. థాయ్లాండ్తో జరిగిన ఫ్రెండ్లీ మ్యాచ్లో భారత్ 0%–%2తో ఓడిపోవడంతో కోచ్ మనొలో మార్కెజ్ తన పదవికి రాజీనామా చేశారు. దీంతో చాన్నాళ్ల తర్వాత మళ్లీ జట్టుకు స్వదేశీ కోచ్ జమీల్ను ఎంపిక చేశారు. తదుపరి ఏఎఫ్సీ క్వాలిఫయర్స్లో భారత్ అక్టోబర్ 9, 14 తేదీల్లో సింగపూర్తో ఇంటా బయటా రెండు మ్యాచ్లు ఆడనుంది.

**ఛెత్రిలాంటి మేటి¯ఆటగాళ్లు లేరు :** నేషన్స్ కప్ జట్టులోకి మాజీ కెప్టెన్ సునీల్ ఛెత్రిని ఎంపిక చేయనప్పటికీ అతనిలాంటి నాణ్యమైన ఆటగాళ్లు ప్రస్తుత జట్టులో లేరని కోచ్ జమీల్ అంగీకరించారు.

## "ది గర్ల్ ఫ్రెండ్" నుంచి ' లిరికల్ సాంగ్



నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా "ది గర్ల్ ఫ్రెండ్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు. "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా నుంచి 'ఏం జరుగుతోంది...' లిరికల్ సాంగ్ రిలీజ్ చేసారు. ఈ పాటకు రాకేందు మౌళి సాహిత్యాన్ని అందించగా, చిన్మయి పాడారు. హేషమ్ అబ్దుల్ వాహబ్ ఛాట్ బస్టర్ ట్యూన్ అందించారు. 'ఏం జరుగుతోంది...' పాట ఎలా ఉందో చూస్తే – ' కలకలమను కలగలిపిన కథ మొదలా, కలవరమున తెగనలిగిన నిజము కలా, ఏం చేయను తడబడిన తప్పటడుగా, మతిచెడెనా ఏమో, సతమతమౌ తల పేదో, నిలదీసి నన్నెడుగెనుగా, ఏం జరుగుతోంది, ఏం జరుగుతోంది, మనసా తెలుసా, మనసా తెలుసా, ఏం జరుగుతోంది, ఏం జరుగుతోంది...' అంటూ హార్ట్ టచింగ్ లవ్ ఫీల్ తో సాగుతుందీ పాట. "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా రిలీజ్ డేట్ ను మేకర్స్ త్వరలోనే అనౌన్స్ చేయబోతున్నారు.

## "మిస్టర్ రాము" ఆడియో రిలీజ్



బొంత రాము హీరోగా నటిస్తున్న సినిమా "మిస్టర్ రాము". ఈ చిత్రంలో అజయ్ ఘోష్ విలన్‌గా నటిస్తున్నారు. జబర్దస్త్ అప్పారావు మరో కీ రోల్ పోషించారు. ఈ చిత్రాన్ని రేణుక దేవి ఫిలింస్ బ్యానర్‌పై బొంత రాము నిర్మించారు. అజయ్ కౌండిన్య దర్శకత్వం వహించారు. త్వరలో "మిస్టర్ రాము" సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమా ఆడియో రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నటుడు జబర్దస్త్ అప్పారావు మాట్లాడుతూ – మిస్టర్ రాము సినిమా ఆడియో ఫంక్షన్ కు వచ్చిన మీ అందరికీ థాంక్స్. ఆడియో రిలీజ్ ఈవెంట్ కి ఇంతమంది వచ్చారంటే మీరంతా సినిమాను తప్పకుండా సక్సెస్ చేస్తారని తెలుస్తోంది. డైరెక్టర్ అజయ్ కౌండిన్య నాకు బాగా పరిచయం. ఈ చిత్రంలో మంచి రోల్ చేసే అవకాశం ఇచ్చారు. మిస్టర్ రాము చిత్రంలో అజయ్ ఘోష్ ఇంపార్టెంట్ క్యారెక్టర్‌లో నటించారు. ఈ సినిమాకు హృదయ్ ముగ్దల్ సూపర్ హిట్ మ్యూజిక్ అందించారు. చరణ్ కెమెరా పనితనం కూడా హైలైట్ అవుతుంది. మిస్టర్ రాము చిత్రాన్ని మీరంతా ఆదరించాలని కోరుకుంటున్నా. అన్నారు. ప్రొడ్యూసర్, హీరో బొంత రాము మాట్లాడుతూ – నాకు హీరోగా నటించాలని కల ఉండేది. దర్శకుడు అజయ్ కౌండిన్య నాకు ఈ సబ్జెక్ట్ చెప్పినప్పుడు కథ నచ్చి తప్పకుండా చేద్దామని ముందుకు వచ్చాను. ఈ చిత్రంలో ఆటో డ్రైవర్ రోల్ లో నటించాను.

## 'త్రిబాణధారి బార్బరిక్' ఏ ఒక్కరినీ నిరాశపర్చదు-వశిష్ట ఎన్ సింహా

వానర సెల్యూలాయిడ్ బ్యానర్ మీద స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పణలో విజయ్ పాల్ రెడ్డి అడిదల నిర్మించిన చిత్రం 'త్రిబాణధారి బార్బరిక్'. ఈ మూవీకి మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో సత్య రాజ్, వశిష్ట ఎన్ సింహా, ఉదయ భాను, సత్యం రాజేష్, క్రాంతి కిరణ్, సాంచీ రాయ్, మేఘన వంటి వారు కీలక పాత్రలను పోషించారు. ఈ మూవీని ఆగస్ట్ 29న విడుదల చేయబోతోన్నారు. ఈ క్రమంలో విడుదల చేసిన పాటలు, టీజర్, ట్రైలర్ అందరిలోనూ అంచనాలు పెంచేశాయి. ఇక విడుదల తేదీ దగ్గర పడుతున్న క్రమంలో నటుడు వశిష్ట ఎన్ సింహా ఈ మూవీ విశేషాల్ని పంచుకున్నారు. ఆయన ఏం చెప్పారంటే..



'త్రిబాణధారి బార్బరిక్' కథ మీ వద్దకు ఎలా వచ్చింది? ఈ ప్రయాణం ఎలా మొదలైంది?

ఓ క్యాస్టింగ్ డైరెక్టర్ వల్ల మోహన్ గారు నాకు ఈ కథను వినిపించారు. ఏవమ్ షూటింగ్‌లో ఉన్నప్పుడు మోహన్, నరేంద్ర ఈ పాయింట్‌ను చెప్పారు. సోషియో, థ్రిల్లర్ అని చెప్పి ఈ టైటిల్‌ను చెప్పారు. త్రిబాణధారి బార్బరిక్ అనే టైటిల్ చెప్పినప్పుడు చాలా కొత్తగా అనిపించింది. ఈ పాత్ర గురించి బయట చాలా మందికి తెలియదు. టైటిల్ చెప్పిన వెంటనే కథను వినాలని అనిపించింది. నెరేషన్ చేసిన దాని కంటే విజువల్‌గా అద్భుతంగా వచ్చింది.

'త్రిబాణధారి బార్బరిక్' స్క్రిప్ట్‌లో కొత్తగా ఉండే అంశాలు ఏంటి?

త్రిబాణధారి బార్బరిక్ కథ మన చుట్టూనే జరుగుతున్నట్టుగా అనిపిస్తుంది. ప్రతీ పాత్రకు చాలా ఇంపార్టెన్స్ ఉంటుంది. ప్రతీ పాత్రతో అందరూ కనెక్ట్ అవుతారు. ఇప్పటి వరకు నేను నెగెటివ్ రోల్స్ పోషించాను. కానీ ఇందులో నా కారెక్టర్ సరి కొత్తగా ఉంటుంది. ఈ సమాజాన్ని ప్రతిబింబించేలా మా చిత్రం, నా పాత్ర ఉంటుంది. ఇందులోని స్క్రీన్ ప్లే చాలా కొత్తగా ఉంటుంది.

'త్రిబాణధారి బార్బరిక్' చిత్రంలో మీ పాత్ర ఎలా ఉంటుంది?

మిడిల్ క్లాస్‌కు చెందిన ఓ అబ్బాయి పాత్రను పోషించాను. పెద్ద కలలతో ఉండే ఈ వ్యక్తి ఏం చేస్తాడు? అన్నది చాలా బాగా చూపించారు. బార్బరిక్ కథలో నా ట్రాక్ చాలా కొత్తగా ఉంటుంది. ఇందులోని ప్రతీ పాత్రకు బార్బరికుడి థీమ్‌కు లింక్ ఉంటుంది. త్రిబాణంలో ఎవరు ఏ బాణం అనేది సినిమా చూస్తేనే తెలుస్తుంది. ఈ చిత్రంలో బార్బరికుడు కనిపించడు.. అతని శక్తిని చూస్తారు.

'త్రిబాణధారి బార్బరిక్' చిత్రంలోని ఇతర పాత్రల గురించి చెప్పండి?

జవాబుదారితనం, బాధ్యతల గురించి ఈ చిత్రంలో చక్కగా చూపించారు. ఇందులోని ప్రతీ పాత్రకు చాలా డెప్త్, ఇంపార్టెన్స్ ఉంటుంది. సత్య రాజ్ గారు, ఉదయ భాను గారు, క్రాంతి కిరణ్, నా పాత్ర, సాంచీ రాయ్ ఇలా అన్ని కారెక్టర్స్ చక్కగా కుదిరాయి. సత్య రాజ్ గారు ఇప్పటికే 170కి పైగా సినిమాలు చేశారు. శ్యామ్ కతు అనే పాత్రలో ఆయన చాలా అద్భుతంగా నటించారు. మనకి కూడా ఇలాంటి ఓ తాత ఉంటే బాగుండని అనిపిస్తుంది. ఉదయ భాను గారు చాలా ఏళ్ల తరువాత ఓ శక్తివంతమైన పాత్రను పోషించారు.

## ఆగస్టు 28న 'మిరాయ్' ట్రైలర్

సూపర్ హీరో తేజ సజ్జా మోస్ట్ ఎవైటెడ్ పాన్-ఇండియా సూపర్ హీరో విజువల్ వండర్ 'మిరాయ్'లో సూపర్ యోధ పాత్రలో అలరించబోతున్నారు. ఈ చిత్రానికి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. ఇప్పటికే గ్లింప్స్, టీజర్, బిటిఎస్ వీడియో వైబ్ ఉంది సాంగ్ మ్యాసివ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. ట్రైలర్ ఆగస్టు 28న లాంచ్ చేయనున్నారు. హీరో, విలన్ పవర్ ఫుల్‌గా కనిపించిన ట్రైలర్ పోస్టర్ అదిరిపో



యింది. తేజ సూపర్ యోధాగా ఎనర్జీతో మెరుస్తున్న మ్యాజికల్ స్టిక్ తో కనిపించగా, మనోజ్ ఫెరోషియస్ బ్లాక్ స్వోర్డ్‌గా, భారీ ఖడ్గాన్ని పట్టుకుని ఎదురు నిలబడ్డాడు. ఈ పోస్టర్‌తో సినిమా మీద అంచనాలు నెక్స్ట్ లెవల్ కి తీసుకెళ్ళాయి. ఈ చిత్రంలో తేజ సజ్జ సరసన రితికా నాయక్ కథానాయికగా నటిస్తుండగా, శ్రీయా శరణ్, జయరామ్, జగపతిబాబు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని మిరాయ్ దర్శకత్వం వహించడమే కాకుండా, సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. అలాగే స్క్రీన్‌ప్లేను కార్తీక్ స్వయంగా రూపొందించారు. మణిబాబు కరణం రచన, సంభాషణలకు కీలకంగా పని చేశారు. గౌర హరి సంగీతం, ఆర్ట్ డైరెక్టర్‌గా శ్రీ నాగేంద్ర తంగాల, ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా సుజిత్ కుమార్ కొల్లి పని చేస్తున్నారు. ట్రైలర్ పోస్టర్ ద్వారా మేకర్స్ సినిమాను సెప్టెంబర్ 12న ఎనిమిది భాషల్లో 2డి, 3డి ఫార్మాట్లలో విడుదల చేయనున్నట్లు అనౌన్స్ చేశారు.

## "బ్రహ్మండ" ప్రీ రిలీజ్

ప్రస్తుతం తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీలో ఆధ్యాత్మిక కథలకు కూడా మంచి ఆదరణ లభిస్తుంది. ఒకవైపు పెద్ద సినిమాలు ఎలా అయితే ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తీసుకొస్తున్నాయో, మరోవైపు చిన్న సినిమాలు చాలా మంది హృదయాలను తాకుతున్నాయి. ఇక ప్రస్తుతం రాబోతున్న సినిమాలలో బ్రహ్మండ సినిమా ఒకటి. ఈ సినిమా శుక్రవారం రిలీజ్ కాబోతుంది. ఈ సందర్భంగా సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ సినిమాలో నటి ఆమని ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. నటి ఆమని



వ మా ట్లా డు తూ.. బ్రహ్మండ మూవీ తెలుగు ప్రేక్షకులకి ఓ కొత్త అనుభూతి అనుభూతిని ఇస్తుంది అని తెలిపారు. అలానే ఈ సినిమా గురించి మరిన్ని విషయాలను చెప్పారు నటి ఆమని. ఇంత మంచి సినిమా సినిమా డైరెక్ట్ చేసిన రాంబాబు గారు మన మధ్య లేకపోవడం బాధకారం. నిర్మాత దాసరి సురేష్ మాట్లాడుతూ... నిర్మాత దాసరి సురేష్ మాట్లాడుతూ స్క్రిప్ట్ దశలో మేము అనుకున్నది అనుకున్నట్టుగా .. అంతకు మించి చిత్రీకరించా చిత్రీకరించాం. మా డైరెక్టర్ ఇప్పుడు మా మధ్య లేకపోవడం బాధకరం. ముఖ్యంగా ఆమని గారు బలగం జయరాం గారు కొముర‌క్క గార్ల సహకారం మేము మరవలేము అని చెప్పారు.

## ఆట విన్నర్స్‌కు ఫ్రాంక్లిన్ ఈవీ బైక్స్ అందజేసిన 'ఆహా'




ప్రముఖ ఓటీటీ వేదిక ఆహాలో సక్సెస్ ఫుల్ నడుస్తున్న గేమ్ షో సర్కార్ సర్కార్‌తో ఆటలో గెలిచిన ఇద్దరికి ఈవీ బైక్స్ అందజేసింది. ఇటీవల జరిగిన సక్సెస్ మీట్‌లో హోస్ట్ సుడిగాలి సుధీర్ చేతుల మీదుగా విజేతలకు ఈ బైక్స్‌ను అందజేశారు. గత నాలుగు సీజన్లుగా ప్రేక్షకులను అలరిస్తున్న సర్కార్ గేమ్ షో సీజన్5లో ప్రేక్షకులను కూడా భాగం చేసే ఉద్దేశంతో సర్కార్‌తో ఆట అనే కొత్త సెగ్మెంట్‌ను ప్రారంభించారు. షో నడుస్తున్న టైంలోనే గెస్టులతో పాటు ప్రేక్షకులకు కొన్ని ప్రశ్నలు సంధిస్తారు. వారు వాట్సాప్ ద్వారా సమాధానాలు పంపుతారు. అందులో తాజాగా గెలిచిన ఇద్దరు లక్కీ విన్నర్స్‌కు సూపర్ హోస్ట్ సుడిగాలి సుధీర్ ఫ్రాంక్లిన్ ఈవీ బైక్‌లను అందజేశారు. మరోవైపు సర్కార్ సీజన్ 5 విజయ వంతం కావడం పట్ల ఆహా యాజమాన్యం సంతోషం వ్యక్తం చేసింది. ఇలాంటి మరిన్ని షోలతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధంగా ఉన్నట్టు తెలిపింది.

## శివం శైవం పోస్టర్ విడుదల

శివం శైవం బిగ్ సినిమా పోస్టర్‌ను తెలంగాణ ఫిలిం ఛాంబర్ డైరెక్టర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వీర శంకర్ హైదరాబాద్ శ్రీనగర్ లో తన కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సినిమా దర్శకుడు రావికమతం మండలం గర్ణికం గ్రామానికి చెందిన కేశం శెట్టి సాయి శ్రీనివాస్ . సినిమాలపై మక్కువ గత కొంతకాలంగా హైదరాబాదులో ఉంటూ దర్శక విభాగంలో పనిచేస్తూ మణికర్ణిక, అమృత, సారీ సిస్టర్ వంటి షార్ట్ ఫిలిం లకు డైరెక్ట్ చేశారు. 2024 సంవత్సరంలో జయమ్మ పంచాయితీ హీరో దినేష్ కుమార్ తోపాటు అన్న హీరోయిన్ లుగా నటిస్తున్న ఈ చిత్రం ముహూర్తపు షాట్ ను గర్ణికం గ్రామ బాల చెంచమ్మ తల్లి ఆలయం లో తీశారు. షూటింగ్ తో పాటు ఇతర పనులు పూర్తయి విడుదలకు సిద్ధమైందని కేసంశెట్టి సాయి శ్రీనివాస్ తెలిపారు.



## 'మాస్ జాతర' వాయిదా



మాస్ మహారాజా రవితేజ అభిమానులతో పాటు, సినీ ప్రియులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'మాస్ జతర' చిత్రం ఆగస్టు 27వ తేదీన థియేటర్లలో విడుదల కావాల్సి ఉండగా, కొన్ని కారణాల వల్ల వాయిదా పడింది. ఇటీవల పరిశ్రమ వ్యాప్తంగా జరిగిన సమ్మెలు మరియు కీలకమైన కంటెంట్ పూర్తి చేయడంలో ఊహించని జాప్యం కారణంగా.. సినిమాను అనుకున్న తేదీకి సకాలంలో సిద్ధం చేయలేకపోయామని నిర్మాతలు అధికారికంగా తెలిపారు. కంగారుగా సినిమాని విడుదల చేయడం కంటే.. కాస్త సమయం తీసుకొని అత్యుత్తమ చిత్రంగా మలిచి, ప్రేక్షకులకు గొప్ప అనుభూతిని అందించాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు నిర్మాతలు స్పష్టం చేశారు. మాస్ జతార చిత్రాన్ని అసలైన పండుగ సినిమాగా తీర్చిదిద్దడానికి ప్రతి విభాగం అవిశ్రాంతంగా కృషి చేస్తోందని, ప్రస్తుతం చిత్రానికి సంబంధించిన పనులు వేగంగా జరుగుతున్నాయని నిర్మాతలు తెలిపారు. కొత్త విడుదల తేదీ ఇంకా ఖరారు కానప్పటికీ, త్వరలోనే ప్రకటన వస్తుందని పేర్కొన్నారు. అభిమానులు నిరీక్షణకు బహుమానంగా త్వరలో ఆశ్చర్యకర కంటెంట్ రాబోతుందని నిర్మాతలు హామీ ఇచ్చారు.

## 'సుందరకాండ' ఫ్యామిలీ, ఫ్రెండ్స్ తో కలిసి చూడండి. ఖచ్చితంగా ఎంజాయ్ చేస్తారు

హీరో నారా రోహిత్ మైల్ స్టోన్ 20వ మూవీ 'సుందరకాండ'. నూతన దర్శకుడు వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వం వహిస్తున్నారు. సందీప్ పిక్చర్ ప్యాలెస్ బ్యానర్‌పై సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మిస్తున్నారు. వృతి వాఘాని, శ్రీ దేవి విజయ్ కుమార్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. టీజర్, పాటలు, ట్రైలర్ స్ట్రాంగ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. ఈ సినిమా ఆగస్టు 27న విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్ గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. హీరో నారా రోహిత్ మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. సుందరకాండ వెరీ హ్యాపీ జర్నీ. ఈ జర్నీలో పార్ట్ ఆయన అందరికీ థాంక్యు. ఈ సినిమా చేయడానికి మెయిన్ రీజన్ డైరెక్టర్ వెంకీ. నాతో ఆరేళ్లుగా జర్నీ చేస్తున్నాడు. ఇది వెరీ మెమొరబుల్. సుందరకాండ తీసినందుకు చాలా ఆనందంగా ఉంది. స్క్రిప్ట్



మీద చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నాను. చాలా సినిమా చేశాను. ప్రతి సినిమాకి ఇంకేదో చేయాలి అనే ఒక ఆలోచన ఉండేది. కానీ ఈ సినిమా విషయంలో మాత్రం పూర్తి సాటిస్ఫాక్షన్ తో ఉన్నాను. సంతోష్ ఈ సినిమాతో ప్రొడక్షన్ లోకి వచ్చాడు. చాలా సపోర్ట్ చేశాడు. నిర్మాతలు అందరికీ థాంక్యూ. చాలా వండర్ఫుల్ టీం తో వర్క్ చేశాను. వాసుకి ఇందులో నా సిస్టర్‌గా కనిపిస్తారు. తన పర్ఫార్మెన్స్ మీ అందరిని ఆకట్టుకుంటుంది. నరేష్ గారితో వర్క్ చేయడం ఒక గౌరవంగా భావిస్తున్నాను. సత్యకి థాంక్స్. తన క్యారెక్టర్ ని మీరు అందరూ ఎంజాయ్ చేస్తారు. ఈ సినిమాని యాక్సెప్ట్ చేసిన శ్రీదేవి గారికి థాంక్యూ. తన పర్ఫామెన్స్ సినిమాలో హైలెట్‌గా ఉంటుంది. తనకి మరిన్ని విజయాలు రావాలని కోరుకుంటున్నాను. వృత్తి ఐరా క్యారెక్టర్‌లో చాలా అద్భుతంగా చేసింది. తన క్యారెక్టర్ చాలా స్ట్రాంగ్ గా ఉంటుంది. ఈ సినిమాతో తనకి మరిన్ని సక్సెస్‌లు రావాలని కోరుకుంటున్నాను. లియాన్ జేమ్స్ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చాడు. తన మ్యూజిక్ ఈ సినిమాకి బ్యాక్ బోన్. సాంగ్స్ విన్న వాళ్ళందరూ కూడా చాలా అప్రిషియేట్ చేశారు. అలాగే మా డీవోపీ, ఆర్ట్ డైరెక్టర్, ఫైట్ మాస్టర్స్ అందరూ గ్రేట్ వర్క్ ఇచ్చారు. ఆగస్టు 27న వినాయక చవితి రోజు సినిమా రిలీజ్ అవుతుంది. సినిమా అంటే నేను ఒక్కడినే కాదు.. దానివెనక ఎంతోమంది ఉంటారు. వాళ్ల కష్టం దాగి ఉంటుంది. థియేటర్‌కు వెళ్లి చూసి నచ్చితేనే సపోర్ట్ చేయండి. నచ్చకపోతే మీకు నచ్చింది రాయండి. ఏది రాసినా సినిమా చూశాకే రాయండి. మీరందరూ థియేటర్స్ లో ఎంజాయ్ చేస్తారని గ్యారంటీ ఇస్తున్నాను. వినాయక చవితి జరుపుకొని ఫ్యామిలీ ఫ్రెండ్స్ తో కలిసి సినిమా చూడండి.

## 'మటన్ సూప్' విజయవంతం అవ్వాలని ఆ పరమేశ్వరుడ్ని ప్రార్థిస్తున్నాను- తనికెళ్ళ భరణి

రామకృష్ణ వట్టికూటి సమర్పణలో అలుక్కా స్టూడియోస్, శ్రీ వారాహి ఆర్ట్స్, భవిష్య విహార్ చిత్రాలు బ్యానర్లపై రమణ్, వర్షా విశ్వనాథ్ హీరో హీరోయిన్లుగా రామచంద్ర వట్టికూటి తెరకెక్కించిన చిత్రం 'మటన్ సూప్'. 'విట్‌నెస్ ది రియల్ క్రైమ్' ట్యాగ్ లైన్. మల్లిఖార్జున ఎలికా (గోపాల్), అరుణ్ చంద్ర వట్టికూటి, రామకృష్ణ సనపల నిర్మాతలుగా రానున్న ఈ నూతన చిత్రానికి సంబంధించిన టైటిల్ పోస్టర్, మోషన్ పోస్టర్‌ను సీనియర్ నిర్మాత కె.ఎస్.రామారావు ఇటీవలె విడుదల చేయడం, సోషల్ మీడియాలో ట్రెండ్ అవ్వడం అందరికీ తెలిసిందే. ఇక మంగళవారం నాడు (ఆగస్ట్ 26) 'మటన్ సూప్' నుంచి 'హర హర శంకర' సాంగ్‌ను ప్రముఖ నటుడు తనికెళ్ళ




భరణి విడుదల చేశారు. ఈ మేరకు నిర్వహించిన కార్యక్రమంలో .. ప్రముఖ నటుడు తనికెళ్ల భరణి మాట్లాడుతూ .. 'ఆ విఘ్నేశ్వరుడి దయతో ఏ విఘ్నాలు లేకుండా 'మటన్ సూప్'చిత్రం పెద్ద విజయం సాధించాలి. ప్రస్తుతం ఇండస్ట్రీలోకి కొత్త రక్తం వస్తోంది. నలభై ఏళ్లుగా ఈ ఇండస్ట్రీలో ఉన్నాను. ఓ సినిమా తీయాలంటే ఎంత కష్టపడాల్సి వస్తుందో నాకు తెలుసు. ఈ మూవీ తీసిన వారి, చూసిన వారి జీవితాలు మారిపోవాలి. 'హర హర శంకర' పాటలో సమాజంలో జరుగుతున్న ఘోరాల్ని చూపించారు. 'మటన్ సూప్' టీం పడిన కష్టానికి తగ్గ ప్రతిఫలం రావాలి. ఈ మూవీ విజయవంతం అవ్వాలని ఆ పరమేశ్వరుడ్ని ప్రార్థిస్తున్నాను' అని అన్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044